ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపాలు

# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

**OFFICIAL REPORT**

సోమవారము, జూలై 27, 2009

13 వ శా. స. II స. వాల్యూం -- I నంబరు -- 2

శక సంవత్సరము - 1931, శ్రావణం - 5

## MONDAY, THE 27th JULY, 2009

### 13 L.A. II S. VOL-- I No. - 2

5 - Sravan, 1931 - S.E.

#


శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు - 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | ః | శ్రీ ఎన్. కిరణ్ కుమార్ రెడ్డి |
| ఉప సభాపతి | : | శ్రీ నాదెండ్ల మనోహర్ |
| కార్యదర్శి | ః | శ్రీ ఎస్. రాజ సదారాం |
| ప్రత్యేక కార్యదర్శి | ః | శ్రీ కె. గోపాలకృష్ణయ్య |
| సంయుక్త కార్యదర్శులు | ః | శ్రీ డి.శివరావు |
| ఉప కార్యదర్శులు | ః | శ్రీ ఎం. పాండురంగాచార్య<br>శ్రీ డి. నర్సింహులు<br>శ్రీ పి. సత్యనారాయణ<br>శ్రీ కె. సుభాష్ చంద్రబోసు |
| సహాయ కార్యదర్శులు | ః | శ్రీ ఎ. రామిరెడ్డి<br>శ్రీ ఎస్. జయరాం<br>శ్రీ కె. సత్యనారాయణరావు<br>శ్రీ మహ్మద్ జహీరుద్దీన్<br>శ్రీమతి ఎ. సత్య సాయిలక్ష్మి<br>శ్రీమతి ఎస్.ఎ.జ్యోతి<br>శ్రీ జి. వెంకట కృష్ణ<br>శ్రీ పి. బాలకృష్ణమాచార్యులు<br>శ్రీ జి.ఎల్. నర్సింహారావు<br>శ్రీమతి వి. ప్రభ<br>శ్రీమతి వై. వెంకట రమణమ్మ |
| చీఫ్ రిపోర్టర్ | ః | శ్రీమతి టి. సుశీల |

-------------

ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
అధికార నివేదిక

( పదమూడవ శాసనసభ : )
(రెండవ సమావేశము : రెండవ రోజు)
సోమవారము, జూలై 27, 2009
సభ ఉ. గం. 8.30 లకు ప్రారంభమైనది
( గౌ. సభాపతి అధ్యక్షస్థానములో వున్నారు )

----------

# విషయ సూచిక

1. సభా కార్యక్రమము

   వాయిదా తీర్మానముల గురించి

2. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

3. సభా కార్యక్రమము

   (నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదలపై చర్చ చేపట్టే అంశం గురించి)

4. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు (కొనసాగింపు)

5. సంతాప తీర్మానములు

   1. ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ సభ్యులు శ్రీ ఇ.అయ్యపు రెడ్డి మృతి పట్ల
   2. ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ సభ్యులు శ్రీ సయ్యద్ రహమత్ మృతి పట్ల
   3. ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ సభ్యులు శ్రీ గోడెం రామారావు మృతి పట్ల

6. సభా సమక్షమునందు ఉంచబడిన పత్రములు

7. సభా సమక్షమునందు  పెట్టబడిన పత్రములు

8. జీరో అవర్

9. 2009-2010 సంవత్సరానికి ఆదాయ – వ్యయ పట్టిక (బడ్జెటు)

   2009-2010 సంవత్సరానికి ఆదాయ – వ్యయ పట్టిక (బడ్జెటు) పై  మొదటిరోజు సాధారణ చర్చ

---------

## సభా కార్యక్రమము

## వాయిదా తీర్మానముల గురించి

MR. SPEAKER: Adjournment Motions have been received today.

The First Adjournment Motion given notice of by Sri P. Ashok Gajapathi Raju Garu and others regarding measures taken to control abnormal rising prices of essential commodities in the State is disallowed.

The Second Adjournment Motion given notice of by Sri B. Satyananda Rao Garu and others regarding abnormal increase of prices of essential commodities including rice, dals and vegetables is disallowed.

C

The Third Adjournment Motion given notice of by Sri E. Rajender Garu and others regarding measures taken by the Government to control abnormal rising of prices of essential commodities is disallowed.

The Fourth Adjournment Motion given notice of by Sri G. Kishan Reddy Garu regarding the measures taken to control abnormal rising prices of essential commodities including dals, rice, sugar and sweet oil in the State is disallowed.

The Fifth and Last Adjournment Motion given notice of by Sri Julakanti Ranga Reddy Garu and others regarding abnormal rising prices of essential commodities particularly redgram leading to agitation among the people is disallowed.

( తెలుగు దేశం పార్టీ శాసన సభ్యుల నుండి అంతరాయం )

All the Adjournment Motions have been disallowed. నాల్గవ తేదీ కోసం దీనిని డిబేట్ చేస్తామని డిసైడ్ చేయబడింది బిఏసిలో. లిస్టెడ్ బిజినెస్‌ని అడ్జర్న్‌మెంట్ మోషన్స్‌లో అలా చేసేది లేదు. Now let us get on to the Question Hour.

( నిత్యావసరాలకు రెక్కలు – చితికిన సామాన్యుల బతుకులు
వై.యస్. పాలనలో కందిపప్పు – అమ్మో నిప్పు
వై.యస్. పాలనలో ప్రజలారా మీ పప్పులుడకవు
సన్న బియ్యం తినొద్దు, దొడ్డు బియ్యం తినండి – మంత్రుల మాట )

( పై విధంగా రాసిన ప్లకార్డులను పట్టుకొని తెలుగుదేశం శాసన సభ్యులు సభకు అంతరాయం కలుగజేయసాగారు)

మిస్టర్ స్పీకర్ : ఇక్కడ వున్నది అందరూ సీనియర్ మెంబర్స్. ఒకసారి బిఏసిలో లిస్ట్ అయిన అంశాన్ని అడ్జర్న్‌మెంట్ మోషన్ రూపంలో తీసుకొని రాకూడదు. మీకు రూల్స్ చెప్పనవసరం లేదు, అంతా సీనియర్ మెంబర్స్ వున్నారు. దయచేసి Let us get on to the Question Hour. Thank you.

క్వొశ్చన్ నెం.273. On the first day itself you want to interrupt the House. What is this?

( తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం )

శ్రీ డి. నరేంద్రకుమార్ : అధ్యక్షా, ప్రజలు పెరుగుతున్న ధరల క్రింద నలిగిపోతున్నారు. మీరు ఈ సభలో క్రొత్త మార్పులు తేవాలని కోరుకుంటున్నారు, తీసుకువచ్చి చర్చించండి, చరిత్రలో నిలిచిపోతారు.

MR. SPEAKER: You please sit down. రైజింగ్ ప్రైసెస్ గురించి అందరికీ కన్‌సర్న్ వుంది. We will take up the discussion on 4th. నాల్గవ తేదీన చర్చ చేద్దామని బిఏసిలో నిర్ణయం తీసుకున్నాము. అదే కాదు ఈ రోజు బడ్జెట్ డిస్కషన్ స్టార్ట్ అవుతుంది. ఎవరైతే బడ్జెట్ డిస్కషన్ స్టార్ట్ చేయాలని అనుకుంటారో వారు కావాలంటే దాని గురించి ప్రస్తావన తీసుకొని రావచ్చు. Thank you.

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

## చిత్రావతి బ్యాలెన్సింగు రిజర్వాయరు నుండి నీరు విడుదల

ప్రశ్న నెం. 1(273)

Dr. S. Sailajanath(Singanamala) - Minister for Major and Medium Irrigation be pleased to state:

a) Whether it has been brought to the notice of the Government that the ground water seriously has been depleted in Putlur and Yellanoor Mandals in Singanamala Constituency; and
b) If so, whether the Government is contemplating to release the water from Chitravathi Balancing Reservoir to improve the ground water table?

**MINISTER FOR MAJOR IRRIGATION (SRI PONNALA LAKSHMAIAH):**

a) No, Sir.
   Analysis of the well Hydrographs of Yellanoor and Pulur Mandals indicate that the trend of Ground water levels has almost stabilized around 9 and 20 m respectively since 2004 onwards as a result of good monsoon.
b) No, Sir.

("మొదటి రోజు ధరల పైన చర్చ జరిగితే బాగుంటుంది, రాష్ట్రంలో ఇంతకంటే ఇంపార్టెంట్ ఇష్యూ ఏమి వుంది సార్, కంది పప్పు వంద రూపాయలు అయితే ఎలా "అని అంటూ తెలుగుదేశం పార్టీ శాసన సభ్యుల నుండి అంతరాయం )

మిస్టర్ స్పీకర్ : బిఏసిలో స్పష్టంగా నిర్ణయం తీసుకున్నాము, లిస్టెడ్ బిజినెస్ మీ టేబుల్ పైన వుంది, నాల్గవ తేదీన చర్చ చేస్తాము ప్రైస్ రెయిజ్ ఆన్ ఎస్సెన్షియల్ కమాడిటీస్ గురించి. ఎవరైతే బడ్జెట్ డిస్కషన్‌లో ప్రస్తావన తేవాలనుకుంటున్నారో క్వొశ్చన్ అవర్ తరువాత తీసుకొని రావచ్చు ఇవన్నీ. రూల్స్ పొజిషన్ గురించి నేను చెప్పనక్కరలేదు. మీరందరూ సీనియర్ మెంబర్స్. Don't waste the time of the House, please sit down.

డా. ఎస్. శైలజానాథ్ : అధ్యక్షా, ఇది కొద్దిగా మానవత్వంతో పరిశీలించాలి. యల్లనూరు, పుట్లూరు మండలాలలో అనేక గ్రామాలలో ఈ రోజున భూగర్భ జలాలు అడుగంటిపోయి ఇబ్బంది పడుతున్నారు. వందలాది ఎకరాలలో చీనీ తోటలు ఎండిపోతున్న పరిస్థితి గమనిస్తున్నాము. అయినప్పటికీ చెట్లపై ప్రేమ చావని రైతాంగం నీళ్ల ట్యాంకులతో నీళ్లు సప్లయ్ చేస్తున్నారు. ఇది చాలా pitiable condition. చివరకు త్రాగడానికి కూడా నీళ్లు లేని పరిస్థితి. దయచేసి ప్రభుత్వం వారు చిత్రావతి బ్యాలెన్స్ రిజర్వాయర్ ద్వారా హెచ్‌యల్‌సి నీళ్లు ఒక సంవత్సరం రెండు లేక రెండున్నర టియంసిల నీళ్లు అక్కడ వచ్చి పోతాయి. ఒకసారి మానవత్వంతో పరిశీలించి రివర్ బెడ్‌లోకి నీళ్లు వదిలితే గ్రౌండ్ వాటర్ పెరిగి త్రాగడానికి నీళ్లు అట్లాగే బోర్లలో నీళ్లు వచ్చి తోటలు కాపాడబడతాయి. కాబట్టి హెచ్‌యల్‌సి సిస్టం నుండి చిత్రావతి బ్యాలెన్స్ రిజర్వాయర్‌లోకి నీళ్లు వచ్చి ఒకసారి రివర్ బెడ్‌లోకి వదలాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

( తెలుగుదేశం పార్టీ శాసన సభ్యుల నుండి అంతరాయం )

MR. SPEAKER : Please sit down. అనంతపురం గురించి వుంది. Please sit down. It is an important question.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : అధ్యక్షా, చిత్రావతిలో ప్రస్తుతం 0.76 టి.ఎం.సి. నీళ్లు మాత్రమే వున్నాయి. చిత్రావతి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ క్రింద సుమారు 1.86 టియంసిల నీరు అవసరం. దీనిలో ముఖ్యంగా ఆర్‌డబ్ల్యుయస్ పులివెందుల 0.386 టియంసిలు, తరువాత పుట్టపర్తి యస్‌యస్‌యస్‌డబ్ల్యుయస్ ప్రోగ్రాం క్రింద 0.4 టియంసిలు, కదిరి ప్రాంతానికి దాదాపు 79 గ్రామాలకు 0.58 టియంసిలు అట్లాగే పులివెందుల మునిసిపాలిటీకి 0.50 టియంసిలు కావలసిన అవసరం వుంది. అందుకోసం ఇప్పుడు వున్న నీటి పరిమాణాన్ని దృష్టిలో పెట్టుకొని నీళ్లు విడుదల చేసే సమస్య ఉత్పన్నం కాదు. ముఖ్యంగా మంచినీరు, సాగునీరు, అదే విధంగా పరిశ్రమలకు నీటిని విడుదల చేసే అవకాశం కానీ, రీఛార్జింగ్ కోసం అవకాశం లేదు. అయినప్పటికీ కూడా గ్రౌండ్ వాటర్ రీఛార్జింగ్ ఇంకా ప్రత్యేకంగా చాలా కార్యక్రమాలు చేస్తున్నాము ఈ ప్రాంతములో.

( తెలుగుదేశం పార్టీ శాసన సభ్యుల నుండి అంతరాయం )

MR. SPEAKER: Please sit down. On the first day itself don't violate the rules. Please sit down. This is not the way you should behave. మీరందరూ సీనియర్ మెంబర్స్, మీకు తెలుసు రూల్స్ గురించి. ఒకసారి లిస్ట్ అయిన బిజినెస్ అడ్జర్న్‌మెంట్ మోషన్‌లో రాకూడదు. It is not permitted. Please sit down.

( ఇంతకంటే ప్రాముఖ్యమైన అంశం ఏమి వుంటుంది, కందిపప్పు వంద రూపాయలు అయింది, ధరలపై వెంటనే చర్చ జరగాలని అంటూ తెలుగుదేశం శాసనసభ్యులు సభకు అంతరాయం కలుగజేయసాగారు. )

ఉ. 8.40

శ్రీ పొన్నాల లక్ష్మయ్య: ఈ రెండు మండలాలలో సాధారణంగా భూగర్భజలాలు లోతుగా ఉన్న మాట వాస్తవం. 2004వ సంవత్సరంతో పోలిస్తే మెరుగ్గా ఉన్న విషయం గుర్తుంచుకోవాలి. అదే విధంగా ఉట్నూరు మండలంలో 17 గ్రామాలలో దాదాపు 13 గ్రామాలలో ఎక్స్‌ప్లాయిటెడ్, ఓవర్ ఎక్స్‌ప్లాయిటెడ్ క్రింద డిక్లేర్ చేయడం జరిగింది. అదే విధంగా ఎలనూరు మండలంలో దాదాపు 17 గ్రామాలను ఓవర్ ఎక్స్‌ప్లాయిటెడ్

క్రింద డిక్లేర్ చేయడం జరిగింది. నీటికి శాశ్వత ప్రాతిపదికన గండికోట చిత్రావతి నుండి పది టి.యం.సిల నీటిని అందించడం జరుగుతుంది. ఇది 2010 మార్చి నాటికి పూర్తి అవుతుంది. అదే విధంగా ఎలనూరు మండలానికి కూడా నీటిని తీసుకొచ్చే అవకాశం ఉంది. ఓవర్ ఎక్స్ప్లాయిటెడ్ ఏరియాని సర్వే చేయమని ప్రస్తుతం అనంతపురం ఎస్.ఇని ప్రభుత్వ ప్రతినిధిగా పంపించడానికి ఆదేశాలు ఇవ్వడం జరిగింది. భూగర్భ జలాలను పెంచడం కోసం ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. కేంద్ర ప్రభుత్వ పథకాలను కూడా తీసుకురావడం జరుగుతోంది. వాటర్షెడ్ పథకాలు, చెక్ డ్యామ్స్ ఇవన్నీ కూడా చేస్తున్నాము. అంతేకాకుండా ప్రత్యేకంగా 250 కోట్ల రూపాయలతో ఉపాధి హామీ పథకం క్రింద ఈ కార్యక్రమాలు చేపట్టడం జరుగుతోంది. మూడు వందల కోట్ల రూపాయలతో కేంద్రప్రభుత్వం ఒక పథకం ప్రవేశపెట్టింది. ఈ ఆర్.ఆర్ పథకానికి సంబంధించి దాదాపు తొంభై శాతం కేంద్రప్రభుత్వం ఇస్తుంది. అనంతపురం జిల్లా వెనుకబడిన జిల్లా కాబట్టి గండికోట రిజర్వాయర్ నుండి పది టి.యం.సిల నీటిని తీసుకురావడం తోబాటు భూగర్భజలాలను పెంచే విదంగా కార్యక్రమాలు చేపడుతున్నామని ప్రభుత్వం దృష్టికి తీసుకొస్తున్నాను. కమాండ్ ఏరియా పెరుగుతున్న నేపథ్యంలో కావలసిన చర్యలు తీసుకుంటున్నామని మనవి చేస్తున్నాను.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్: బి.ఏ.సిలో తీసుకున్న నిర్ణయాలను గుర్తుంచుకోకపోతే నేను ఏమి చేయలేను. లిస్టెట్ బిజినెస్ని అడ్జర్న్మెంట్ మోషన్ రూపంలో తీసుకొని రాకూడదు. సీనియర్ మెంబర్స్, జూనియర్ మెంబర్స్ని ఎడ్యుకేట్ చెయ్యాలి. రూల్స్ అండ్ ప్రొసీజర్స్ని ఫాలో అవ్వండి. సీనియర్ మెంబర్స్ జూనియర్ మెంబర్స్ని ఎడ్యుకేట్ చేయకపోతే నేను ఏమి చేయలేను. మీరు చెబుతున్న అంశం నాల్గవ తేదీకి లిస్ట్ అయి ఉంది. ఇటీజ్ అల్రెడీ ఆన్ ది టేబుల్. లిస్టెట్ బిజినెస్ని అడ్జర్న్మెంట్ మోషన్స్లో తీసుకొని రాకూడదు. ప్లీజ్, లెట్ ది హౌస్ గో ఆన్.

డా.ఎస్. శైలజానాథ్: అధ్యక్షా, నాకు నమ్మకం ఉంది. కేవలం రాజశేఖరరెడ్డి గారి హయాంలోనే మా జిల్లా బాగుపడింది. మా జిల్లాకు దాదాపు అయిదు లక్షల ఎకరాలకు నీళ్లు ఇస్తామని ముఖ్యమంత్రి గారు చెప్పారు. చెట్లన్నీ ఎండిపోతున్నాయి. ఈ సంవత్సరం మా జిల్లాకు నీళ్లు రాకపోతే అక్కడ చెట్లు ఉండవు. కాబట్టి రీఛార్జ్ చేసి నీటిని వదిలితే బాగుంటుందని కోరుతున్నాను.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య: అధ్యక్షా, ఇప్పుడున్న నీటి పరిమాణాన్ని దృష్టిలో పెట్టుకుంటే నీళ్లు వదిలే అవకాశం లేదు. రీఛార్జ్ నిమిత్తమై సభ్యులు అడిగారు. భూగర్భ జలాలను పెంపెందించే విధంగా నదిలో నీరు వదిలే పద్ధతి ఇప్పటివరకూ లేదు. ఎఫెక్టెట్ జోన్ చాలా తక్కువగా ఉంది. ప్రాజెక్టులలో ఉన్న నీటిని త్రాగునీటి, సాగునీటి అవసరాలకు ఉపయోగిస్తున్నాము. రీఛార్జ్ కోసం ప్రాజెక్టు నుండి నీటిని వదిలే ప్రయత్నం ప్రభుత్వం ఎప్పుడూ చేయలేదు. భూగర్భ జలాలను పెంపొందించే విధంగా శాశ్వత ప్రాదిపదికగా చర్యలు తీసుకుంటున్నాము. జిల్లా ఎస్.ఇని ప్రతిపాదనలు పంపించమని చెప్పాము. ప్రాధాన్యతను బట్టి ఓవర్ ఎక్స్ప్లాయిటెడ్ మండలాలకు నీళ్లు ఇచ్చే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని మనవిచేస్తున్నాను.

## సభా కార్యక్రమము

## (నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదలపై చర్చ చేపట్టే అంశం గురించి)

శ్రీ గాదె వెంకట్‌రెడ్డి: అధ్యక్షా, అసెంబ్లీ సమావేశాలు మొదలయ్యాయి. I would like to draw the attention of all the Members towards Rule 316 of the Rules of Procedure and Conduct of Business. It says,

"Whilst the House is sitting, a member:-

(i) shall not read any book, newspaper, letter except inconnection with the business of the House;
(ii) shall not interrupt any member while speaking by dis-orderly expression or noises or in any other dis-orderly manner;
(iii) shall bow to the Chair while entering or leaving the House and also when taking or leaving his seat;
(iv) shall not pass between the Chair and any member who is speaking;
(v) shall not leave the House when the Speaker is addressing the House;
(vi) shall always address the Chair;
(vii) shall keep to his usual seat while addressing the House;
(viii) shall maintain silence when not speaking in the House;
(ix) shall not obstruct proceedings, hiss or interrupt and shall avoid making running commentaries when speeches are being made in the House;
(x) shall not shout slogans in the House.

These are some of the rules to be observed by the Members. స్పీకర్ సార్, ఇక్కడున్నటువంటి వారిలో ముఖ్యమంత్రిగా, ఆర్థిక మంత్రిగా, ఇతర మంత్రులుగా పనిచేసినటువంటి వారు ఉన్నారు. సభా సాంప్రదాయాలను అడ్డుకుంటూ ఈ విధంగా బిహేవ్ చేయడం ఎంతవరకూ సమంజసమో తమరు రూలింగ్ ఇవ్వాలి.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్: మనం బి.ఏ.సిలో నిర్ణయం తీసుకున్నాము. మీరు ప్రస్తావించే అంశం నాల్గవ తేదీకి లిస్ట్ అయి ఉంది. ఈ విధంగా హౌస్‌ని స్టాల్ చేయడం మంచిది కాదు. మొట్టమొదటి రోజు, మొట్ట మొదటి

క్వశ్చన్ సమయంలోనే ఈ విధంగా చేయడం మంచి సాంప్రదాయం కాదు. 147 మంది కొత్త సభ్యులు ఉన్నారు. వారిని సీనియర్స్ ఎడ్యుకేట్ చేయాలి. క్వశ్చన్ అవర్ తరువాత బడ్జెట్ డిస్కషన్ ఉంది. బడ్జెట్‌లో టేకప్ చేయండి.

ఉ.8.50

MR.SPEAKER: once it is disallowed I will not allow. I will not allow anyone to speak.

(Interruptions)

డా.కె.రోశయ్య : అధ్యక్షా, నేను మీద్వారా సభకు ఒక విషయం మనవిచేస్తున్నాను. బడ్జెట్ సమావేశం కావున ఎక్కువ రోజులు సభ జరుగుతుంది. నేను కేవలం నిబంధనలను దృష్టిలో పెట్టుకొని కాదు. మొన్న జరిగిన బీఏసీలో చాలా స్పష్టంగా ఒక అంగీకారానికి రావడం జరిగింది. ఈ సమస్య ప్రాధాన్యతను ప్రభుత్వం గుర్తించింది. ప్రభుత్వం తరపున కూడా పెరుగుతున్న ధరలను నియంత్రించడానికి తీసుకుంటున్న చర్యల గురించి సభకు వివరించాల్సిన అవసరం మాకు కూడా ఉంది. కానీ తమరు అనుమతించిన ప్రోగ్రాం ప్రకారం సభ నడిస్తే బాగుంటుంది. మొదటిరోజు సభ ప్రారంభం కాగానే సభ ప్రశాంతంగా ఉండడంతో ఎంతో కొంత మార్పు వచ్చింది, ఈసారి శాసనసభ సమావేశాలు సజావుగా జరుగుతాయాని నేను చాలా సంతోషించాను. చంద్రబాబు నాయుడుగారు లేచి నిలబడకుండా ఉండినందుకు వారిని ఆ విషయంలో నేను అభినందిస్తున్నాను. నా కోరిక ఏమంటే సభా నిబంధనల గురించి మీరు బాగా అనుభవం ఉన్నవారు. పెద్దలు రాజుగారు కూడా సభలో ఉన్నారు. మీరు స్పీకర్‌గా ఎన్నికైన తరుణంలో ప్రసంగించే సందర్భంలో వారు కొన్ని రూల్స్ కోట్ చేశారు. రాజుగారూ,.......

(అంతరాయం)

మీరు మాలాంటివారికి చెప్పవలసినవారు. మీరు ఈ విధంగా అజెండాలో ఉన్నటువంటి సమస్య గురించి సభలో ఉండి...........

(అంతరాయం)

మనం బీఏసీలో ఒక అంగీకారానికి వచ్చాం. దానికి భిన్నంగా మొదటిరోజే సభలోకి కాలుపెట్టడంతోనే సభా కార్యక్రమాలను అడ్డగించడం, సభా కార్యక్రమాలను జరగనివ్వకుండా చూడడం మంచి పద్ధతి కాదు. కావున ఆలోచించమని విజ్ఞప్తి చేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ : నిత్యావసర వస్తువుల ధరలపైన అందరికీ కన్సర్న్ ఉంది. అది చాలా ముఖ్యమైన అంశం.

శ్రీ గాలి ముద్దుకృష్ణమ నాయుడు (నగరి): అధ్యక్షా, మైక్ ఇవ్వండి.

మిస్టర్ స్పీకర్ : మీరు కూర్చోండి. మీరు కూర్చొని తర్వాత మాట్లాడండి. మీరు కూర్చొని రిక్వెస్ట్ చేస్తే I will consider, otherwise, I will not consider when the House is not in order. You first sit down and make a request, then I will consider. Without you sitting down, I will not consider. నేను మీకు మైక్ ఇస్తానని చెప్పలేదు.

శ్రీ గాలి ముద్దుకృష్ణమ నాయుడు : అధ్యక్షా, మైక్ ఇవ్వండి.

శ్రీ మోత్కుపల్లి నర్సింహులు (తుంగతుర్తి): మీరు రోశయ్యగారికి మైక్ ఇచ్చారు.

మిస్టర్ స్పీకర్ : శాసనసభా వ్యవహారాల శాఖమంత్రిగా వారు నిబంధనలు కోట్ చేశారు.

శ్రీ మోత్కుపల్లి నర్సింహులు : ప్రతిపక్ష నాయకులకు కూడా మైక్ ఇస్తారు సార్.

శ్రీ గాలి ముద్దుకృష్ణమ నాయుడు : ప్రతిపక్ష నాయకులకు మైక్ ఇవ్వండి.

DR.NAGAM JANARDHAN REDDY(Nagar Kurnool) : We want to cooperate with you. ప్రతిపక్ష నాయకులను వారి అభిప్రాయం చెప్పనివ్వండి సార్.

శ్రీ మోత్కుపల్లి నర్సింహులు : అధ్యక్షా, ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కు కూడా లేదా? ఇంత నిరంకుశ వైఖరి మంచిది కాదు.

(Interruptions)

MR.SPEAKER : Please sit down.

(తెలుగుదేశం సభ్యులు నినాదాలు ఆపి తమ తమ సీట్లకు తిరిగి వెళ్లారు)

MR.SPEAKER : Question No.445, Palle Raghunatha Reddy garu.

శ్రీ గాలి ముద్దుకృష్ణమ నాయుడు : అధ్యక్షా, మీరు మైక్ ఇస్తానన్నారు. మైక్ ఇవ్వండి.

MR.SPEAKER : This is your Member's question. If you don't want the question to be answered, it will be deemed to have been answered.

శ్రీ గాలి ముద్దుకృష్ణమ నాయుడు : ప్రశ్నలు అడగకూడదా? అడగడం కూడా తప్పేనా? మైక్ ఇవ్వండి సార్.

(తెలుగుదేశం సభ్యులు తమ సీట్లనుంచి లేచి నిలబడి ప్లకార్డులు ప్రదర్శించసాగారు)

నిరసన చెప్పేదానికి కూడా టైం ఇవ్వరా?

MR.SPEAKER : We have taken a decision in BAC. Essential commodities is very important issue. అందరికీ సంబంధించింది. After completion of Question Hour, the first Speaker will be from Telugu Desam. బడ్జెట్‌లో మీకు కేటాయించిన సమయంలో నిబంధనలమేరుకు మీరు నిత్యావసర వస్తువుల ధరలమీద మాట్లాడండి. బడ్జెట్ సమావేశాల మొదటిరోజే, మొదటి గంటలో, మొదటి ప్రశ్నమీద నిబంధనలకు భిన్నంగా వెళ్లడం మంచిది కాదు, భావ్యం కాదు. ప్రజలు మనల్ని గమనిస్తున్నారు. దయచేసి నియమ నిబంధనలు పాటించండి. దయచేసి మీరు మీ మీ సీట్లకు వెళ్లి కూర్చోండి. I will not allow when the House is not in order. Let them go and sit down. Please sit down. Then I will consider.

(తెలుగుదేశం సభ్యులు నినాదాలు చేయసాగారు)

Please sit down. Then I will consider.

(తెలుగుదేశం సభ్యులు తమ తమ సీట్లకు వెళ్లి కూర్చున్నారు)

Palle Raghunatha Reddy garu,............

(శ్రీ పల్లె రఘునాథరెడ్డిగారు "వైఎస్ పాలనలో కందిపప్పు – అమ్మో నిప్పు" అని రాసి ఉన్న ప్లకార్డు చేబూని నిలబడ్డారు)

(At that juncture the House lapsed into pin drop silence for about 30 seconds)

శ్రీ మోత్కుపల్లి నర్సింహులు : మీరు ప్రతిపక్ష నాయకులకు అవకాశం ఇవ్వండి. మా సమస్య మీతో చెప్పనివ్వండి. కందిపప్పు ధర వంద రూపాయలు ఉంది.

MR.SPEAKER : Please sit down. He has not drawn my attention. It is his duty to draw my attention. Please sit down.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు (కుప్పం): అధ్యక్షా, నేను చాలా సార్లు చేయి లేపాను. మీరు చూశారని అనుకున్నాను. మీరు కూడా చూశారు. కానీ మీ అటెన్షన్ ఎట్లా డ్రా చేయాలో చెప్పాలి.

MR.SPEAKER: Mere shouting of your Members will not fetch you opportunity. As a Leader of Opposition you have got every right to intervene whenever you want, but you will have to make a request.

ఉ.9.00

శ్రీ నారా చంద్రబాబు నాయుడు: మిమ్మల్ని మేము రిక్వెస్ట్ చేయడం కాదు అధ్యక్ష. ఈ విషయం చాలా ప్రజాప్రాముఖ్యత కలిగిన సమస్య. ప్రజలలో కూడా చాలా ఆందోళన ఉంది. ఈ రోజు మనందరం ఇక్కడ సమావేశమయ్యాం. ఏదో రొటీన్ బిజినెస్ క్రింద కాకుండా, మీరు ఈ రోజే అడ్జార్న్‌మెంట్ మోషన్ ఎలౌ చేసి, డిస్కస్ చేస్తే, చాలా ఇంపార్టెన్స్ వస్తుంది. ప్రజలలో కూడా ఒక తృప్తి ఉంటుంది. కాదంటే, మీరు ఇప్పుడే అన్ని పార్టీల ఫ్లోర్ లీడర్లను పిలిచి కనీసం రేపైనా టేకప్ చేయండి. లేకపోతే, మన డ్యూటీలో మనం ఫెయిలైనట్లవుతుంది. అసెంబ్లీ సమావేశాలలో ఈ సమస్యకు చాలా ప్రాధాన్యతనిస్తాం, మనం చర్చించబోతున్నాం. కనీసం ప్రభుత్వం పైన ఒత్తిడి తీసుకువచ్చి కొంతవరకైనా సమస్య పరిష్కారమవుతుందని చెప్పి, ప్రజలు ఆశిస్తున్నారు. దయచేసి ఈరోజుగాని, రేపుగాని మీరు టేకప్ చేస్తానని హామి ఇస్తే బాగుంటుంది.

MR.SPEAKER: I think that it is the same matter, ఇది బిఏసీలో తెలుగుదేశం పార్టీ మినహా మిగిలిన ఫ్లోర్ లీడర్లందరూ ఉన్నప్పుడు, ఈ అంశాన్ని బడ్జెట్ డిస్కషన్ అయిన తరువాత తీసుకుందామని చెప్పినారు. ఇది already listలో ఉంది. 4th కి ఇది షార్ట్ డిస్కషన్ మీద లిస్టై మీ టేబుల్ పైన ఉన్నది. అజెండాలో ఉన్న సబ్జెక్ట్‌ని తీసుకునేదానికి అవకాశం లేదు, ఒకటి. వేరే అంశాలలో ఇదే అంశాన్ని తీసుకునే అవకాశం మీకుంది. బడ్జెట్ డిస్కషన్ క్వశ్చన్ హవర్ అవుతూనే, మొదటి స్పీకర్ తెలుగుదేశం నుంచి ఉంటారు. మీకు ఇచ్చిన సమయమంతా కూడా మీరు నిత్యవసర వస్తువుల ధరల గురించి మాట్లాడినా ఏమి అభ్యంతరం ఉండదు. దయచేసి, Let us go to the question our. మనం ప్రొసీజర్స్, కన్వెన్షన్స్, రూల్స్ ఎట్లా 5th మనం

ఒక డిస్కషన్ అనుకున్నాం. ఏ విధంగా అడ్జార్న్‌మెంట్ మోషన్ ఎలా అవుతాయి. చాలా మంది గౌరవ సభ్యులు నాకంటే సీనియర్స్ రూలింగ్ పార్టీలో మరియు అపోజిషన్లో కూడా ఉన్నారు. కాబట్టి, ఈ హౌస్‌ని సజావుగా మనం నడుపుకునేదానికి కొన్ని నిబంధనలను మనం పాటించాల్సిన అవసరం ఉంది. ' నిత్యవసర వస్తువుల ధరలు ' అనే అంశం చాలా ప్రాధాన్యత కలిగిన అంశం. సదరు అంశంపై ఎవరికీ భిన్నాభిప్రాయాలు లేవు. పాలక పక్షానికి గాని, ప్రతి పక్షానికి గాని భిన్నాభిప్రాయాలు ఉండకూడదు. అది ప్రజల సమస్య. కచ్చితంగా మీకు అవకాశం బడ్జెట్లో ఉంది కాబట్టి, క్వశ్చన్ హవర్ అయిపోయిన వెంటనే బడ్జెట్ పై తెలుగుదేశం నుండి మాట్లాడే గౌరవ సభ్యులు టోటల్‌గా నిత్యావసర వస్తువుల ధరల విషయమై చర్చించవచ్చు.

శ్రీ గాలి ముద్దు కృష్ణమ నాయుడు: అధ్యక్షా, బిఏసీలో టేకప్ చేయమని మేము చెప్పాము.

మిష్టర్ స్పీకర్: బిఏసీలో నిర్ణయం తీసుకున్నాము. మీ ఒక్క పార్టీ తప్పా, మిగిలిన అన్ని పార్టీల ఫ్లోర్ లీడర్లు బడ్జెట్టే కావాలని కోరడం జరిగింది. బిఏసీలో నిర్ణయం తీసుకున్న తరువాత I will not deviate. Please sit down. Now Palle Raghunatha Reddy garu will speak.

(Sri Palle Raghunatha Reddy did not respond)

MR.SPEAKER: If you don't want to rise, you will loose a chance.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు: అధ్యక్షా, నేను ప్రభుత్వ దగ్గర నుంచి పోజిటీవ్‌గా స్పందిస్తారని ఆశించాను. ఇది చాలా సీరియస్ ఇస్యూ, ఈరోజైనా సరే, రేపైనా సరే మేమేదో హౌస్‌లో దీని మీద పట్టుపట్టాలని కాదు. దీని ప్రాధాన్యతను బట్టి, ఎనిమిది రోజుల నుండి రోజురోజుకు ధరలు పెరుగుతున్నాయి. ఉదయం ఉండే రేటు మధ్యాహ్నం, మధ్యాహ్నం ఉండే రేటు సాయంత్రం మూడు సార్లు మారింది. ఈవిధంగా మారినప్పుడు, ఇది ప్రభుత్వ బాధ్యత. మీరు ముందుకు వస్తారని మేము ఆశిస్తున్నాం. మీ యొక్క ప్రవర్థన పట్ల, మీరు చేసే విధానం పట్ల మేము మా నిరసనను తెలియజేస్తున్నాము.

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు (కొనసాగింపు)

## పుట్టపర్తి నియోజకవర్గంలో ఫ్లోరైడు సమస్య

ప్రశ్న నెం.2(445)

సర్వశ్రీ పల్లె రఘునాథ రెడ్డి(పుట్టపర్తి), బి.కె.పార్థసారథి(పెనుగొండ), పి.అబ్దుల్ ఘని(హిందూపూర్) – గౌరవనీయులైన గ్రామీణ నీటి సరఫరా శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేసారా:

అ) పుట్టపర్తి నియోజకవర్గంకు సంబంధించి కొత్తచెరువు, బుక్కపట్నం, పుట్టపర్తి మండలాలోని త్రాగునీటిలో అధిక ఫ్లోరైడ్ ఉండడం వల్ల ప్రజలు అనారోగ్యానికి గురి అవుతున్నారన్న విషయం ప్రభుత్వ దృష్టికి తీసుకురావడం జరిగిందా?

ఆ) ఆ మండలాలలో రక్షిత మంచినీటి సరఫరా ప్రాజెక్టులను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం యోచిస్తున్నదా?

ఇ) అయితే, ఎప్పటిలోగా చర్యలు తీసుకోవడవవుతుంది?

**గ్రామీణ నీటి సరఫరా శాఖ మంత్రి (శ్రీ పి. విశ్వరూప్):**

అ) లేదండీ.

ఆ) సత్యసాయి ట్రస్టుకు సంబంధించిన సిపిడబ్ల్యుఎస్ పథకాలతోపాటు వ్యక్తిగత పిడబ్ల్యుఎస్ / ఎంపిడబ్ల్యుఎస్ పథకాల క్రింద సదరు మండలాలోని ఆవాసాలను వర్తింపు చేయడమయింది.

ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

<u>వివరణ పట్టిక</u>

| వరుస సంఖ్య | మండలం | గ్రామ పంచాయితీ పేరు | మంజూరైన ఐఎస్ఎల్ సంఖ్య | జిల్లాచే పరిపాలక మంజూరు 2005-06 | 2006-07 | 2007-08 | 2008-09 |
|---|---|---|---|---|---|---|---|
| 6 | వేమ్ సూర్ | 1. వి.వెంకటాపురం | 14 | | 14 | | |
| | | 1. కె.జి.మల్లెల | 101 | | | | |
| | | 2. లింగపాలెం | 133 | | | | |
| | | 3. భీమవరం | 38 | | 358 | | |
| | | 4. వెంకటాపురం | 86 | | | | |
| | | 1. భరణీపాడు | 61 | | | 199 | |
| | | 2. వి.వెంకటాపురం | 138 | | | | |

| | | | | |
|---|---|---|---|---|
| 1. వి.వెంకటాపురం | 10 | | 14 | |
| 2. భరణీపాడు | 4 | | | |

------------------------------------------------------------------------
--

| | | | | |
|---|---|---|---|---|
| 1. దూదిపూడి | 140 | | | |
| 2. అమ్మపాలెం | 126 | | | |
| 3. ఆదసార్లపాడు | 180 | | | |
| 4. కె.జి.మల్లెల | 383 | | | |
| 5. కల్లూరి గూడెం | 461 | | | |
| 6. భరిణీపాడు | 65 | | | |
| 7. మరియాపాడు | 422 | | | |
| 8. లచ్చన్నగూడెం | 426 | | | |
| 9. రామన్నపాలెం | 278 | | | 5080 |
| 10.మొద్దుల గూడెం | 87 | | | |
| 11. బెర్రియ్యపల్లె | 100 | | | |
| 12. కందుకూరు | 122 | | | |
| 13. భీమవరం | 564 | | | |
| 14. లింగపాలెం | 343 | | | |
| 15. కంచపర్తి | 281 | | | |
| 16. ఎర్రగుంట | 188 | | | |
| 17. పల్లెవాడ | 79 | | | |
| 18. వెంకటాపురం | 29 | | | |
| 19. వేమ్‌సూర్ | 805 | | | |

------------------------------------------------------------------------
--

| | | | | |
|---|---|---|---|---|
| వెరశి మొత్తం | 5665 | 372 | 213 | 5080 |

------------------------------------------------------------------------
--

శ్రీ పల్లె రఘునాథ రెడ్డి: అధ్యక్షా, పుట్టపర్తి నియోజక వర్గంలో పుట్టపర్తి, బుక్కపట్నం, క్రొత్త చెరువు మండలాలలో లభించే నీటిలో ఫ్లోరైడ్ కంటెంటు 2 పిపిఎం నుంచి 4 పిపిఎం వరకూ ఉంది. దీనివల్ల ఈ మూడు మండలాలలోని 136 హ్యాబిటేషన్స్‌లో 1,29,724 మంది ఫ్లోరోసిస్ వ్యాధితో తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్నారు. ప్రభుత్వాన్ని సూటిగా అడిగేది ఒకటే ప్రశ్న అధ్యక్షా, చిత్రావతి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ నుంచి సపరేట్ పైప్‌లైన్స్ వేసి, ఈ మూడు మండలాలకు రక్షిత నీటి పథకాలు ఏర్పాటు చేసే ఆలోచన ఈ ప్రభుత్వానికుందా? రెండవది, పుట్టపర్తి నియోజకవర్గంలో మిగిలిన మండలాలైన అమడగూరు, నల్లమడ, ఓడీసీ మండలాలలో, తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు 30 కోట్లతో మంచి నీటి పథకాలు ఇవ్వడం జరిగింది. ప్రతీచోట ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఉంది, పైప్‌లైన్ ఉంది, ట్యాంకులున్నాయి. రూ.70 లక్షల కరెంట్ బిల్లు కూడా కట్టాము. అక్కడ ఉండే, 230 హ్యాబిటేషన్స్‌కు 48 లక్షల 8 వేల 880 లీటర్ల నీరు కావాల్సి ఉండగా, 20

లక్షల నీటిని మాత్రమే సరఫరా చేస్తున్నారు. ఇంత ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఉన్నప్పటికీ, నిర్లక్ష్యం వల్ల నీటిసరఫరా చేయలేకపోతున్నారు. అన్ని ట్యాంకులకు ఎప్పటిలోగా నీటి సరఫరా చేయగలరు?

మూడవది, చారుపల్లి, నల్లమడ గ్రామ పంచాయితీలలో జి.ఓ.ఎం.ఎస్.నెం.279, తేది.18.07.2009లో రూ.8 కోట్లు రక్షిత మంచి నీటి పథకానికి ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. మంజూరు చేసి ఒక సంవత్సరం దాటినప్పటికీ, అతీలేదు గతీలేదు పట్టించుకున్న నాధుడు లేడు. ఎప్పుడు టెండర్ పిలుస్తారు? ఎప్పటిలోగా ఈ పనులను ప్రారంభిస్తారు? నాలుగవది, ఎక్కడ చూసినా బోర్లు చెడిపోయినాయి. Defunct అయినాయి. deepening చెయ్య లేదు. మోటార్లు కాలిపోతున్నాయి. నీటి సమస్య చాలా తీవ్రంగా నియోజక వర్గాల్లోనే కాదు, జిల్లాల్లో రాష్ట్ర వ్యాప్తంగా ఉంది. ఆర్‌డబ్ల్యుఎస్ స్కీము ద్వారా ప్రత్యేక నిధులిచ్చి ఆదుకోవాలి.

చివరిది అధ్యక్షా, ఆ ప్రాంతంలో చిత్రావతి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్లో 11 సిపిడబ్ల్యుఎస్ స్కీములున్నాయి. అపాయింట్‌మెంట్లలో ఏఈలు ఇద్దరే ఉన్నారు. దాదాపు పది మంది ఉండాలి. టెక్నికల్ అసిస్టెంట్లు లేరు. నీటి నిర్వహణ సామర్థ్యం మొత్తం దెబ్బతిన్నది. ప్రభుత్వం యొక్క అసమర్థతతోనే జరిగింది. దీని మీద ప్రభుత్వం ఏమి చర్య తీసుకోబోతుంది. వీటన్నింటికీ గౌరవ మంత్రిగారు సూటిగా సమాధానం చెప్పాల్సిందిగా తమరి ద్వారా కోరుతున్నాను.

శ్రీ పి. విశ్వరూపు: అధ్యక్షా, పుట్టపర్తి, బుక్కపట్నం, కొత్త చెరువు ఈ మూడు మండలాలకు సంబంధించి గౌరవ సభ్యులు శ్రీ పల్లె రఘునాథరెడ్డిగారు అడిగారు. మరి వారు అడిగిన ప్రశ్నకు నేను సూటిగానే సమాధానం చెప్తాను. గౌరవ సభ్యులు అడిగిందేమిటంటే, పుట్టపర్తి నియోజక వర్గానికి సంబంధించి, పుట్టపర్తి, బుక్కపట్నం, క్రొత్త చెరువు మండలాలలో త్రాగు నీటిలో అత్యధిక ఫ్లోరైడ్ ఉన్న విషయం. అదే విధంగా దానివల్ల ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారన్న విషయం వారు అడిగారు. పుట్టపర్తి, బుక్కపట్నం, కొత్తచెరువు మండలాలలో 136 గ్రామాలున్నాయి. ఈ 136 గ్రామాలలో 91 గ్రామాలు fully covered status లో, 45 గ్రామాలు మాత్రం partially covered status లో ఉన్నాయి. ఫ్లోరైడ్ విషయానికొస్తే, 136 గ్రామాలలో 36 గ్రామాలలో 0.84 నుంచి 1.5పిపిఎం 50 పిపిఎం ఉంది. అదేవిధంగా, 100 గ్రామాలలో మాత్రం 1.5 పిపిఎం నుంచి 1.90 పిపిఎం ఉంది. లిటిల్ బిట్ ఏమిటంటే, ఇది పాక్షికంగా ఫ్లోరైడ్ ఎఫెక్టెడ్ ప్రాంతం. అదేవిధంగా పై మూడు మండలాలకు కూడా సత్యసాయి..

(అంతరాయం)

శ్రీ పల్లె రఘునాథ రెడ్డి: అధ్యక్షా, మంత్రిగారు తప్పుత్రోవ పట్టిస్తున్నారు.

MR.SPEAKER: Please sit-down.

శ్రీ పి. విశ్వరూపు: అధ్యక్షా, పై మూడు మండలాలకు కూడా పుట్టపర్తిలో సత్యసాయి ట్రస్టు ద్వారా, అదేవిధంగా, సిపిడబ్ల్యుఎస్ ద్వారా, ఎంపిడబ్ల్యుఎస్ పథకాల ద్వారా ప్రతీ గ్రామానికి రక్షిత మంచినీరు అందిస్తున్నాం. అదేవిధంగా, చిత్రావతి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ గురించి గౌరవ సభ్యులడిగారు. తప్పనిసరిగా

చిత్రావతి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ నుండి కదిరి వరకు ప్యార్లల్ లైన్స్ విషయంలో, అల్‌రెడి టెండర్లు ప్రాసెస్‌లో ఉన్నాయి. ఆ టెండర్లు పూర్తయిన వెంటనే కదిరి వరకు రక్షిత మంచి నీటిని తీసుకువచ్చిన తరువాత కదిరి నుంచి ఒక సిపిడబ్ల్యుఎస్ స్కీము కోసం నేను నిన్ననే అధికారులను అదేశించడం జరిగింది. అధికారులు వెంటనే సిపిడబ్ల్యుఎస్ స్కీమ్ కోసం సర్వే చేస్తున్నారు. అధికారుల సర్వే పూర్తయిన తరువాత తప్పనిసరిగా గౌరవ సభ్యులు చెప్పిన విధంగా, మిగిలినటువంటి పార్షియల్లీ ఎఫెక్టెడ్ గ్రామాలు, అదేవిధంగా, ఏదైతే, పార్షియల్లీ మంచి నీటి సరఫరా చేసే గ్రామాలున్నాయో, ఆ గ్రామలన్నింటినీ కూడా రక్షిత మంచి నీటి సరఫరా క్రిందకు తీసుకువచ్చి, తప్పనిసరిగా ఆ గ్రామలను కూడా కవర్ చేయడం జరుగుతుంది.

శ్రీ పల్లె రఘునాథ రెడ్డి: అధ్యక్షా, నేను ఒక్కటడిగితే, మంత్రిగారు వేరొకటి సమాధానం చెబుతున్నారు. ఖచ్చితంగా మంత్రిగారిని తమరి ద్వారా అడుగుతున్నాను. ఈ మూడు మండలాలకు చిత్రావతి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ ద్వారా సపరేటు పైపులైను ఇచ్చి, సురక్షిత మంచినీటి పథకాన్ని (సీపీడబ్ల్యుఎస్ స్కీము) ఏర్పాటు చేస్తారా లేదా? అంటే అక్కడ ఫ్లోరైడ్ కంటెంట్ లేదంటారా? ఇంతకంటే అన్యాయం ఏమిటి? రమ్మనండి మంత్రిగారిని ఇప్పుడు పోదాం, ప్రతి ఒక్క ఊళ్లోను రెండు పైపులను చూపిస్తాను.

ఉ.9.10

మిస్టర్ స్పీకర్ : మీ దగ్గర ఉన్న రిపోర్టును you send it to the Minister and ask him to examine and take action.

శ్రీ పల్లె రఘునాథరెడ్డి : మొత్తం లిస్టు ఉంది. ఆ మూడు మండలాలకు ఖచ్చితంగా సపరేట్ పైపు లైన్ల ద్వారా నీటిని సరఫరా చేస్తారా? లేదా? వాస్తవానికి అక్కడ 48 లక్షల లీటర్ల నీరు కావాలి. ప్రభుత్వం యొక్క అసమర్థత వల్ల 20 లక్షల లీటర్ల నీటిని మాత్రమే ఇస్తున్నారు. చిత్రావతి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌లో నీళ్లున్నాయి. రు.70 లక్షలు కరెంటు బిల్లు కట్టాము. అన్నీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్లు ఇచ్చాం. ఆరు సంవత్సరాలు పట్టింది ఇంకా దానికి నీళ్లు ఇవ్వలేదు. ఎందుకివ్వలేదో మంత్రి గారు సమాధానం చెప్పాలి. జీఓఎంఎస్ 278 ప్రకారం రు.8 కోట్లు రిలీజ్ అయితే సంవత్సరమైనా దాన్ని పట్టించుకోలేదు. ఈ బోట్‌లు రిపేర్ ఏ విధంగా చేస్తారు? డీపెనింగ్ ఏవిధంగా చేస్తారు? మోటర్లు కాలిపోతే ఏ విధంగా చేస్తారు? తమ నియోజక వర్గంలో కూడా చాలా అస్తవ్యస్తంగా ఉంది.

మిస్టర్ స్పీకర్ : ఇప్పుడు పుట్టపర్తి గురించి మాట్లాడుతున్నాం, అంత వరకే మాట్లాడదాం. మీరు వేసిన ప్రశ్న వరకు కన్‌ఫైన్ అవండి.

శ్రీ పి.విశ్వరూప్ : అధ్యక్షా, పుట్టపర్తి మండలంలో సత్యసాయి ట్రస్టు ద్వారా ఇప్పటికే కొన్ని గ్రామాల్లో నీటి సరఫరా చేయటం జరుగుతున్నది. పదిరోజుల క్రితం ఆ జిల్లాకు వెళ్లి గౌరవ మంత్రి రఘువీరారెడ్డి గారు సమీక్ష చేసినప్పుడు సత్యసాయి ట్రస్టు అధికారులతో మాట్లాడటం జరిగింది. వారు కూడా అంగీకరించడం జరిగింది. తొందరలోనే వారు కూడా సిపిడబ్ల్యుఎస్ స్కీము ద్వారా పుట్టపర్తి నియోజక వర్గంలోని మిగిలిన గ్రామాలకు రక్షిత మంచినీటిని సరఫరా చేస్తామని చెప్పడం జరిగింది. చిత్రావతి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ నుంచి కదిరి వరకు సమాంతర లైన్ల కొరకు టెండర్లను పిలవడం జరిగింది. ఆ సమాంతర లైన్లు వచ్చిన వెంటనే తప్పనిసరిగా గౌరవ సభ్యులు అడిగినటువంటి గ్రామాలన్నింటికి కూడా అధిక ప్రాధాన్యంతో ఈ ప్రభుత్వం

చర్యలు తీసుకుంటుంది. మిగిలిన గ్రామాలకు కూడా పూర్తి స్థాయిలో రక్షిత మంచి నీటిని అందించడం జరుగుతుంది.

మిస్టర్ స్పీకర్ ః పార్ధసారధి గారు మాట్లాడండి.

(శ్రీ పల్లె రఘునాధరెడ్డిచే సభకు అంతరాయం)

పార్ధసారధి గారూ మాట్లాడండి. Otherwise I will go to the next question. Don't lose your opportunity.

శ్రీ పల్లె రఘునాధరెడ్డి ః మంత్రి గారి నుంచి స్పష్టమైన సమాధానం రాలేదు.

శ్రీ పి. విశ్వరూపుః అధ్యక్షా, సత్యసాయి ట్రస్టు వాళ్లతో మాట్లాడటం జరిగింది. వాళ్లు నీటి సరఫరా చేస్తామని చెప్పారు. ఒకవేళ సత్యసాయి ట్రస్టు ద్వారా కవర్ కాకపోతే చిత్రావతి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ నుంచి కదిరి వరకు సమాంతర లైను వస్తుంది. ఆ లైనుకి సంబంధించి టెండరు ప్రాసెస్‌లో ఉంది. ఆ టెండరు అయిపోయిన తరువాత కదిరి వరకు సమాంతర లైన్ వచ్చిన తరువాత కదిరి నుంచి మీరు పైన చెప్పిన మూడు గ్రామాలకు తప్పనిసరిగా రక్షిత మంచినీటిని సరఫరా చేసే విధంగా ప్రభుత్వం చర్య తీసుకుంటుంది.

(శ్రీ పల్లె రఘునాధరెడ్డిచే సభకు అంతరాయం)

మిస్టర్ స్పీకర్ ః ఒక్క నిమిషం కూర్చోండి. టెండరు ప్రాసెస్‌లో ఉందని స్పష్టంగా తెలియచేశారు. సత్యసాయి ట్రస్టు నుంచి వారిస్తామని చెప్పడం జరిగిందన్నారు. ఇంకేమి క్లారిఫికేషన్లు కావాలి మీకు?

శ్రీ పల్లె రఘునాధరెడ్డి ః అధ్యక్షా, పేపర్లో రాలేదు, మాట్లాడలేదు, ఊరికే మాటలు చెబుతున్నారు.

MR.SPEAKER : Don't put allegations on the Ministers please. Once a Minister has made a commitment in the House, it is final. Please sit down.

శ్రీ బి.కె.పార్ధసారధి ః అధ్యక్షా, పుట్టపర్తి ఏ విధంగా ఆధ్యాత్మిక కేంద్రంగా భాసిల్లుతున్నదో అదేవిధంగా కృష్ణదేవరాయలు ఏలినటువంటి పెనుగొండ ప్రాంతం కూడా.......

మిస్టర్ స్పీకర్ ః మీ ప్రశ్న చెప్పండి.

శ్రీ బి.కె.పార్ధ సారధి ః పిఎబిఆర్ ప్రాజెక్టు నుండి హిందూపురం మడకసిరకు మాత్రమే త్రాగునీరు పైపులైను ద్వారా ఇవ్వడం జరిగింది. అయితే గతంలో కూడా నాబార్డ్ క్లియరెన్సు ద్వారా ఏడు నియోజక వర్గాలకు మంచి నీటిని అందించాలని ఒక పథకాన్ని రూపొందించి ఆరోజు టెండర్ల దశకు వెళ్లినప్పుడు కొంత మంది స్వార్ధంతో ఆ రెండు నియోజక వర్గాలకు మాత్రమే పిఎబిఆర్ నుండి త్రాగునీటిని ఇచ్చారు. మిగిలినటువంటి గోరంట్ల నియోజక వర్గం, పెనుగొండ నియోజక వర్గం, ధర్మవరం వీటన్నింటిని నిర్లక్ష్యం చేయడం జరిగింది. ఆ ప్రాంతాల్లో కూడా ఫ్లోరైడ్‌తో పాటు, క్లోరైడ్ కూడా ఉంది కాబట్టి వాటికి కూడా పిఎబిఆర్ నుంచి ప్రభుత్వం నీళ్లు ఇస్తుందా, ఆ పైపులను విస్తరింప చేస్తారా అని ఈ సందర్భంగా నేను మంత్రి గారిని అడుగుతున్నాను.

శ్రీ పి.విశ్వరూపు : అధ్యక్షా, స్వాతంత్ర్యం వచ్చిన తరువాత ఇప్పటి వరకు చరిత్రలో ఎప్పుడూ లేని విధంగా గత 5 సంవత్సరాల్లో అనంతపూర్‌లో రు.1285 కోట్లతో వివిధ పథకాలు జరుగుతున్నాయి. ఆ పథకాల వివరాలు కూడా మీకు చెబుతాను.

MR.SPEAKER : Confine your answer to the question please.

శ్రీ పి.విశ్వరూపు : అధ్యక్షా, గౌరవ సభ్యులు అడిగిన తరువాత సమాధానం క్లియర్‌గా చెప్పాల్సిన అవసరం ఉంది. హిందూపూర్ ప్రాజెక్టు కింద మడకసిర, కళ్యాణదుర్గం, రాయదుర్గం, హిందూపూర్ ఈ నాలుగు నియోజక వర్గాలకు దాదాపు రు.582 కోట్లతో నీలకంఠాపురం, శ్రీరాంరెడ్డి ప్రాజెక్టులను మొదలుపెట్టాము. ఫేజు.1, ఫేజు.2 కూడా పూర్తయింది. ఫేజు.3 ప్రాసెస్‌లో ఉంది. ఏసినాగిరెడ్డి ప్రాజెక్టు ద్వారా రు.508 కోట్లతో తాడిపత్రి, గుంతకల్, సింగనమల, ధర్మవరం పార్ట్ ఈ నాలుగు నియోజక వర్గాలకు సంబంధించి రు.508 కోట్లతో ఎసినాగిరెడ్డి ప్రాజెక్టు కన్‌స్ట్రక్షన్‌లో ఉంది. దాంట్లో ఫేజు, 1, ఫేజు,2 పూర్తయింది. ఫేజు 3 కి సంబంధించి రు.243 కోట్లతో పనులు మొదలు పెట్టడం జరిగింది. అనంతపురం జిల్లాలో మొత్తం రు.1285 కోట్లకు గాను రు.400 కోట్లకు సంబంధించి పని పూర్తయింది. రు.885 కోట్లకు సంబంధించి వివిధ స్థాయిల్లో పనులున్నాయి. డిడిపి కింద ఆరు ప్రాజెక్టుల్లో రు.66 కోట్లతో వివిధ స్థాయిల్లో పనులు జరుగుతున్నాయి. కాబట్టి తప్పనిసరిగా అనంతపురంలో ఉన్న ప్రత్యేక పరిస్థితుల దృష్ట్యా రాష్ట్రంలో ఉన్న వివిధ జిల్లాల కంటే ఎక్కువ నిధులు అనంతపురం జిల్లాకు ఇవ్వటం జరిగింది. రు.1285 కోట్లు ఇవ్వటం జరిగింది.

MR.SPEAKER : Mr.Keshav confine yourself to the question I will allow you.

శ్రీ పి.కేశవ్ (ఉరవకొండ): స్పీకర్ సార్, మంత్రి గారు మాట్లాడుతూ జిల్లా అంతా ప్రస్తావనకు తీసుకు వచ్చారు కాబట్టి ఆ సందర్భంలో ఒకటే ప్రశ్న అడుగుతున్నాను. ఈ రు.1200 కోట్లను ప్రజల అవసరాల మేరకు పెట్టారా? లేకపోతే రాజకీయ కారణాలతో ఇక్కడ పెట్టారా? ఎందుకంటే అనంతపురం జిల్లాలో 14 నియోజక వర్గాలుంటే ఉరవకొండ నియోజకవర్గం మినహా మిగతా ఇతర ప్రాంతాలకు పెట్టారు. ఉరవకొండను ఏ రకంగా పక్కకు పెట్టారు? రాజకీయ కారణాలు కాదా అని నేను అడుగుతున్నాను. మంత్రి గారు జిల్లా అంతా రు.1200 కోట్లు పెట్టామన్నారు.

మిస్టర్ స్పీకర్ : కేశవ్ గారూ, ఇచ్చిన అవకాశాన్ని దుర్వినియోగం చేసుకోవద్దు. You want to include your Constituency అంతే కదా.

శ్రీ పి.కేశవ్: సార్ మా సబ్‌మిషన్ ఒక్కటే. సమస్యాత్మక ప్రాంతాల్లో డబ్బులు కేటాయించకుండా రాజకీయ పరమైన ఆలోచనలతో పెట్టి ఈరోజు మేము జిల్లాకు అత్యధికంగా నిధులు కేటాయించామని చెప్పడం సభను తప్పుదోవ పట్టించడం. ప్రజల అవసరాల మేరకు ఈ కేటాయింపుల్లో ఆ ప్రాంతాలకు నీటిని ఇస్తారా లేదా అని మంత్రి గారిని అడుగుతున్నాను.

శ్రీ పి.విశ్వరూపుః  అధ్యక్షా, నీలకంఠాపురం, శ్రీరాంరెడ్డి ప్రాజెక్టుల్లో ఉరవకొండ కూడా ఉంది. తప్పనిసరిగా ఉరవకొండకు కూడా మంచినీళ్లు ఇవ్వడం జరుగుతుంది.

శ్రీ పి.కేశవ్ ః  అదేమో పశ్చిమాన వెళుతుంది, మేమేమో తూర్పున ఉన్నాము.

శ్రీ పి.విశ్వరూపు ః  అధ్యక్షా, మిత్రులు కేశవ్ గారు రాజకీయ కారణాలు చెబుతున్నారు. రాజకీయ కారణాలు ఎక్కడా మేము మాట్లాడలేదు.

మిస్టర్ స్పీకర్ ః మీరు ఎవాయిడ్ చేయండి.

శ్రీ పి.విశ్వరూపుః అధ్యక్షా, రాజకీయ కారణాలు చూపిస్తే చంద్రబాబునాయుడు గారు అనంతపురానికి రెండు సార్లు జీఓ రిలీజ్ చేశారు. కానీ ఒక్క రూపాయి కూడా పని జరగలేదు. గౌరవ ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డి గారు గత 5 సంవత్సరాల్లో రు.1285 కోట్లు శాంక్షన్ చేశారు. ఇంకేమి కావాలి? నేను ఎక్కడా రాజకీయాలు మాట్లాడలేదు.

శ్రీ పి.కేశవ్ ః  స్పీకర్ సార్, చంద్రబాబునాయుడు గారు ఉరవకొండకు నీళ్లు ఇవ్వాలని పిఎబిఆర్ ప్రాజెక్టు నుంచి జీఓ రిలీజ్ చేస్తే గత అయిదేళ్ల కాలంలో నేను శాసనసభ్యుడిగా అడిగినా ఆ పథకానికి చేపట్టలేదు. మళ్లీ ఈరోజు చంద్రబాబునాయుడు గారు ఆ జీఓలను అమలు చేయలేదని చెబుతున్నారు.

ఉ. 9.20

మీరు ప్రిపేర్ అయి వచ్చి చెప్పండి సంతోషపడతాం కాని, ఇలాంటి మిస్‌లీడింగ్ ఇన్ఫర్మేషన్ చెప్పకండి. ఈ రోజు  తెలుగు దేశం పార్టీకి 14 నియోజక వర్గాలలో  ఆదరణ లభించిందనే ఉద్దేశ్యంతో ఉరవకొండకు నీటి సమస్య తీవ్రంగా ఉన్నా కూడా ప్రక్కన పెట్టడం చాలా బాధాకరం. ప్రజల అవసరాల మేరకు మీరు నీళ్లు ఇస్తారా లేదా అనే దానికి ప్రభుత్వాన్ని సమాధానం చెప్పమని అడుగుతున్నాను.

MR.SPEAKER : Raghuveera Reddy garu......... one minute. ఎందుకంటే ఇది మీ నియోజక వర్గానికి సంబంధించిన విషయం కనుక.

SRI N.RAGHUVEERA REDDY : Thanks to the Hon'ble Member Sir.  ఒక జిల్లాకు సంబంధించిన ప్రధానమైన విషయాన్ని గురించి  ఈ సభలో  లేవనెత్తారు.  మంత్రిగారు కూడా చాలా బాధ్యతగా జిల్లాలలో జరుగుతున్న విషయాలను గురించి చెప్పారు. ఉరవకొండలో కూడా కొంత ప్రాంతానికి, కొన్ని గ్రామాలకు నీళ్లు వెళుతున్నాయనే విషయాన్ని సభ్యులు చెప్పారు.

గౌ.ముఖ్యమంత్రి గత అయిదు సంవత్సరాలలో గ్రామాలకు గాని, మునిసిపాలిటీలకు గాని దాదాపు రూ.రెండు వేల కోట్లను యివ్వడం జరిగింది. దానితో పనులు బ్రహ్మాండంగా జరుగుతున్నాయి అన్నారు. ఈ

విధంగా ఏ ఒక్క చోటా జరగడం లేదు. I request my colleagues also ఆ పనులు జరిగేదగ్గర కొంత మానిటర్ చేసి వీలున్నంత త్వరలో దాహాన్ని తీర్చుకోమని కోరుతున్నాను.

MR. SPEAKER : Question No. 3(14) has been postponed at request of the Member.

## వరంగల్ జిల్లా, భూపాలపల్లి వద్ద సింగరేణి కాలరీస్‌చే భూ సేకరణ

ప్రశ్న నం . 4(162).

శ్రీ జి. వెంకట రమణారెడ్డి (భూపాలపల్లె)– గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా:

అ) వరంగల్లు జిల్లాలోని భూపాలపల్లిలో ఓపెన్‌కాస్ట్ మైనింగ్ కోసం సింగరేణి కాలరీలు సేకరించిన భూమి విస్తీర్ణం ఎంత;

ఆ) సింగరేణి కాలరీల యాజమాన్యం ఏదైనా నష్టపరిహారం చెల్లించిందా, అయితే అది ఎంత ధరను చెల్లించింది;

ఇ) నష్టపరిహారం చెల్లింపు పొందిన నిర్వాసితులు ఎంత మంది, ఇంకా చెల్లింపు పొందవలసిన మిగిలిన నిర్వాసితులు ఎంత మంది;

ఈ) దానిని ఎప్పటిలోగా పూర్తి చేయడమవుతుంది?

**ఆర్థిక మరియు శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి (ముఖ్యమంత్రిగారి తరఫున)(శ్రీ కె. రోశయ్య)**

అ) వరంగల్లు జిల్లాలోని భూపాలపల్లిలో తక్కువ లోతులో భూమి ఉపరితలం కిందనే బొగ్గు ఉండే గనులను త్రవ్వడం (ఓపెన్ కాస్ట్ మైనింగ్) కోసం సింగరేణి కాలరీలు సేకరించిన భూమి మొత్తం 903 ఎకరాల 25 ½ గుంటలు. ఇందులో ప్రయివేటు, ప్రభుత్వ అసైన్డ్ భూములు, గరిష్ట పరిమితి గల మిగులు భూములు చేరి వున్నాయి.

ఆ) అవునండీ. నష్టపరిహారం రూపంలో రూ. 9.44 కోట్ల మొత్తాన్ని చెల్లించడమయింది. నష్ట పరిహారం ధర ఎకరాకు రూ.2.14 లక్షల నుండి రూ.3.07 లక్షల వరకు ఉంది.

ఇ) ఈ ప్రాజెక్టులో నిర్వాసితులైటువంటి వ్యక్తులను ఎవరినీ తొలగించలేదు

ఈ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు

శ్రీ జి. వెంకట రమణా రెడ్డి:- అధ్యక్షా, భూపాలపల్లిలో ఓపెన్‌కాస్ట్ మైనింగ్ కొరకు భూసేకరణ జరిగింది. అందులో చాలా మంది అంటే, ఎవరైతే భూమి కోల్పోయారో వారికి నష్ట పరిహారం రాకపోవడానికి కారణం ఏమిటని సంబంధిత అధికారులను అడిగితే, వారు కొంత సాంకేతికంగా ఇబ్బందులు ఉండటం వల్ల మాత్రమే నష్ట పరిహారం రాలేదనే విషయాన్ని చెప్పడం జరిగింది. దాదాపు 477 ఎకరాల భూమికి ఇంకా నష్టపరిహారం రావలసి వున్నది. అది కొంత సీలింగ్ సర్‌ప్లస్ ల్యాండు కావచ్చు. అందులో ఇరవై, ముప్పై సంవత్సరాల నుండి వ్యవసాయం చేస్తూ జీవనాన్ని

కొనసాగిస్తున్నటువంటి వారు పూర్తిగా యస్.సి, యస్.టిలే వున్నారు. కాబట్టి అలాంటి భూమి కోల్పోయిన నిర్వాసితులందరికి కూడా నష్టపరిహారాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వాలి. ఇలాంటిదే నా నియోజక వర్గంలోని A.P.GENCO నిర్మాణం చేసే సందర్భంలో కూడా జరిగింది. అక్కడి భూమికి సంబంధించి పట్టాలు లేనటువంటి వారికి కూడా రాష్ట్ర ప్రభుత్వం నష్ట పరిహారం ఇవ్వడం జరిగింది. అదే పద్ధతిలో ఇక్కడ కూడా నష్ట పరిహారాన్ని ఇచ్చి అక్కడ ఉండే వారినందరినీ ఆదుకోవాలని మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

అదే విధంగా, చాలా మంది గౌడ సోదరులు వున్నారు. దాదాపు పన్నెండు వందల మంది చెట్ల నుండి కల్లు తీసి దాన్ని అమ్ముకుని జీవనం గడిపే వారున్నారు. వారికి ఈ రోజు ఉపాధి లేకుండా పోయింది. కాబట్టి వారి విషయంలో కూడా ప్రభుత్వం సానుకూలంగా స్పందించి, నష్ట పరిహారం రూపంలో గాని లేకపోతే వారి జీవనాన్ని కొనసాగించడానికి రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ఏదైనా మేలు జరిగేలా చేయాల్సిందిగా మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ కె. రోశయ్య:- అధ్యక్షా, దీంట్లో ఉన్న వివిధ క్యాటగిరీల గురించి వారికి కూడా తెలుసు. స్పెసిఫిక్‌గా ఎవరికైనా నష్ట పరిహారం రాలేదంటే తప్పనిసరిగా వాటిని చూచి తప్పు వుంటే సరిదిద్ది వారికి నష్టపరిహారం ఇచ్చే విధంగా చేస్తాం. ఇందులో కొందరికి పేమెంటు చేయడం జరిగింది. కొన్ని రకాలైన భూములకు నష్ట పరిహారం డిపాజిట్ చేయడం జరిగింది. అందువల్ల వెంకట రమణారెడ్డి గారు చెప్పింది ఏ క్యాటగిరీలో వుందో తెలియదు.

సింగరేణి కాలరీస్‌లో చాలా ఔదార్యంతో అక్కడ displaced persons లేకపోయినప్పటికి కూడా ఓపెన్ కాస్ట్ మైనింగ్ సందర్భంలో 21 మందికి అవుట్‌సోర్సింగ్ జాబులను ఇచ్చారు. For engaging their services for company works నలుగురికి జీప్స్ కాంట్రాక్టునివ్వడమే కాకుండా హెవీ మోటార్ వెహికిల్ డ్రైవింగ్ లైసెన్సు వున్న మరో అయిదుగురి పేర్లను తీసుకుని VOLVO BUS ట్రైనింగ్ కోసం బెంగుళూరు పంపిస్తున్నారు. The proposals are under examination. Some persons were offered the post of Private Security Guards but, they did not turn up. Few persons were offered outsourcing jobs in explanation department at Bhoopalapalli. After working for few days they remained absent. Women foç³k were offered training facilities in stitching etc., but they did not show interest. Few Toddy Tappers requested for engaging them in forest contract jobs. They were assured that their cases would be considered as and when such contract starts. Government has also offered Toddy Tappers training in IKB group. అంటే ఇది వెల్ఫేర్ మెజర్స్ క్రింద డిస్‌ప్లేస్‌మెంటు లేకపోయినప్పటికి కూడా, ఎవరైతే భూములు కోల్పోయిన కుటుంబాల వారు వున్నారో వారి పట్ల ఔదార్యంతో సింగరేణి కాలరీస్ తగు విధమైన చర్యలను తీసుకున్నది. కనుక వారు అడిగిన మాటకు మరలా సమాధానం చెబుతున్నాను, అలాంటి స్పెసిఫిక్ కేసులు ఏమైనా వుంటే మేం సింగరేణి కాలరీస్ వారికి రెఫర్ చేసి పంపిస్తాం.

MR.SPEAKER : Question No.5(122) Minister for Higher Education.....

## గల్ఫ్ బాధితులకు సహాయం

ప్రశ్న నం.5(122)

సర్వశ్రీ ఎ. మహేశ్వర్ రెడ్డి(నిర్మల్), ఇ.రవీందర్ రెడ్డి(ఎల్లారెడ్డి), టి. హరీష్‌రావు(సిద్ధిపేట), ఈటల రాజేందర్(హుజూరాబాద్), కె. ఈశ్వర్(ధర్మపురి), కె.విద్యాసాగర్‌రావు(కోరుట్ల), ఎన్.ఓడెలు(చెన్నూరు), కె. తారకరామారావు(సిరిసిల్ల), జి.అరవింద రెడ్డి(మంచిర్యాల) – గౌరవనీయులైన ఉన్నత విద్య, ప్రవాస భారతీయుల (`ఎన్ ఆర్ ఐ) వ్యవహారాల శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా:

అ) అప్పుల బాధ వల్ల ఆత్మహత్యలు చేసుకుంటున్న గల్ఫ్ బాధితులకు సహాయం చేయడానికి ప్రభుత్వం ఏదేని కార్యాచరణ ప్రణాళికను రూపొందించిందా;

ఆ) రాష్ట్రానికి చెందిన వారి మృతదేహాలను వెనక్కు తీసుకు రావడం కోసం చర్యలు తీసుకోవడానికి ఒక సమన్వయ సంఘాన్ని ఏర్పాటు చేసేటువంటి ప్రతిపాదన ఏదేని ప్రభుత్వం వద్ద వున్నదా;

ఇ) అయితే, ఆ వివరాలేమిటి?

**ఉన్నత విద్య, ప్రవాస భారతీయుల వ్యవహారాల శాఖ మంత్రి (శ్రీ డి.శ్రీధర్ బాబు)**

అ) అవునండీ

ఆ) లేదండీ

ఇ) i) జిల్లాలలో జాబ్ మేళాలను నిర్వహించడమయింది

ii) ఎక్స్‌గ్రేషియాను మంజూరు చేయడమయింది

iii)స్వయం ఉపాధికల్పన పథకాల క్రింద ఆర్థిక సహాయాన్ని సమకూర్చడమయింది.

శ్రీ ఎ. మహేశ్వర్ రెడ్డి :- అధ్యక్షా, ఈరోజు ముఖ్యంగా ఉత్తర తెలంగాణా నుండి వేలాది మంది నిరుద్యోగ యువకులు గల్ఫ్ దేశాలకు వలస వెళుతున్నారు. దాంట్లో డెబ్బై శాతం మంది పైననే పేద బడుగు బలహీన వర్గాల ప్రజలు పొట్ట చేత పట్టుకుని ఉపాధి కొరకు, వారు డబ్బు సంపాదిద్దామని అప్పు చేసి విదేశాలకు వలస వెళ్లారు. ఆ విధంగా వెళ్లిన వారు అక్కడ పడే కష్టాలు వర్ణణాతీతం . గల్ఫ్ దేశాలకు వలస వెళ్లిన వారిలో ముఖ్యంగా నిజామాబాద్ జిల్లా నుండి 1,50,000 మంది, కరీంనగర్ జిల్లా నుండి 2,50,000 మంది, ఆదిలాబాద్ జిల్లా నుండి నలభై వేల మంది గల్ఫ్ దేశాలకు వెళ్లి అక్కడ ఈరోజు కష్టాలు పడుతున్నారు.

మంత్రి వర్యులు గల్ఫ్ బాధితులకు మేము ఉపాధి మేళా నిర్వహించి ఉపాధి కల్పించామని చెబుతున్నారు. 2,50,000 మందికి ఉపాధి మేళా పెడితే కేవలం 1553 మందికి మాత్రమే ఉపాధి కల్పించగలిగారు. లక్షలాది మంది ఈరోజు అప్పులు తీర్చలేక ఆత్మహత్యలు చేసుకుంటున్న పరిస్థితులున్నాయి. ఇతర దేశాలలో ఆత్మహత్యలు చేసుకున్న వారి మృత దేహాలు కొన్ని నెలలు గడచినా కూడా మన దేశానికి చేరని పరిస్థితులున్నాయి.

నిర్మల్ నియోజక వర్గానికి చెందిన ఒక వ్యక్తి మృతదేహం గత రెండు సంవత్సరాల నుంచి కూడా అక్కడి నుంచి యిక్కడకు రాలేదు. మరో రెండు మృత దేహాలు ఆ వ్యక్తులు చనిపోయిన ఎనిమిది నెలల తర్వాత మొన్ననే మన దేశానికి తిరిగి చేరడం జరిగింది. ఇటువంటి సంఘటనలు జరిగిన సంబంధిత కుటుంబాలలో వారి పరిస్థితి చాలా దయనీయంగా వుంది. సంబంధిత మృత దేహాలకు అంత్యక్రియలు జరిగే వరకు ఆ గ్రామంలో వారిని ఏ శుభ కార్యానికి గాని, ఎక్కడికి గాని ఎవరూ రానీయరు. పిలవరు. అంత్యక్రియలు జరిగే వరకు సంబంధిత కుటుంబాల వారిని పిలిచే పరిస్థితి వుండదు. సంవత్సరాల తరబడి మృత దేహాలు తిరిగి మన దేశానికి రాని పక్షంలో ప్రభుత్వం ఆ విషయమై ఏ విధమైన చర్యలు తీసుకుందనేది తెలియని పరిస్థితి నేడు వుంది.

అంతే కాకుండా మనం ఈ రోజు వారికి ఉపాధి కల్పించాల్సిరావడంతో మనం గల్ఫ్ మేళా అని పెట్టడం జరిగింది. గల్ఫ్ మేళాలో కనీసం 2,50,000 మందిలో కేవలం 1500 మందికి కూడా మనం ఉపాధి కల్పించలేని పరిస్థితి వుంటే మరి మిగిలిన వారి పరిస్థితి ఏమిటో మనం ఒకసారి ఆలోచించాల్సిన అవసరం వున్నది.
ఉ.9.30

అంతేకాదు అధ్యక్షా, ఏజెంట్ల ద్వారా మోసపోతున్నటువంటి ప్రజానీకం కూడా ఉన్నారు, ఈరోజు వారికి ప్రాపర్ వీసా కూడా లేక వారు ఇక్కడ అప్పు చేసి విదేశాలకు వెళ్లిన వారు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు దొరకక తిరుగుముఖం పడుతున్నారు. ఈ విధంగా వెళ్లిన వారిలో దాదాపు డెభై వేల మంది ఈమధ్యనే తిరిగి స్వదేశానికి వచ్చారు. దాదాపుగా వారు కూడా చేసిన అప్పు తీర్చలేని పరిస్థితిలోనే వున్నారు.

మిస్టర్ స్పీకర్: క్వశ్చన్‌కు కన్‌ఫైన్ కండి. మినిస్టర్ గారి నుండి మీకు ఏ ఆన్సర్ కావాలో దానిని అడగండి.

శ్రీ ఎ.మహేశ్వర్ రెడ్డి: అధ్యక్షా, మన దగ్గర ఏమైనా, వారు చెప్పినటువంటి గల్ఫ్ ఉద్యోగ మేళా ద్వారా మన రాష్ట్ర ప్రభుత్వం ఏమైనా చర్యలు తీసుకుంటుందా అని నేను మీ ద్వారా గౌరవ మంత్రి గారిని అడుగుతున్నాను.

మిస్టర్ స్పీకర్: ఇప్పుడు మీరు మొదటగా గల్ఫ్ ఉద్యోగ మేళా చెప్పారు, రెండవది డెడ్ బాడీస్ గురించి చెప్పారు, మూడవది ఏదైనా ఒకదాన్ని గురించి చెప్పేయండి. దానిపైన మంత్రిగారు సమాధానం చెబుతారు.

శ్రీ ఎ. మహేశ్వర్ రెడ్డి: ఎన్యూమరేషన్ విషయమై, గల్ఫ్‌లో భారత దేశంలోని మన రాష్ట్రం నుండి ఎంత మంది యన్.ఆర్.ఐ.లు వున్నారు. అలాంటి వారి విషయంలో ఏమైనా ఎన్యూమరేషన్ జరిగిందా? మొత్తం ఎంతమంది మన రాష్ట్రంలో గల్ఫ్ బాధితులు వున్నారో తెలియజేయాల్సిన అవసరం వుంది. మన దేశంలోని కేరళ రాష్ట్రంలో చూసినట్లైతే అధ్యక్షా, కేరళ ప్రభుత్వం 2009-10వ సంవత్సరానికి గానూ బడ్జెట్‌లో రూ.10.00 కోట్లు కేటాయించడం జరిగింది. అదే విధంగా మన రాష్ట్రంలో ప్రత్యేకంగా ఆ కార్యక్రమానికి గానూ బడ్జెట్‌లో ఏమైనా నిధులు కేటాయించే ఆలోచన మన రాష్ట్ర ప్రభుత్వం చేస్తోందా అని నేను మీ ద్వారా గౌరవ మంత్రి గారిని సభకు తెలియజేయవలసిందిగా కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్: టి.ఆర్.యస్. నుంచి ఒక సభ్యుడు మాట్లాడండి. ఎందుకంటే చాలా మంది ఇందులో వున్నారు. రవీందర్ రెడ్డి గారు మాట్లాడండి. ఒక్క నిమిషం రవీందర్ రెడ్డిగారు, చెప్పండి మహేశ్వర్ రెడ్డి గారు?

శ్రీ ఎ. మహేశ్వర్ రెడ్డి: అధ్యక్షా, ఇక్కడ మన రాష్ట్ర ప్రభుత్వం గల్ఫ్ బాధితుల విషయంలో వారికి ఏమైనా పునరావాస సౌకర్యం కల్పిస్తుందా అనేది మొదటి ప్రశ్న, రెండవ ప్రశ్న ఏమిటంటే..............

మిస్టర్ స్పీకర్: మీరు ఇదివరకే అడిగేశారు కదా, మీరు అడిగిన అన్నింటికి మినిస్టర్ గారిని ఆన్సర్ ఇవ్వ మంటాను. కూర్చొండి. One Member from T.R.S., రవీందర్ రెడ్డి గారు మీరు మాట్లాడండి.

శ్రీ ఇ. రవీందర్ రెడ్డి: అధ్యక్షా, మీద్వారా నేను గౌరవ మంత్రివర్యులను కోరేదేమిటంటే, ఇంతకు ముందు గౌరవ మంత్రి గారు వారి సమాధానంలో, ఎక్స్‌గ్రేషియాను ప్రభుత్వం మంజూరు చేసిందని చెప్పారు. మాకు తెలిసినంతవరకు రాష్ట్రంలో ఎక్కడ కూడా ప్రభుత్వం ఎక్స్‌గ్రేషియా చెల్లించిన దాఖలాలు లేవు. గౌరవ మంత్రి గారు సభను తప్పుదోవ పట్టించేందుకే చెబుతున్నారు. మంత్రి గారు జాబ్ మేళాలు పెట్టినట్టు చెప్పారు. అధ్యక్షా, జాబ్ మేళాలు ప్రభుత్వం ఎన్నింటిని నిర్వహించి, ఎంత మందికి ఉద్యోగావకాశాలు కల్పించారో దయచేసి క్లియర్‌గా సమాధానాన్ని తెలియజేయాల్సిందిగా నేను మీ ద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను. మా జిల్లా అయిన నిజామాబాద్ జిల్లాలోని కామారెడ్డి నుండి వేలాది, లక్షలాది మంది జాబ్ మేళాకు వచ్చారు, వచ్చిన వారిలో ఎంత మందికి ఉద్యోగాలు ఇచ్చారు? నాకు తెలిసినంతవరకు ఎవరికీ ఉద్యోగాలు ఇచ్చిన దాఖలాలు లేవు అధ్యక్షా. గౌరవ ముఖ్యమంత్రి గారు కూడా ఎక్స్‌గ్రేషియా మంజూరు చేసినట్టు తెలియజేశారు. ఎంత మందికి ఇచ్చారో ముఖ్యమంత్రి గారే చెప్పాలి. గౌరవ ముఖ్యమంత్రి గారు చెప్పినట్టుగా, రాష్ట్రంలో కడప జిల్లాలోని చిన్న కొండ పల్లి గ్రామస్థుడైన సురేష్ అనే వ్యక్తిని గల్ఫ్‌లో క్రికెట్ జరుగుతుండగా చూస్తుండగా, సమీల్ అనే కేరళ రాష్ట్రానికి చెందిన వ్యక్తి చంపేశాడు.

మిస్టర్ స్పీకర్: రవీందర్ రెడ్డి గారు, మీకు ఏ ఆన్సర్ కావాలో అడగండి. What is your Question? దాన్ని అడగండి మీరు.

శ్రీ ఇ. రవీందర్ రెడ్డి: అధ్యక్షా, జరిగిన సంఘటనను గురించి చెబుతున్నాను. కడప జిల్లా వాస్తవ్యుడికి ఎక్స్‌గ్రేషియా ప్రభుత్వం మంజూరు చేసింది. ఇక్కడ మా ప్రాంత బాధితులకు ఎక్స్‌గ్రేషియా ఎందుకు ఇవ్వడం లేదనే విషయానికి ఉదాహరణను నేను గౌరవ మంత్రి గారి దృష్టికి తీసుకువస్తున్నాను. వారి నుండి నేను సమాధానాన్ని మీ ద్వారా ఆశిస్తున్నాను. కడప జిల్లా, చిన్న కొండ పల్లి గ్రామ వాస్తవ్యుడైన శ్రీ సురేష్ అనే వ్యక్తిని కేరళ రాష్ట్రానికి చెందిన సమీల్ అనే వ్యక్తి చంపేశాడు. అయితే సమీల్‌కు మరణ శిక్ష విధించారు. సురేష్ కుటుంబ సభ్యులు పదహేను లక్షల రూపాయల ఎక్స్‌గ్రేషియాను డిమాండ్ చేశారు.

MR.SPEAKER : Please Ravinder Reddy garu, What is your Question here?

శ్రీ ఇ. రవీందర్ రెడ్డి: సార్, ఎక్స్‌గ్రేషియాను మంజూరు చేసినట్టు ప్రభుత్వం ప్రకటించింది. తెలంగాణా ప్రాంతంలోని బాధితుల్లో ఏ ఒక్కరికి కూడా ఎక్స్‌గ్రేషియా మంజూరు చేసిన దాఖలాలు లేవు అని చెప్పి సభకు

మీద్వారా నేను తెలియజేస్తున్నాను. అధ్యక్షా, నేను మీకు మనవి చేసేదేమిటంటే, ఈ అంశం రాష్ట్రంలోని చాలా లక్షలాది మందికి సంబంధించినది కావున, తమరు దయచేసి ఈ అంశాన్ని షార్ట్ డిస్కషన్ క్రింద కన్వర్ట్ చేసి చర్చకు పెట్టినట్లైతే బాగుంటుందనేది నా అభిప్రాయం. ఎందుకంటే ఈ అంశం ఒక సమాధానంతో ముగిసి పోయేది కాదు. లక్షలాది మంది తెలంగాణా ప్రాంత ప్రజలు గల్ఫ్ దేశాలకు ఉపాధి కొరకు వెళ్లి, అక్కడ చనిపో తున్నారు. అలాంటి వారికి ఎక్స్‌గ్రేషియా ప్రభుత్వం మంజూరు చేసిన దాఖలాలు లేవని ఖచ్చితంగా నేను చెబుతు న్నాను. గతంలో ప్రభుత్వం తరుపున మాజీ మంత్రి వర్యులైన శ్రీ షబ్బీర్ ఆలీ గారు బాధితులకు అయ్యే టిక్కెట్టు ఖర్చును ప్రభుత్వమే భరించి వాళ్లను రాష్ట్రానికి తీసుకువస్తామని చెప్పారు. వారు చెప్పినట్టుగా, ఎంతమందిని రాష్ట్రానికి ప్రభుత్వం తీసుకువచ్చింది. ఆ విషయంలో ప్రభుత్వ తీసుకున్నటువంటి చర్యలను తెలియజేయా ల్సిందిగా నేను మీద్వారా గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్: ఈశ్వర్ గారు, మీ పేరు వుంది కాబట్టి మీరు మాట్లాడండి. ఎవరైతే క్వశ్చన్ అడిగారో వారికే అవకాశం ఇస్తాను.

శ్రీ కె. ఈశ్వర్: అధ్యక్షా, గల్ఫ్ బాధితులకు సంబంధించినటువంటి విషయంపైన గత శాసన సభా సమా వేశాల్లో కూడా చర్చించుకోవడం జరిగింది. దురదృష్టం ఏమిటంటే, గల్ఫ్ బాధితులకు సంబంధించినటువంటి ఇష్యూ ఏమైతే వుందో, తెలంగాణ ప్రాంతంలోని దాదాపు ఆరు జిల్లాల నుండి గల్ఫ్ దేశాలకు ఉపాధి కోసం లక్ష లాది మంది ప్రజలు వలస వెళ్లడం జరిగింది.

మిస్టర్ స్పీకర్: డైరెక్టుగా మీకు ఏమి ఆన్సర్ కావాలో క్వశ్చన్ అడగండి.

శ్రీ కె. ఈశ్వర్: అధ్యక్షా, డైరెక్టుగా రెండు, మూడు క్వశ్చన్స్ అడుగుతాను. గల్ఫ్‌లో వివిధ కారణాల వల్ల, బ్రతుకుదెరువు కోసమై వెళ్లినటువంటి ప్రజానీకం, అనేక ఇబ్బందులు పడి, ఒక్కొక్క దేశంలో దాదాపు వేలాది మంది తిరిగి రాష్ట్రానికి రాలేక అక్కడే జైళ్లలో మ్రగ్గుతున్న విషయం ప్రభుత్వ దృష్టిలో వుంది. అప్పటి నుండి ఇప్పటి వరకు ఒక్క దుబాయ్ దేశంలోనే మూడు వేల మంది వున్నారు. అలాగే కువైట్‌లో పదహేను వందల మంది వున్నారు, బెహ్రాన్‌లో ఐదు వందల మంది వున్నారు. అదే విధంగా మస్కట్‌లో పదహేను వందల మంది వున్నారు. వీళ్లంతా, మోసపోయి, అక్కడికి విజిటింగ్ వీసాపై రాష్ట్రం నుండి వెళ్లి, అక్కడ ఉద్యోగ, ఉపాధి అవకాశాలు దొరకక, మళ్లీ వాళ్లు తిరిగి రాష్ట్రానికి రావడానికి వారికి ఏ రకమైనటువంటి సౌకర్యం లేక వాళ్లు అక్కడ జైళ్లలో మ్రగ్గుతున్నారు. దీనిపైన ప్రభుత్వం గతంలో అనేకసార్లు చెప్పినప్పటికీ కూడా, ఏ రకమైనటు వంటి చర్యలు ప్రభుత్వం ప్రస్తుతం తీసుకుంటున్నదో తెలియజేయవలసిందిగా నేను మీద్వారా ప్రభుత్వాన్ని కోరు తున్నాను.

మిస్టర్ స్పీకర్: క్వశ్చన్‌లో ఏ అంశానికి సంబంధించి మీకు ఆన్సర్ కావాలో చెప్పండి.

శ్రీ కె. ఈశ్వర్: అధ్యక్షా, ప్రభుత్వం ఏ రకమైనటువంటి చర్యలు వారి కోసం చేపడుతుందనేది ఒకటి, రెండవ అంశం ఏమిటంటే, గౌరవ మంత్రి గారి సమాధానంలో బాధితులకు ఎక్స్‌గ్రేషియా మంజూరు చేసిన ట్టుగా చెబుతున్నారు. ఎక్స్‌గ్రేషియాకు సంబంధించి ప్రభుత్వం ఒక జి.వో.ను, జి.వో.యం.యస్. నెంబర్: 266ను 2008వ సంవత్సరంలో విడుదల చేసింది. ఆ జి.వో. ప్రకారం 29 మందికి ఒక్కొక్కరికి లక్ష రూపాయల

చొప్పున ఎక్స్‌గ్రేషియా ప్రభుత్వం ఇస్తుందని చెప్పడం జరిగింది. నేను పర్సనల్‌గా, ఈ గల్ఫ్ బాధితులకు సంబంధించినటువంటి ఒక స్వచ్ఛంద సంస్థ ద్వారా విచారిస్తే, ఇంతవరకు ఏ ఒక్కరికి కూడా ప్రభుత్వం ఎక్స్‌గ్రేషియా చెల్లించినట్టు తేలలేదు. లక్ష రూపాయలు ఏ ఒక్క కుటుంబానికి కూడా అందలేదని నేను మీద్వారా ప్రభుత్వం దృష్టికి తెస్తున్నాను. దీన్ని ప్రభుత్వం తప్పకుండా రీ కరెక్టు చేసుకోవాల్సిన అవసరం వుంది. అంతే కాకుండా, జి.వో.లో చెప్పినట్టుగా, 29 మందే కాదు అధ్యక్షా, రాష్ట్రానికి సంబంధించి కొన్ని వేల మంది గల్ఫ్ బాధితులు, అక్కడ ప్రాణాలు కోల్పోయినటువంటి వారు, విధిలేక తిరిగి అక్కడి నుండి రాష్ట్రానికి వచ్చినటువంటి వారు, గల్ఫ్ దేశానికి వెళ్లేటప్పుడు ఇక్కడ పెద్ద మొత్తంలో లక్షల రూపాయలు అప్పులు చేసి, ఆ అప్పులు తీర్చలేనటువంటి బాధితులు వున్నారు. ఈ విషయంలో ఒక దీనమైనటువంటి సంఘటన రాష్ట్రంలోని కరీంనగర్ జిల్లాలో జరిగింది. వివరాల్లోకి వెళితే, కరీంనగర్ జిల్లాకు సంబంధించి, కరీంనగర్ జిల్లాలోని సుద్ధపల్లి గ్రామంలో ఒకే చెట్టుకు తొమ్మి ది మంది ఒకే కుటుంబానికి చెందిన వాళ్లు ఉరివేసుకున్నటువంటి దయనీయమైన సంఘటన అధ్యక్షా ఇది. కాబట్టి ప్రభుత్వం దీనిపైన రియాక్ట్ కావలసినటువంటి పరిస్థితి వుంది. చివరగా ఇంకో విషయం ఏమిటంటే, ఈ గల్ఫ్ బాధితులకు సంబంధించి, ఎవరైతే ఫోకస్ ఇస్తున్నారో, ఆథరైజ్డ్ ఏజెంట్స్ హైదరాబాద్ నగరంలో కేవలం 89 మంది ఆథరైజ్డ్ ఏజెంట్స్ వుంటే, బోగస్ ఏజెంట్స్ దాదాపు ఒక వెయ్యి మంది వున్నారు అధ్యక్షా. బోగస్ ఏజెంట్స్ ఎవరైతే వున్నారో, వారు బహిరంగంగా, పత్రికల్లో వివిధ రకాలైనటువంటి ప్రకటనలు ఇస్తూ, వారు ఇంటర్వ్యూలు నిర్వహించి గల్ఫ్ దేశాలకు పంపుతున్నారు. ఒక్కటే విషయం సార్, మన దేశం నిషేధం విధించిన ఇరాక్ దేశం విషయానికి వస్తే, ఇప్పటికి కూడా వేల సంఖ్యలో అక్కడ బాధితులున్నారు. మన దేశం నుండి ఎవరైతే సి.సి.యస్. అధికారులున్నారో, వారికి ఎవరైనా ఫిర్యాదు చేస్తే, ఈ విషయాన్ని మీరు ఎందుకు పట్టించుకోరని అడిగితే, తిరిగి వారిని థ్రెట్ చేస్తున్నారు, వారిపై తిరిగి తప్పుడు కేసులు పెట్టే ప్రయత్నాలు చేస్తున్నారని నేను మీద్వా రా ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తున్నాను.

మిస్టర్ స్పీకర్: ఎల్. రమణ గారు, మాట్లాడండి.

శ్రీ ఎల్. రమణ(జగిత్యాల): అధ్యక్షా, దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నుదన్నుగా వున్నటువంటి కార్మికుల జీవితాలు మాత్రం చాలా దుర్భరంగా తయారైనాయి. ముఖ్యంగా, ప్రధానంగా గల్ఫ్ దేశంలోని జిద్దా పట్టణంలో రాష్ట్రానికి చెందిన ప్రజానీకం రెండు వేల మంది కార్మికులు, రోడ్ల ప్రక్కన, ఫుట్‌పాత్‌లపైన, వంతెనల క్రింద నివసిస్తున్నారు.

మిస్టర్ స్పీకర్: మీ ప్రశ్నకు మంత్రి గారి నుండి ఏమి సమాధానం కావాలో చెప్పండి.

శ్రీ ఎల్.రమణ: అటువంటి గల్ఫ్ బాధితులను తిరిగి రాష్ట్రానికి తీసుకు వచ్చేందుకు ప్రభుత్వం చొరవ చూపాలనేటటువంటిది ప్రధానమైన ప్రశ్న, కార్యక్రమం. రెండవది ఏమిటంటే, గౌరవ ముఖ్యమంత్రి గారు గతంలో ఆరోగ్య శ్రీ పథకాన్ని, అలాగే ఆపద్బంధు పథకాన్ని కూడా బాధితులకు వర్తింపజేస్తామని చెప్పడం జరిగింది. అయితే, ఇంతవరకు దానికి సంబంధించి ప్రభుత్వం నుండి జి.వో.లు వెలువడలేదు. ఏదైతే, ఆత్మహత్య చేసుకున్నటువంటి కుటుంబానికి లక్షా యాభై వేల రూపాయల ఎక్స్‌గ్రేషియా మంజూరు చేస్తామని చెప్పారో, ప్రతి బాధిత కుటుంబానికి ప్రభుత్వం త్వరగా వర్తింపజేయాలనేదే నా విజ్ఞప్తి. మహబూబ్‌నగర్ జిల్లాలోని మక్తల్ నియోజకవర్గానికి చెందిన నార్వ మండలంలోని చిత్తనూరు గ్రామంలో దాదాపు 23 మంది వ్యవసాయ కార్మికులు గల్ఫ్ దేశాలకు ఉపాధి కోసం వెళ్లితే, అక్కడ వారి పాస్‌పోర్ట్లు తీసుకుని తిరిగి వారికి వాపస్ ఇవ్వలేదు. వెళ్లిన

వారు తిరిగి వచ్చేందుకు ప్రయత్నిస్తుంటే అక్కడ ఇబ్బందులు ఎదురౌతున్నాయి. ఇక్కడ వారికి సంబంధించిన కుటుంబ సభ్యులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. అది అక్కడ ఎదురౌతున్నటువంటి ప్రధాన సమస్య. అదే విధంగా అక్కడ జరుగుతున్నటువంటి హత్యల పైన గానీ, లైంగిక పరమైనటువంటి దుర్మార్గంపైన గానీ భారత ప్రభుత్వం ఏ విధమైన చర్యలు తీసుకోవడం లేదు కనుక, జరిగేటటువంటి పరిణామాలపైన రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా శ్రద్ధ కనబరచాలని నేను మీద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తున్నాను.

మిస్టర్ స్పీకర్: మినిస్టర్ గారు, స్పెసిఫిక్‌గా ఆన్సర్స్ ఇవ్వండి.

శ్రీ డి. శ్రీధర్‌బాబు: అధ్యక్షా, గౌరవ సభ్యులు, శ్రీ ఎ. మహేశ్వర్ రెడ్డి గారు, అదే విధంగా గౌరవ సభ్యులు, శ్రీ ఇ. రవీందర్ రెడ్డి గారు, శ్రీ కె. ఈశ్వర్ గారు, శ్రీ ఎల్. రమణ గారు ఈరోజు గల్ఫ్ ప్రాంతంలో ప్రత్యేకించి అక్కడ మన రాష్ట్రానికి చెందినటువంటి కార్మికులు పడుతున్న ఇక్కట్లు గురించి, కష్టాల గురించి వారి కున్న సమాచారం మేరకు ప్రభుత్వానికి తెలియజేయడం జరిగింది. ఈరోజు రాష్ట్ర ప్రభుత్వం, గౌరవ ముఖ్య మంత్రి గారి చొరవతో గల్ఫ్ ప్రాంతంలో వుంటున్నటువంటి అనేక మంది కార్మికుల విషయంలో వారు పడుతు న్న అనేక సమస్యల విషయంలో, అనేక సందర్భాలో, ప్రభుత్వం ఒక అడుగు ముందుకేసి, చాలా ప్రోయాక్టివ్‌గా (pro-active) పనిచేస్తోంది.

ఉ.9.40

ఇప్పటివరకు కూడా స్పెసిఫిక్‌గా యాక్షన్ ప్లాన్ లేకపోయినప్పటికి 3 సంవత్సరాల క్రితం ఇల్లీగల్ ఇమిగ్రెంట్స్ గురించి ప్రస్తావన వచ్చినప్పుడు ముఖ్యమంత్రిగారు ప్రత్యేకంగా ఈ రోజు ఎక్స్‌ప్యాట్రేట్ గురించి ప్రో యాక్టివిగా పనిచేస్తున్న కేరళ, పంజాబ్, గుజరాత్ రాష్ట్రాలలో చేపట్టని ఒక కార్యక్రమాన్ని ప్రత్యేకించి మీరు చెప్పిన పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని ఆత్మహత్యలకు,ఇబ్బందులకు గురౌతున్న గల్ఫ్ దేశాలలో వున్న 1241 మంది ఇల్లీగల్ ఇమిగ్రెంట్స్‌ని ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించిన వారిని మన రాష్ట్రానికి తీసుకొచ్చే కార్యక్రమంలో భాగంగా వారి అందరిని మన రాష్ట్రానికి తీసుకురావడం జరిగింది. మీరు చెబుతున్నట్టు ప్రభుత్వానికి ఆవేదన, బాధ వున్నది. గల్ఫ్ ప్రాంతాలలో అనేక మంది కార్మికుల విషయంలో ప్రభుత్వం ఏమి చేస్తావున్నది, ఏమి చేయబోతున్నది చెబుతాను. 1241 మంది కార్మికుల విషయంలో ప్రత్యేక చొరవ చూపెట్టి ఈ నాడు ప్రభుత్వ పరంగా వారి అందరిని కూడా తీసుకురావడం జరిగింది. ఈ దేశానికి సంబంధించి దౌత్యపరమైన ఇబ్బందులు వచ్చినా ముఖ్యామంత్రిగారు చొరవ చూపెట్టి ఆ ఇబ్బందులను కూడా అధిగమించి వారి అందరిని కూడా ఇక్కడకు తీసుకురావడం జరిగింది. We have to appreciate it. ఇంకా ఏదైనా కార్యక్రమాలు తీసుకొని ముందుకు వెళ్లమని సలహాలు, సూచనలు ఇవ్వండి. గౌరవ సభ్యులు డెడ్ బాడీస్ విషయంలో ప్రస్తావన చేయడం జరిగింది. డెడ్ బాడీస్ విషయంలో మాకు సమాచారం అందగానే ఆ సమాచారాన్ని పట్టుకొని దౌత్యపరమైన సంబంధాలను ఉపయోగించుకొని, రాష్ట్ర ప్రభుత్వం ఒక పక్షాన, కేంద్రంలో వున్న కార్యాలయాన్ని సంప్రదించడం జరుగుతోంది. రెండవది నేరుగా మన ఇండియన్ మిషన్సు కూడా కరస్పాండెన్స్ పంపించి ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించిన ఫలానా వ్యక్తి అక్కడ ఇబ్బంది పడుతున్నారు. వెంటనే చర్యలు తీసుకోమని మేము వారికి అనేక మార్లు తెలియచేయడం జరిగింది. డెడ్ బాడీస్ విషయంలో ఆలశ్యం జరుగుతున్న మా ట వాస్తవం . ఆ దేశానికి సంబంధించిన రూల్సు, రెగ్యులేషన్సు, ప్రొవిజన్సు పరంగా, ఫస్టు పోలీసు కంప్లైంటు జరగాలి, పోస్టు మార్టం జరగాలి, తరువాత డెడ్ బాడీస్ వచ్చిన తరువాత రెండు రోజుల్లోనే నేరుగా ఇండియన్ మిషన్ సహకారం చేస్తావుంది అదే విధంగా అక్కడ వున్న ఎన్‌జిఒలు డెడ్ బాడీస్ ట్రాన్సుపోర్టు చేసే ప్రక్రియకి పూర్తి

స్థాయిలో సహకారం ఇస్తావుంది. ఇక్కడకు వచ్చిన తరువాత ఇంటర్‌నేషనల్ ఎయిర్‌పోర్టు నుంచి వారి వారి గ్రామాలకు డెడ్ బాడీస్ తీసుకొనివేళ్లే సౌకర్యం ఈ రాష్ట్ర ప్రభుత్వం కల్పించడం జరిగింది. డెడ్ బాడీస్ విషయంలో రాబోయే కార్యాచరణ ఏమిటని నేను ఆఖరున చెబుతాను. ఈ నాడు రాష్ట్ర ప్రభుత్వం గల్ఫ్ విక్టిమ్స్ విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహిస్తావుంది. ఉపాది మేళా విషయంలో చాలామందికి డౌట్సు ఏర్పడ్డాయి . ఈనాడు లేబర్ డిపార్టుమెంటు ద్వారా ఉపాధి కల్పించాలనే కార్యక్రమాన్ని ఒక పక్షాన చేపడుతావున్నాము. రెండవ పక్షాన ప్రతి జిల్లాలో జాబ్ మేళాలు నిర్వహించడం జరుగుతోంది. జాబ్ మేళాలో సంబంధిత శాసన సభ్యులు, అప్పుడున్న మంత్రివర్యులు పాల్గొనడం జరిగింది. అనేకమందికి వీలున్నంతవరకు ఉపాధి కల్పించే ప్రయత్నం చేశాము. గల్ఫ్ ప్రాంతాల నుంచి వచ్చిన వారు మాకు ఉపాది సరిపోదు అని మేము ఇచ్చిన ఆపాయింటుమెంటు కూడా తీసుకోకుండా వుండిపోయిన మాట వాస్తవం . వారికి పునరావాసం కల్పించే కార్యక్రమంలో ఇంకా ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నాము. ఎక్స్‌గ్రేషియా విషయంలో ఇంతకుముందు రవీంద్రరెడ్డిగారు, ఈశ్వర్ గారు మాట్లాడారు. 29 మందికి లక్ష రూపాయలు చొప్పున ఎక్స్‌గ్రేషియా ముఖ్యమంత్రిగారు ప్రకటించడం జరిగింది. ల క్ష రూపాయలు అందరికి కూడా ఇవ్వడం జరిగింది.

మిస్టర్ స్పీకర్: ఇప్పుడు జి.ఒ. ఇచ్చారు, డబ్బు రీచ్ అయినదా లేదా? రీచ్ కాకుంటే జి.ఒ. ప్రకారం డబ్బు ఇచ్చేటట్లు చూడండి.

శ్రీ డి. శ్రీధర్ బాబు: అధ్యక్షా, మేము 29 మందికి ప్రత్యేక మైన జి.ఓ. ద్వారా లక్ష రూపాయలు ఎక్స్‌గ్రేషియా 29 మందికి ఇవ్వడం జరిగింది. మాకు జిల్లా కలక్టరు ద్వారా పూర్తి స్థాయిలో సమాధానం వున్నది. 29 మందికి ఇవ్వడం జరిగింది. ఇంకా ఏదైనా రాలేదని సమాచారం అందచేస్తే వారికి...........................

మిస్టర్ స్పీకర్: మీరు ఒక పనిచేయండి, తీసుకోని వాళ్లకి కమ్యునికేట్ చేయండి.

శ్రీ డి. శ్రీధర్ బాబు: అధ్యక్షా, తప్పకుండా

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్: 9.30 గంటల తరువాత సింగిల్ సప్లమెంటరీ, అయినా ఇది ఇంపార్టెంటు సబ్జెక్టు కాబట్టి కొంచెము ఎక్స్‌టెండ్ చేయడం జరిగింది.

శ్రీ ఈటల రాజేందర్:అధ్యక్షా, చాలా ఇంపార్టెంటు సబ్జెక్టు ఎందుకంటే చాలామంది చనిపోవడం జరిగింది, కొన్ని వేల మంది జైల్లల్లో మగ్గుతున్నారు.

మిస్టర్ స్పీకర్: మీ పార్టీ తరుపున 344, కాని కాల్ ఎటెన్షన్ కాని ఇవ్వండి, We will have a discussion on it.

శ్రీ నారా చంద్రబాబునాయుడు: అధ్యక్షా, మంత్రిగారు చెప్పింది కాని హౌస్‌లోచూసినా ఆందోళన ఎక్కువగా వుంది. గల్ఫ్ కంట్రీస్‌లో మన వాళ్లు చాలా బాధపడుతున్నారు. వాళ్లను బాగా ఎక్స్‌ప్లాయిట్ చేస్తున్నారు. వీసా ఇచ్చినప్పటి నుంచి అవకతవకలు జరుగుతున్నాయి. కొంతమంది బ్రోకర్సు బాగా

మిస్‌యూజ్ చేస్తున్నారు. మీరు జాబ్‌మేళాలు పెట్టామన్నారు, ఇవి అన్ని చెప్పారు. చనిపోయిన వాళ్ల ఎక్కువ మంది అయితే 29 మందికే డబ్బులు ఇచ్చామని మీరు చెప్పారు. చాలా అనుమానాలు వున్నాయి.

మిస్టర్ స్పీకర్: లీడర్ ఆఫ్ ద ఆపోజిషన్ గారికి నా రిక్వెస్టు ఏమంటే ఎక్కువ టైమ్ కావాలని చెప్పారు. మీరు 344 నోటీస్ ఇవ్వండి. I will include it in the Agenda.

శ్రీ నారా చంద్రబాబునాయుడు: అధ్యక్షా, అర్ధగంట చర్చకు అవకాశం ఇవ్వండి.

MR. SPEAKER : Yes. We will do it. Yes. Question no. 6(449)

## సత్తుపల్లి నియోజక వర్గంలో వ్యక్తిగత మరుగుదొడ్ల మంజూరు

ప్రశ్ననెం.6(449)

శ్రీ ఎస్. వెంకట వీరయ్య (సత్తుపల్లి) – గౌరవనీయులైన గ్రామీణ నీటి సరఫరా శా ఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) సత్తుపల్లి నియోజకవర్గంలో 2005- 2006 నుండి 2008 - 2009 వరకు మంజూరు చేసిన వ్యక్తిగత మరుగుదొడ్లు ఎన్ని,

ఆ) ఆ నియోజకవర్గంలో వేమ్‌సూరు మండలంలో వ్యక్తిగత వారీగా, గ్రామం వారీగా, కేటగిరి వారీగా మంజూరు చేసిన మరుగుదొడ్లు ఎన్ని:

ఇ) ఆ నియోజకవర్గంలో వాటిని మంజూరు చేయడంలో అనేక అవకతవకలు జరిగాయన్న విషయం ప్రభుత్వం దృష్టికి తీసుకురావడం జరిగిందా;

ఈ) అయితే, ఈ విషయంలో తీసుకున్న చర్య ఏమిటి?

**గ్రామీణ నీటి సరఫరా శాఖ మంత్రి (శ్రీ పి.విశ్వరూపు):**

అ) సంవత్సరం వారీగా మంజూరు చేసిన వ్యక్తిగత మరుగుదొడ్లు ఈ క్రింది విధంగా వున్నాయి:
2005-06 - 918, 2006-07 - 1257, 2007-08 16,271, మొత్తం 18,446 వ్యక్తిగత మరుగు దొడ్లు శాంక్షన్ చేయడం జరిగింది.

ఆ) వేమ్‌సూరు మండలంలో మంజూరైన గ్రామం వారి మరుగు దొడ్ల వివరాల సంక్షిప్తిని ఒక వివరణగా సభా సమక్షంలో ఉంచడమయింది. వ్యక్తిగత వారీ, కేటగిరీ వారీ జాబితా ఖమ్మం జిల్లా కలెక్టరు వద్ద లభ్యంగా వుంది.

ఇ) అవునండీ.

ఈ) వేమ్‌సూరు ఎం పి.డి.ఒ. మీద చేసిన అవకతవకలపై విచారణ జరపడానికి ఖమ్మంలోని ఆంధ్రప్రదేశ్ సూక్ష్మ సాగునీటి ప్రాజెక్టుకు చెందిన ప్రాజెక్టు డైరెక్టరును ఖమ్మం జిల్లా కలెక్టరు నియమించారు. విచారణ నివేదిక అందవలసి వుంది. ఆ రిపోర్టు వచ్చిన వెంటనే తప్పనిసరిగా చర్య తీసుకోవడం జరుగుతుంది.

ఉ.**9.50**

శ్రీ ఎస్. వెంకట వీరయ్యః అధ్యక్షా, వేమ్‌సూరు మండలంలో వ్యక్తిగత మరుగుదొడ్లకు మీరు ఎంత డబ్బు మంజూరు చేశారు? ఎంత డబ్బు ఖర్చు అయింది? ఆ ఖర్చు అయిన వాటికి యుటిలైజేషన్ సర్టిఫికేట్ సంబంధిత ఎంపిడిఓ గారు మీకు ఇచ్చారా? అమ్మా పాల్లెం గ్రామానికి ఎన్ని మంజూరు అయ్యాయి? అమ్మా పాల్లెం గ్రామం శివారులోని నాగరాజు గూడెం గ్రామమునకు ఎన్ని మంజూరు అయ్యాయి? వాటికి బిల్లులు ఇచ్చారా? ఎందుకంటే, రాష్ట్రంలోని అన్ని మండలాలలోని గ్రామాలను నిర్మల్ పురస్కారం క్రింద తీసుకోవడం జరిగింది. ఈ రోజు ఏ ఒక వ్యక్తిగత మరుగుదొడ్డి కూడా నిర్మించకుండా అక్కడ కోట్ల రూపాయలు దుర్వినియోగం అయ్యాయి. మీరు ఎంక్వైరీ కోసం వేసిన అధికారి కూడా సంబంధిత గ్రామాలకు వెళ్లి లిస్టు తీసుకోకుండా ఎవరైతే అవినీతికి పాలుపడ్డారో ఆ అధికారి ఇష్ట ప్రకారం మీరు వేసిన అధికారి కూడా ఎంక్వైరీ చేస్తున్నాడు. అందుకనే నేను అడిగిన దానికి సూటిగా సమాధానం చెప్పవల్సిందిగా కోరుతున్నాను. అమ్మా పాల్లెం గ్రామానికి ఎన్ని మంజూరు అయ్యాయి? అమ్మా పాల్లెం గ్రామం శివారులోని నాగరాజు గూడేనికి ఎన్ని మంజూరు అయ్యాయి అనే విషయాన్ని మీ ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను.

శ్రీ పి. విశ్వరూపుః అధ్యక్షా, అమ్మా పాల్లెం గ్రామానికి 126 వ్యక్తిగత మరుగుదొడ్లు మంజూరు అయ్యాయి. అదేవిధంగా మొత్తం వేమ్‌సూరు మండలానికి సంబంధించిన ప్రశ్న గౌరవసభ్యుడు వేయడం జరిగింది. వేమ్‌సూరు మండలంలో మొత్తం 5,665 వ్యక్తిగత మరుగుదొడ్లు మంజూరు అయినవి. దాంట్లో 1,17,4,625 రూపాయలు ఎంపిడిఓ ద్వారా పేమెంట్ చేయడం జరిగింది. గౌరవ సభ్యులలో ఒక వ్యక్తి ప్రసాద రావు అనే వ్యక్తి జిల్లా కలెక్టర్ గారి దృష్టికి తీసుకొని వచ్చి ఈ మండలంలో జరిగినటువంటి వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణంలో అవకతవకలు జరిగాయనే ఉద్దేశంతో ఆయన ఒక కంప్లైంట్ ఇవ్వడం జరిగింది. వెంటనే గౌరవ కలెక్టర్ గారు స్పందించి వెంటనే ఆంధ్రప్రదేశ్ సూక్ష్మ సాగునీటి ప్రాజెక్టు డైరెక్టర్ ద్వారా ఒక కమిటీ వేసి, దాని మీద విచారణ చేసి ఒక రిపోర్టు ఇవ్వమని కోరడం జరిగింది. ఈ ప్రభుత్వం ఎవరిని కూడా ఉపేక్షించే ప్రశ్నే లేదు. అధ్యక్షా, ఏ స్థాయిలో ఏ అధికారి తప్పు చేసినా కూడా వెంటనే శిక్షించడం జరుగుతుంది. విచారణ రిపోర్టు వచ్చిన వెంటనే తప్పనిసరిగా సంబంధింత అధికారి మీద చర్య తీసుకుంటాం.

మిస్టర్ స్పీకర్ః సింగిల్ సప్లమెంటరీ అండి. మీ దగ్గర ఏమైనా లిస్టు వుంటే మీరు ఎంక్వైరీ అధికారికి పంపించండి. లేకపోతే మంత్రి గారికి పంపించండి. He will see that the inquiry will be done. ఇప్పుడు 9.30 తర్వాత ఒకే ప్రశ్న అడగబడుతుంది. దానిపైన వుండదు. Thank you. Thank you. అడగండి.

శ్రీ ఎస్. వెంకట వీరయ్యః అధ్యక్షా, నాగరాజు గూడెం అనే గ్రామమే ఆ మండలంలో లేదు. లిస్టు ఇచ్చారు. అదేవిధంగా అమ్మా పాల్లెం గ్రామానికి 121 వ్యక్తిగత మరుగుదొడ్లు మంజూరు అయ్యాయన్నారు. 350 వ్యక్తిగత మరుగుదొడ్లు మంజూరు చేశారు. నాకు సమాధానంగా 121 వ్యక్తిగత మరుగుదొడ్లు మంజూరు అయ్యాయని ఇచ్చారు. ఆ గ్రామంలో 301 అని మంజూరు చేశారు. నాగరాజు గూడెం అనే గ్రామమే ఆ మండలంలో లేదు. లేకపోయినా ఆ గ్రామం పేరు కూడా ఇచ్చారు. కాబట్టి ఎంక్వైరీ చేసిన అధికారి ఎంపిడిఓ గారు ఇచ్చిన లిస్టు తీసుకుంటున్నాడు.

మిస్టర్ స్పీకర్ః ఒక వేళ మీ దగ్గర లిస్టు వుంటే మీరు ఎంక్వైరీ అధికారికి ఇవ్వండి. లేకపోతే మంత్రి గారికి పంపించండి. (addressing the Minister) Kindly see that the correct answer will be send to the Member. ఎంక్వైరీ జరిగేటట్లు చూస్తాం.

శ్రీ ఎస్. వెంకట వీరయ్యః అధ్యక్షా, గతంలో కట్టిన వాళ్లకు మీరు బిల్లులు ఇస్తున్నారు. మేము లిస్టు పంపుతున్నాం. నాగరాజు గూడెం అనే గ్రామమే ఆ మండలంలో లేదు. అమ్మాపాలెములో 301 లిస్టు వున్నది. 101 అని అసెంబ్లీకి సమాధానం ఇస్తున్నారు.

మిస్టర్ స్పీకర్ః చెక్అప్ చేసుకొనండి. గౌరవ సభ్యులు చెప్పింది చెక్అప్ చేసుకొని see that correct answer will be sent to the Member.

నీరదారెడ్డి కమిటీ నివేదిక 7

ఆంధ్రప్రదేశ్ శాసనసభ

2వ సమావేశం

ప్రశ్న నెం. (228)

సర్వశ్రీ తన్నీరు హరీష్‌రావు,
ఈటెల రాజేందర్,
కె. తారక రామారావు,
డి. వినయ్ భాస్కర్
జి. అరవింద్‌రెడ్డి,
~~ఎం.ఎల్.ఏ. లు~~

గౌరవనీయులైన సెకండరీ విద్యా శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాః

ఎ) ప్రయివేటు అన్‌ఎయిడెడ్ జూనియరు కళాశాలలపై నిరదారెడ్డి కమిటీ నివేదికలోని అన్ని సిఫారసులను అమలు చేయడం జరిగిందా; అయితే, అందుకు సంబంధించిన వివరాలు ఏమిటి?

బి) కానట్లయితే, సిఫారసులను ఇప్పటివరకు అమలు చేయక పోయినట్లయితే, అందుకు గల కారణాలేమిటి?

సి) ఇటీవలికాలంలో కార్పొరేటు కళాశాలల్లో జరిగిన అవకతవకలపై ఏదేని విచారణను నిర్వహించడమయిందా?

డి) ఈ విషయంలో ప్రభుత్వం తీసుకున్న చర్య ఏమిటి?

ఉన్నత విద్యాశాఖ మంత్రి (శ్రీ డి. మాణిక్య వరప్రసాదు): ~~సమాధానం~~

(ఎ) అవునండీ. కమిటీ సిఫారసులు, అందుకు సంబంధించిన వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నాయిః

(i) కళాశాలలు ఇంటర్మీడియేట్ విద్యామండలి జారీ చేసిన ఆదేశాలను, మంజూరు చేసిన సెక్షన్ల మేరకు మాత్రమే అడ్మిషన్ల పరిమితిని కళాశాలల యాజమాన్యాలు ఖచ్చితంగా పాటించాలి.

-2-

(ii) తక్కువ వత్తిడి వుండేలా చేయడానికి ఇంటర్మీడియేట్ విద్యామండలి జారీ చేసిన ఆదేశాలకనుగుణంగా జూనియర్ కళాశాలల పనిగంటలు వుండాలి.

మొదటి, రెండవ సంవత్సరం వారి కోసం పనిదినాల సంఖ్య (220), పని గంటలను నిర్ణయిస్తూ, జూనియర్ కళాశాలల ప్రారంభానికి ముందు తాత్కాలిక వార్షిక అకాడమిక్ కాలండర్ గురించి రాష్ట్రంలోని కళాశాలలన్నిటికి తెలియజేయడ మవుతున్నది. వ్యవస్థను క్రమబద్ధం చేయడానికి టెక్ట్స్ గైడ్‌గా అకాడమిక్ ఆర్గనైజర్ పుస్తకాన్ని ఇంటర్మీడియేట్ విద్యామండలి ప్రవేశపెట్టింది. ఇందులో యజమాన్యాలన్ని ఖచ్చితంగా పాటించడం కోసం అటువంటి సూచనలను తెలియజేయడమవుతున్నది. ఖచ్చితంగా అనుసరించడానికి కార్పొరేట్ కళాశాలలతో సహా జూనియర్ కళాశాలల యాజమాన్యాలన్నిటికి సబ్జెక్టు వారీగా పనిభారం విధానంతో పాటుగా పాఠ్య ప్రణాళిక, డివిజన్, షెడ్యూలు, యూనిట్ టెస్ట్, నియతకాలిక పరీక్షలతో ఇమిడివున్న సబ్జెక్టు వారీగా అకాడమిక్ ప్లానులను తెలియజేయడమవుతున్నది.

(iii) ఇంటర్మీడియేట్ బోధన కోసం రెగ్యులర్ క్లాస్ వర్కుతో పాటు ఎంసెట్ కోచింగ్ కోసం తగిన సమయం వాంఛనీయం. ఎంసెట్, రెగ్యులర్ క్లాస్‌వర్కు టైమింగ్‌ను అకాడమిక్ టైంటేబుల్‌లో చేర్చడమయింది.

(iv) అత్యధిక రేట్లతో ట్యూషన్‌ఫీజుల వసూలును నివారించడం;
30-4-1997 తేదీగల విద్య (యుఇ.2-1) శాఖ జి.ఓ.ఎంఎస్.నెం. 102 ప్రకారం, జూనియర్ కళాశాల వనరుల స్థితి, ద్రవ్యోల్బణ రేటును తగ్గించడానికి ద్రవ్యోల్బణ రేటు 10 శాతం చొప్పున పెంపు అంశాలను సమీక్షించిన మీదట ఇంటర్మీడియట్ విద్యా కమీషనరు ఫీజు విధానాన్ని నిర్ణయించారు. ఆ ప్రకారంగా, ఇంటర్మీడియేట్ విద్యా కమీషనరు ప్రతి విద్యా సంవత్సరం ఆరంభంలో ట్యూషన్ ఫీజులను నిర్ణయిస్తున్నారు.

(v) మొదటి ఆరునెలల కాలం స్టడీ అవర్స్ తక్కువగా వుండాలి (మొదటి నాలుగు గంటలకు మించకుండా) యాజమాన్యం విద్యార్థుల కౌన్సిలింగ్ కోసం వృత్తిపరమయిన కౌన్సిలర్లను నియమించాలి.

-3-

బోధన, స్టడీ అవర్స్ రెండింటికి 9 నుంచి 10 గంటల కంటే మించకుండా చూడవలసిందిగా యాజమాన్యాలు, ప్రాంతీయ తనిఖీ అధికారుల (ఆర్ఐఓ) ను ఆదేశించడమయింది.

(vi) నిర్వహిస్తున్న కౌన్సిలింగ్ ఏదేని వాస్తవమయిన కౌన్సిలింగ్ విధానంలోనే వుండకుండా, ప్రత్యోపాయాలు పెంపొందే అవకాశం లేకుండా వాస్తవాలను కనుగొనే అభ్యాసాలుగా మాత్రమే వుండాలి. పిల్లల ఉద్రేకపూరిత భావాలను అలాగే శారీరక స్వస్థతను నిరంతరం పర్యవేక్షించాలి. జూనియర్ కళాశాలల ప్రిన్సిపాళ్లకు ఆదేశాలను ఇవ్వడమయింది. ఆర్.ఐ.ఓ. లు ఈ అంశాలపై అప్రమత్తంగా వుండాలని ఆదేశించడమయింది.

(vii) యాజమాన్యాలు నెలలో కనీసం ఒకసారయిన తల్లిదండ్రులతో వారి స్వంత అభిప్రాయాలు, వారి పిల్లల భావాల గురించి తెలుసుకోవడానికి సమావేశాన్ని నిర్వహించాలి. రాష్ట్రంలోని అన్ని యాజమాన్యాలను తల్లిదండ్రులు, టీచర్లతో క్రమం తప్పకుండా సమావేశాలను నిర్వహించి, తల్లిదండ్రులు ఇచ్చిన సూచనలను అమలు పరచవలసిందిగా ఆదేశించడమయింది. ప్రాంతీయ తనిఖీ అధికారులు ఈ అంశంపై అప్రమత్తంగా వున్నారు.

(viii) సాయంత్రం వేళల్లో, ఆటలు, క్రీడలను తప్పనిసరి చేయడం, జి.ఓ.ఎంఎస్.నెం. 1623 ప్రకారం ఆటస్థలం కోసం భూమిని సమకూర్చవలసిందిగా రాష్ట్రంలోని యాజమాన్యాలన్నిటిని ఆదేశించడమవుతున్నది. ప్రాంతీయ తనిఖీ అధికారులు ఈ అంశంపై అప్రమత్తంగా వున్నారు.

(ix) విద్యార్థులు సహ పాఠ్యాంశాల బోధన కార్యకలాపాల ద్వారా తమ ప్రతిభలను వెల్లడి చేయడానికి అవకాశాలను కల్పించాలి. జాతీయ పండుగలు, సంస్థ వీడ్కోలు సంబంధ ఉత్సవాల కోసం రాష్ట్రంలోని అన్ని యాజమాన్యాలు వ్యాసరచన, వక్తృత్వ, సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నాయి.

(x) ఆత్మవిశ్వాసం పెంపు, ఆతురుతను, విజయాలను, వైఫల్యాలను అధిగమించడం, ఏకాగ్రతను మెరుగుపర్చుకోవడం, పటిష్టమయిన పఠనా అలవాట్లు, మెనెమిక్ మెళుకువలు, స్వయంగా నేర్చుకునే మెళుకువలు, కెరీర్ కౌన్సిలింగ్ వంటి రంగాలలో నిపుణులను ఆహ్వానించి విస్తరణ ఉపన్యాసాలను ఏర్పాటు చేయాలి. తదానుసారం అన్ని యాజమాన్యాలను ఈ విధంగా ఆదేశించడమయింది.

-4-

(xi) ఇటీవల ర్యాంకింగ్ జాబితాల పై దృష్టిని సారించడం కంటే, సంగీతాన్ని వినిపించడం, సహా పాఠ్య కార్యకలాపాలపై ప్రాధాన్యతను ఇస్తూ భోజనశాలలు, సాధారణ ప్రదేశాలలో వాతావరణాన్ని ఉల్లాసవంతంగా చేయడం.

రెసిడెన్షియల్ హాస్టలు, ట్యూటోరియల్ ఇన్‌స్టిట్యూషన్ల క్రమబద్ధం పై ప్రభుత్వం సమగ్ర జి.ఓ.లను జారీ చేయడమవుతుంది. ప్రతి హాస్టలు ఇంటర్మీడియెట్ విద్యా కమీషనరు వద్ద రిజిస్టర్డు చేయడం, ప్రతి ట్యుటోరియల్ ఇన్‌స్టిట్యూషన్‌ను సంబంధిత జిల్లా అధికారి వద్ద రిజిస్టర్డు చేయడం తప్పనిసరి అవుతుంది.

(xii) రోజువారీ దినచర్యలో ధ్యానం, వ్యాయామం వంటి మంచి అభ్యాసాలను ప్రవేశపెట్టాలి.

రిక్రియేషన్ కార్యకలాపాలు, వ్యాయామం, యోగ, ధ్యానం వంటి వాటిని ఏర్పాటు చేయవలసిందిగా యాజమాన్యాలను ప్రాంతీయ తనిఖీ అధికారులు ఆదేశిస్తున్నారు.

(xiii) అడ్మిషన్ ప్రాసెస్సు పూర్తి అయిన తర్వాత తక్షణమే తల్లిదండ్రులకు ఓరియేంటేషన్ కార్యక్రమాలను ఏర్పాటు చేయాలి. కిశోర ప్రాయ మానసిక శాస్త్ర వివిధ రీతుల పైన, పిల్లలలో ఏర్పడే ఉద్రేక సమస్యలను పరిష్కరించడంలో తల్లిదండ్రుల పాత్రపైన ఉపన్యాసాలను ఏర్పాటు చేయాలి.

అడ్మిషన్లు అయిన తర్వాత తల్లిదండ్రులతో సమావేశాన్ని ఏర్పాటు చేయవలసిందిగాను, తల్లిదండ్రులకు ఓరియెంటేషనును ఏర్పాటు చేయాల్సిందిగాను యాజమాన్యాలకు ఆదేశాలను జారీ చేయడమయింది.

(xiv) ప్రభుత్వం, ఇన్‌స్టిట్యూషన్లకు నిరంతరాయంగా మార్గదర్శకాలను ఇవ్వడం కోసం విద్యాపరమైన సైకాలజి, ఉపాధ్యాయత్వం రంగాలలోని నిపుణులతో ఒక రాష్ట్రస్థాయి కమిటిన్ని ఏర్పాటు చేయాలి.

విధానాన్ని క్రమబద్ధం చేయడానికి, మార్గదర్శక సూత్రాలను ఖచ్చితంగా అమలు చేయడానికి ప్రతి జిల్లాలోను ప్రాంతీయ తనిఖీ అధికారులను ఇంటర్మీడియట్ విద్యా అధికార్ల మండలి నియమించింది.

-5-

(XV) సాధ్యమైనంత వరకు మహిళా కళాశాలలలో మహిళా టీచర్లను మాత్రమే నియమించవలసిందిగా సలహా ఇవ్వడమయింది.

సాధ్యమైనంతవరకు బాలికల జూనియర్ కళాశాలలలో మహిళా టీచర్లను నియమించవలసిందిగా యాజమాన్యాలకు, ప్రాంతీయ తనిఖీ అధికారులకు ఆదేశాలను జారీ చేయడమయింది.

బి) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

సి) అవునండీ.

డి) ఇటీవల అన్ని ప్రయివేటు అన్ ఎయిడెడ్ కళాశాలలను తనిఖీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. సరిపడినన్ని తనిఖీ బృందాలను ఏర్పాటు చేయవలసిందిగా జిల్లా కలెక్టర్లందరని ప్రభుత్వం ఆదేశించింది. తదనుసారంగా జిల్లా కలెక్టర్లు 189 తనిఖీ బృందాలను ఏర్పాటు చేసారు. అన్ని కళాశాలల తనిఖీని పూర్తి చేయడమయింది. 59 జూనియర్ కళాశాలలు బ్రాంచీలుగా అనధికార ప్రాంగణాలలో నడుపుతున్నాయని / ఇంటర్మీడియట్ విద్యా మండలి నుండి గుర్తింపు పొందకుండా నడుపుతున్నాయని తెలియవచ్చింది. ఆ 59 కళాశాలలను మూసి వేయడమయింది. పైన పేర్కొన్న 59 కళాశాలలలో 49 కళాశాలల పై సంబంధిత పోలీసు స్టేషన్లలో 1987, ఆంధ్రప్రదేశ్ విద్యా చట్టంలోని 20 (4) సెక్షన్ క్రింద ఫిర్యాదులను నమోదు చేయడమయింది.

తదుపరి, వివిధ యాజమాన్యాల క్రింద ఉన్న రాష్ట్రంలోని 284 జూనియరు కళాశాలలకు సంబంధించి వారు తమ కళాశాలను మొదట మంజూరైన ప్రదేశాల నుండి ఇతర ప్రదేశాలకు (మండలం లోపల, మండలం వెలుపల గల ప్రదేశాలకు) తరలించారని తెలియవచ్చింది. ఈ 284 జూనియరు కళాశాలలలో 10 జూనియరు కళాశాలలు నారాయణ ఎడ్యుకేషనల్ సొసైటీకి, 28 జూనియరు కళాశాలలు శ్రీ చైతన్య ఎడ్యుకేషనల్ సొసైటీకి సంబంధించినవి. 284 జూనియరు కళాశాలల యాజమాన్యాలన్నింటికి సంజాయిషి కోరే నోటీసులను జారీచేయడమయింది. అనాధికారికంగ్గా తరలించినందుకు అన్ని యాజమాన్యాలపైన ఒక లక్షరూపాయలు వరకు జరిమానాను విధించడమయినది. అనధికారిక విద్యా సంస్థలను మూసివేస్తున్నపుడు, విద్యార్థి

-6-

-6-

అభీష్టం మేరకు సమీపంలోని ఇతర జూనియరు కళాశాలలలో విద్యార్థులను చేర్పించడానికి తగిన జాగ్రత్తను తీసుకోవడమయినది. అనధికారికంగా తరలించడం, అనధికారికంగా నడపడం, అధిక ఫీజులను వసూలు చేయడం వంటి వాటికి సంబంధించి ప్రభుత్వ/ ఇంటర్మీడియేటు విద్యామండలి నియమావళిని ఉల్లంఘించడంపై అన్ని యాజమాన్యాలకు ఒక లక్షరూపాయలు వరకు జరిమానాను విధించడమయినది.

(పై సమాధానం గౌరవనీయులైన సెకండరీ విద్యా శాఖ మంత్రిగారి ఆమోదం పొందింది)

సెకండరీ విద్యా శాఖ, యు.ఓ.నోటు నెం.7364/ఐఇII-2/09-2, తేదీ.25-7-2009.

శ్రీ టి. హరీష్ రావుః అధ్యక్షా, మంత్రి గారు ఇచ్చిన సమాధానంలో మూడు పేజీల ఆన్సర్ వుంది. మేము చదివాం. డైరెక్ట్‌గా క్వశ్చన్స్ అడుగుతాం.

మిస్టర్ స్పీకర్ః క్వశ్చన్స్ అటువంటివి వేయవద్దు అండి. ఇప్పుడు నా రిక్వెస్ట్ ఏమిటంటే పెద్ద ఆన్సర్ వుండే క్వశ్చన్స్‌ను మీరు ఎవాయిడ్ చేస్తున్నారు. ఇప్పుడు డైరెక్ట్‌గా ఆన్సర్ అయితే చెప్పేయండి. అది చదువుకున్నారంట, మీరు అడగండి. What is that you want? మీరు అడగండి. దీని తర్వాత ఆయనను చెప్పమంటాను. You can directly ask the Minister. .

శ్రీ టి. హరీష్ రావుః అధ్యక్షా, మంత్రి గారు నీరద రెడ్డి కమిటీ నివేదికను అమలు చేస్తున్నటువంటి వివరాలనన్నింటిని కూడా తమ సమాధానంలో పూర్తిగా చెప్పారు. అంటే ఈ అమలు అనేటటువంటిది దురదృష్టం ఏమిటంటే, ఇది కేవలం కాగితాల మీదే అమలు అవుతుంది తప్ప, వాస్తవంగా ఏ ఒక కాలేజీలో కూడా ఇది అమలు కావడం లేదు. కాగితాల మీద ఇది అమలు కావడం వల్ల దీని ఉపయోగం లేదు. ఈ రాష్ట్రంలో ఇంటర్మీడియేట్ విద్య అనేది పూర్తిగా వ్యాపారాత్మకంగా అయిపోయింది. కేవలం రెండు, మూడు విద్యాసంస్థలే

పూర్తిగా ఈ రాష్ట్రంలో గుత్తాధిపత్యంలోకి తీసుకునేటటువంటి పరిస్థితి వుంది. నేను మంత్రి గారిని అడుగుతున్నాను. ఏ ఒక కాలేజీలోనైన నీరద రెడ్డి కమిటీ నివేదికలో వున్నటువంటి ఏ ఒకటైన అమలు అయితే నేను దేనికంటే దానికి సిద్ధంగా వున్నాను. మొట్టమొదటిది ప్రతి కాలేజీలో ఒక గ్రౌండ్ వుండాలి. లైబ్రరీ వుండాలి. ఫైర్ స్టేషన్ వుండాలి. ల్యాబ్స్ వుండాలని చెప్పారు. ఈ రోజు ప్లే గ్రౌండ్ లేకుండా, ఫైర్ స్టేషన్ లేకుండా, లైబ్రరీలు లేకుండా కొన్ని వందల కార్పోరేటు కాలేజీలు ఈ రోజు ఇంటర్మీడియేట్‌లో వున్నాయి. కాని, మీరు చెబుతున్నారు కమిటీ రిపోర్టును అమలు చేస్తున్నామని, కమిటీ రిపోర్టు ఇచ్చి ఒక దశాబ్దం అయిపోయింది. ఈ దశాబ్దం అయిన తర్వాత కూడా ఇప్పటికి ప్లే గ్రౌండ్ లేకుండా కాలేజీలు నడుస్తున్నాయి. రెండు మీరు ప్రతి కాలేజీలో కూడా తెలుగు మీడియం కోర్స్ తప్పనిసరిగా వుండాలని, ఆర్ట్స్ కోర్స్ కూడా తప్పనిసరిగా వుండాలని చెప్పారు. ఇక్కడ తెలుగు మీడియం కోర్స్ లేకుండా కొన్ని వందల కాలేజీలు నడుస్తున్నాయి. అసలు ఆర్ట్స్ అనేవి లేనే లేవు. మొత్తం కూడా ఎంపిసి కోర్స్, బైపిసి కోర్స్ అని పెట్టి మొత్తం కూడా వ్యాపార పరం చేశారు. మూడవది 792 మించి స్ట్రెంగ్త్ వుండవద్దు అని చెప్పారు. అసలు పశువుల దొడ్డిలో బర్రెలను, గొర్రెలను ఏ విధంగా పెంచుతారో ఒక్కొక్క కాలేజీలో రెండు వేల మందిని, మూడు వేల మందిని అపార్టుమెంట్స్‌లో పెట్టి చదువు చెప్పినా గాని ఇంటర్మీడియేట్ బోర్డు పట్టించుకునేటటువంటి పరిస్థితి లేదు. ఉదయం 9.00 గంటల నుంచి సాయంత్రం 5.00 గంటల వరకే నడపాలంట. కాని, ఉదయం 8.00 గంటల నుంచి రాత్రి 10.00 గంటల వరకు కూడా చెప్పుకునే పరిస్థితి వుంది. ఎంసెట్ కోచింగ్ అదేవిధంగా ఇంటర్మీడియేట్ రెండు ఒకేచోట వుండ వద్దు అని చెప్పినప్పటికి కూడా రెండు ఒకే చోట కోచింగ్ ఇస్తున్నా కూడా పట్టించుకునే పరిస్థితి లేదు. అన్నింటికంటే ముఖ్యంగా ఇది బోర్డు ఆఫ్ ఇంటర్మీడియేట్ ఇచ్చినటువంటి గైడ్‌లెన్స్ ఇవి నేను చెప్పడం లేదు. వాళ్లు 2005 సంవత్సరంలో స్పష్టంగా గైడ్‌లైన్స్ ఇచ్చారు. గైడ్‌లైన్స్ ఏమి అని ఇచ్చారంటే సంవత్సరానికి ఇంటర్మీడియేట్‌లో చదువుకునేటటువంటి విద్యార్థులకు ప్రయివేట్ కాలేజీలలో ఫీజు ఎంత తీసుకోవాలనేది చాలా స్పష్టంగా ఇచ్చారు. ఇంటర్మీడియేట్ ఫస్ట్ ఇయర్‌కు అయితే 1201 రూపాయలు అని, సెకండ్ ఇయర్‌కు 1321 రూపాయలు తీసుకోవాలని బోర్డు ఆఫ్ ఇంటర్మీడియేట్ వద్ద గైడ్‌లైన్స్ వున్నాయి. కమిటీ రిపోర్టు ఆధారంగా ఇది అమలు చేస్తామని చెప్పారు. నేను అడుగుతున్నాను మంత్రి గారిని గుండె మీద చేయి వేసుకొని చెప్పమనండి. ఈ రోజు నా దగ్గర రిసీట్స్ కూడా వున్నాయి. నారాయణ కాలేజీలు, చైతన్య కాలేజీలు ఈ రెండు కాలేజీలు 50,000 రూపాయలకు తక్కువ ఏ ఒక సంవత్సరం కూడా తీసుకోలేదు. మరల మీరు ఈ కాగితాలు, ఈ చట్టాలు ఏమి చేసుకోవాలి? ఈ చట్టాలు కూడా ఈ రెండు కాలేజీలకు చుట్టాలుగా మారిపోయాయి. ఈ రోజు బోర్డు ఆఫ్ ఇంటర్మీడియేట్‌లో జరుగుతున్నదేమిటంటే, నేను చెప్పడం లేదు. పత్రికలలో పుటలు పుటలుగా వార్తలు వచ్చాయి. చివరకు వారు ఏ స్థాయికి పోయారంటే బోర్డు ఆఫ్ ఇంటర్మీడియేట్‌నే వాళ్లు శాసించే స్థాయికి వెళ్లిపోయారు. కార్పొరేట్ కళాశాలలపై ఇంటర్మీడియేట్ బోర్డు కొరడా. ఇంటర్మీడియేట్ బోర్డు కార్యదర్శి బదిలీకి చక్రం తిప్పుతున్న యాజమాన్యాలు. ఢిల్లీలో ఏఐసిసి నాయకులతో మంతనాలు అంటే ఈ రెండు చాలా ముఖ్యమైనవి.

మిస్టర్ స్పీకర్: ఈ హౌస్‌లో వచ్చేటటువంటి అన్ని కూడా ముఖ్యమైనవి.

శ్రీ టి. హరీష్ రావు: అధ్యక్షా, లక్షలాది మంది విద్యార్థుల జీవితాలకు సంబంధించినటువంటి సమస్య. ఈ రోజు మనందరం ఆలోచించాల్సినంటువంటి సమస్య. ఇది ఈ విధంగా జరగడం వల్ల ఎస్సి, ఎస్టి, బిసి పేద విద్యార్థులకు అన్యాయం జరుగుతుంది. మీరు చెప్పారు రూల్ ఆఫ్ రిజర్వేషన్‌ను కూడా ఈ కాలేజీలు ఖచ్చితంగా పాటించాలని ఒక సర్క్యులర్ అయితే ఇచ్చారు. ఎస్సి 15 శాతం, ఎస్టి 6 శాతం, బిసి 29

శాతం రూల్ ఆఫ్ రిజర్వేషన్‌ను మీరు పాటించాలని అన్నారు. నేను అడుగుతున్నాను మంత్రి గారిని ఈ ప్రైవేట్ కాలేజీలలో ఏ ఒక్క కాలేజీ అయిన రూల్ ఆఫ్ రిజర్వేషన్‌ను పాటిస్తుందా? మనం పట్టించుకోకపోవడం వల్లనే చాలా మంది చనిపోతున్నారు. మానసిక వత్తిడికి గురైతున్నారు.

ఉ.10.00

ఈ మధ్యకాలంలో మానసిక వత్తిడికి లోనై ఐదుగురు విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకున్నారు. బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ వారు పంపిన సీ.డిని నేను మంత్రిగారికి పంపుతాను. సీ.డీ లో రెండు వేల పేజీలు ఉంటే, నేను వంద పేజీలు ప్రింట్ తీశాను. బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ స్వయంగా చెప్పినదేమిటంటే, Sir, to the questions, as to whether the fees was being collected as per the rules, it say no. Similarly, to the other question as whether the inspection reports were properly send to the Board of Intermediate, the report again says no. రిపోర్టులో సంబంధిత కాలేజీలు సరైన రూల్స్ పాటించడం లేదని తెలిసిన తర్వాత కూడా చర్యలు తీసుకోవడంలేదు. నేను చెప్పదలచుకున్న దేమిటంటే తెలంగాణా ప్రాంతంలో చాలామంది నిరుద్యోగ యువకులు ఉద్యోగాలు లేక, కాలేజీలు పెట్టుకొని చదువు చెప్పుకుంటామంటే, ఆ కాలేజీలను నడవనీయడం లేదు. తెలంగాణా ప్రాంతంలో ఇతర కాలేజీలు తిమింగళాలుగా విస్తరించిపోతున్నాయి. ప్రభుత్వం పూర్తి స్థాయిలో చర్యలు తీసుకోవాలంటే ఒక హౌజ్ కమిటీ వేయండి. హౌజ్ కమిటీలో సభ్యులందరం కలసి వాస్తవాలన్నింటినీ బయటపెడతాం. అప్పుడు వాటిపై తగు నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంటుంది. బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ రెండు, మూడు కాలేజీలే నడుపుతున్నాయి. ఈ రోజు కుక్క తోకను ఆడిస్తోందా? లేక తోకే కుక్కను ఆడిస్తోందా అర్థం కాని పరిస్థితిలో ఉంది.

అధ్యక్షా, గౌరవ సభ్యులు హరీష్‌రావు గారు లేవనెత్తిన అంశాల పట్ల ప్రభుత్వం తప్పకుండా స్పందిస్తుంది. అన్ని అంశాలను పరిధిలోకి తీసుకుంటాం. వారు ప్లే గ్రౌండ్ గురించి చెప్పారు. ప్లే గ్రౌండ్‌కు సంబంధించి గౌరవ హైకోర్టు ఫెలోమినా ఎడ్యుకేషన్ ఫౌండేషన్ ఆఫ్ ఇండియాకు సంబంధించిన కేసులో ఒక పర్మిషన్ ఇవ్వడం జరిగింది. ఆ పర్మిషన్ ద్వారా సంబంధిత కాలేజీలలో స్థలాలు లేకపోయినప్పటికీ మున్సిపల్ కార్పొరేషన్ ఏరియాల్లో క్లబ్స్ లేక ప్లే గ్రౌండ్స్‌కు అనుమతి_ ఉంటే సరిపోతుందని కోర్టులో జడ్జిమెంట్ చెప్పడం జరిగింది. ఆ జడ్జిమెంట్ ప్రకారం కొన్ని పర్మిషన్స్ ఇవ్వడం జరిగింది. కొన్ని కాలేజీలు అవకతవకలకు పాల్పడుతున్నాయని ప్రభుత్వం దృష్టికి వచ్చిన తర్వాత కలెక్టర్లందరికి ఆదేశాలు ఇచ్చి, 189 తనిఖీ బృందాలను ఏర్పాటు చేయడం జరిగింది. 284 కాలేజీలు రూల్స్‌ను అతిక్రమిస్తున్నాయని ప్రభుత్వం దృష్టికి వచ్చింది. వాటిపై చర్యలు తీసుకున్నాం. అటువంటి కాలేజీలపై సుమారు 10,000 నుండి 1,00,000 రూ.లు వరకు పెనాల్టీ ఇంపోజ్ చేశాము. వాటిలో 10 నారాయణ కాలేజీలు, 28 చైతన్య ఎడ్యుకేషన్ సొసైటీకి సంబంధించిన కాలేజీలు ఉన్నాయి. ఫలానా కాలేజీలు ప్రభుత్వం యొక్క ఆదేశాలను పాటించడం లేదని వారికి తెలిసినప్పుడు, ప్రభుత్వానికి తెలియచేస్తే తప్పకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలియచేస్తున్నాను.

(తెలంగాణా రాష్ట్ర సమితి పార్టీకి చెందిన సభ్యుల నుండి అంతరాయం)

అధ్యక్షా, కాలేజీల గురించి పత్రికల్లో వస్తున్న విషయం అందరికీ తెలిసిందే. వారు స్పెసిఫిక్ ఎలిగేషన్ చేస్తూ, దాన్ని మా దృష్టికి తీసుకువస్తే తప్పకుండా ప్రభుత్వం స్పందించడానికి సిద్ధంగా ఉంది.

మిస్టర్ స్పీకర్ః హరీష్ రావు గారు మీరు చెప్పదలచుకున్నది వ్రాతపూర్వకంగా పంపించండి. నేను దానిని మినిష్టర్ గారికి పంపించి మీకు సమాధానం వచ్చేట్లుగా చూస్తాను.

శ్రీ టి.హరీష్‌రావుః చైతన్య, నారాయణ సంస్థలకు చెందిన 400 కాలేజీలు నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్నాయని బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ చెపుతోంది. మళ్లీ నేను వ్రాతపూర్వకంగా ఇవ్వడం ఏమిటి? బోర్డు చాలా స్పష్టంగా చెప్పింది. నాకు తమరు రెండు నిముషాల సమయం ఇస్తే నేను మీకు చదివి వినిపిస్తాను. ఈ అంశంపై ఒక హౌజ్ కమిటీ వేయండి. పూర్తి వివరాలు బయటకు వస్తాయి. ఇది నా ఒక్కడి గురించి కాదు. ఎస్టీ, ఎస్సీ, బిసి, మైనారిటీ పిల్లల విషయంలో రూల్ అఫ్ రిజర్వేషన్ అప్లయ్ కావడం లేదు. ప్రభుత్వం కూడా పొరపాటు చేస్తోంది. ప్రభుత్వం ద్వంద్వరీతి అవలంభిస్తోంది. మంత్రిగారు కూడా విని సమాధానం చెప్పాలి. మన ప్రభుత్వం ఈ మధ్య కాలంలో ఏమి చెప్పింది? కార్పొరేట్ కాలేజీలలో ఎస్సీ, ఎస్టీ విద్యార్థులను చదివిస్తామని చెప్పి, ఇదే కాలేజీలో రు.30,000 ప్రభుత్వం చెల్లించి చదివిస్తోంది. ప్రభుత్వం ఏ రకంగా రు.30,000 చెల్లిస్తోందని నేను అడుగుతున్నాను. ఇంటర్‌మీడియట్‌కు రు.1,301 కన్నా ఎక్కువ చెల్లించవద్దని ప్రభుత్వమే చెబుతోంది. దానికి ప్రభుత్వ జీవో కూడా ఉంది. మరొక వైపు ప్రభుత్వం ఏ విధంగా రు.30,000 చెల్లిస్తోంది? ప్రభుత్వానికి ద్వంద్వ రీతి ఏ విధంగా ఉంటుందని అడుగుతున్నాం. ఒక విద్యాసంస్థ ఎన్ని కాలేజీలను నిర్వహిస్తుంది? ఇది ఇతర సంస్థలకు మింగే విధంగా ఉండకూడదు. ఈ కాలేజీలు ఇతర సంస్థలను బలవంతంగా అయినా కొని తెలంగాణా ప్రాంతంలో విద్యాసంస్థలన్నీ మూయించే విధంగా ఉన్నాయి. ఇది మంచిది కాదు. దీనిని కట్టడి చేయవలసిన అవసరం ఉంది.

శ్రీ డి.మాణిక్య వరప్రసాద రావుః అధ్యక్షా, గౌరవసభ్యులు చెప్పిన కార్పొరేట్ కళాశాలల్లో పేద విద్యార్థులను చదివించే కార్యక్రమం గౌరవ ముఖ్యమంత్రి గారు తీసుకున్న ఒక పెద్ద నిర్ణయం. దానిలో ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు ఫస్ట్ క్లాసులో పాసయిన విద్యార్థులు ఎంసెట్‌లో కూడా పాస్ కావాలి, వారు కూడా ఐఐటీలు చదవాలి అనే విశాల దృక్పథంతో వారికి సీట్లు కేటాయించడం జరిగింది. దానిలో ఫీజులు ప్రభుత్వ నిర్ణయం ప్రకారం జరుగుతున్నాయి. హాస్టలు మరియు వారి భోజన వసతి, ఎకామడేషన్, ఎంసెట్ కోచింగ్ కలిపి వారి ఫీజు ఉంటుంది. అందువల్ల మీరు ఆ విషయాన్ని తప్పు దోవ పట్టించ వద్దు. మీరు సహృదయంతో అర్థం చేసుకోవాలి.

మిస్టర్ స్పీకర్ః మినిష్టర్ గారూ, డిమాండ్స్ వస్తాయి. డిమాండ్స్‌లో మీరు వివరంగా మాట్లాడండి.

శ్రీ డి.మాణిక్య వరప్రసాద రావుః అధ్యక్షా, మిగతా విషయాల్లో కూడా వారు స్పెసిఫిక్‌గా ఫలానా కాలేజీ నిబంధనలను అతిక్రమించిందని మా దృష్టికి తీసుకువస్తే తప్పకుండా చర్యలు తీసుకుంటాం.

మిస్టర్ స్పీకర్ః ఇంటర్మీడియెట్ బోర్డు వారు వయలేట్ చేస్తున్నాయంటూ సీ.డీ పంపిందని వారు చెపుతున్నారు. దానిపై ఏమి చర్యలు తీసుకోవాలో చూసుకోండి.

## ప్రయివేటు పాఠశాలలను ఏర్పాటు చేయడానికి మార్గదర్శకాలు

ప్రశ్న నెం. **8 (118)**

**Sri E Pratap Reddy** (Srisailam)- Will the Minister for Primary Education be pleased to state :

a) Whether it is a fact that some of the Private Corporate Schools have been established in the Commercial/Shopping Complexes and in the busiest areas such as Himayatnagar, Dilshuknagar, Ameerpet, Secunderabad and Khairatabad.

b) If so, the guidelines followed in according permission to such schools and

c) The action taken by the Government for violation of such guidelines?

**MINISTER FOR SECNDARY EDUCATION (SRI D. MANIKYA VARA PRASADA RAO)**

a) The schools are functioning as per permission accorded by the Competent Authority as per rules;

b) Permission is being accorded as per GO MS No.1, Education Dept. 1-1-1994, GO MS No.91, Edn. Dt.2-7-2005, GO MS No.41, Edn. Dt. 11-5-2006, GO MS No.74, Edn. Dt. 11-9-2006, GO MS No.88, Edn. Dt. 7-7-2008 and GO MS No.80 Edn. Dt. 15-7-2009.

c) As and when complaints of violation are received action will be taken as per rule 11 of GO MS NO. 1 Edn. Dt. 1-1-1994.

శ్రీ ఇ.ప్రతాప్ రెడ్డిః అధ్యక్షా, మంత్రిగారు ఇచ్చిన సమాధానం సత్యదూరమయినటువంటిది. మేము స్పష్టంగా అడుగుతున్నాం. కొన్ని ప్రయివేటు, కార్పొరేట్ పాఠశాలలు వాణిజ్య దుకాణాల సముదాయంలో, ముఖ్యంగా హిమాయత్ నగర్, దిల్‌షుక్‌నగర్, అమీర్‌పేట్, సికింద్రాబాద్, ఖైరతాబాద్ వంటి అధిక రద్దీ ప్రాంతంలో ఏర్పాటు చేసిన విషయం వాస్తవమా అని అడిగితే, దాని గురించి చెప్పకుండా, నియమ నియమావళిని అనుసరించి సమర్థవంతమైన అధికార వర్గం అనుమతించిన పాఠశాలలు పనిచేస్తున్నాయని చెపుతున్నారు. పాఠశాలలను వారు ఏ రకంగా అనుమతించారు? పాఠశాలలో ఉన్నటువంటి చిన్న పిల్లలు రద్దీ ప్రదేశంలో ఆటోలలో, బస్సులలో వచ్చే వారు రోడ్డు క్రాసింగ్ చేయలేక, రోడ్డు క్రాసింగ్ చేస్తున్నప్పుడు చనిపోయిన విషయం వాస్తవమా, కాదా? అటువంటి విద్యాసంస్థలకు వారు ఏ విధంగా పర్మిషన్ ఇచ్చారు? ఇది వారి దృష్టిలో ఉందా లేదా అనే అంశాలకు సమాధానం చెప్పమనండి. విద్యా శాఖకు సంబంధించి పాఠశాలలకు సంబంధించిన మార్గదర్శకాలు ఏమిటంటే వారు జీవో నెంబర్లు కోట్ చేశారు. జీవోలు ఏమి చెపుతున్నయో వారిని చెప్పమనండి. జీవో కోట్ చేశారు. వదిలి పెట్టారు. అట్టి మార్గదర్శకాలను ఉల్లంఘించినట్లయితే ఏమి చర్యలు తీసుకుంటున్నారని అడిగితే సమాధానం చెప్పడం లేదు. నలంద, గౌతమి, నారాయణ, భాష్యం, శ్రీచైతన్య విద్యాసంస్థలు అన్నీ కూడా ఒక్క సంస్థను మాత్రమే చూపుతున్నాయి. ఒకచోట వారు ఒకటి లేక రెండు ఎకరాల స్థలం తీసుకొని అక్కడ వారు విద్యాసంస్థలు పెట్టుకొని దాన్ని బేస్ చేసుకుని మిగతా చోట్ల

బ్రాంచెస్ ఓపెన్ చేయడం జరుగుతోంది. వాటిపై ప్రభుత్వం ఏమైనా చర్యలు తీసుకుంటోందా? అక్కడ ఉన్నటువంటి పిల్లలకు ఆడుకోవడానికి ప్లే గ్రౌండ్స్ లేవు. వాటి గురించి ప్రభుత్వాన్ని సమాధానం చెప్పమనండి. ఒక అఫిలియేషన్ అనే కోర్టు ఆర్డర్ తీసుకొని, ఎక్కడో ఉన్నటువంటి గ్రౌండ్ చూపెడుతూ, ఇక్కడ ఉన్నటువంటి మల్టీ కాంప్లెక్స్, మల్టీ స్టోర్డీ బిల్డింగ్ ఎనిమిది, తొమ్మిది అంతస్తులతో ఉన్నటువంటి సంస్థల మీద ఏమి చర్యలు తీసుకుంటున్నారో వారిని చెప్పమనండి.

ఉ.10.10

శ్రీ డి. మాణిక్యవరప్రసాదరావు : అధ్యక్షా, గౌరవ సభ్యులు లేవనెత్తిన అంశాలను తప్పకుండా పరిశీలిస్తాము. స్పెసిఫిక్‌గా ఫలానా స్కూలు వయొలేట్ చేసిందని, ప్రభుత్వ నిబంధనలను వ్యతిరేకించిందని చెప్పండి. తప్పుంటే, చెబితే తగు చర్య తీసుకుంటామని తెలియజేస్తున్నాను. జనరల్‌గా మాట్లాడవద్దు. స్పెసిఫిక్ ఎలిగేషన్ చూపించండి. స్పెసిఫిక్‌గా మాకు ఒక ఫిర్యాదు ఇస్తే తప్పకుండా చర్యలు తీసుకుంటాము.

శ్రీ ఇ. ప్రతాపరెడ్డి : అధ్యక్షా, ముఖ్యంగా చెప్పేది, కొన్ని విద్యాసంస్థలు దోచుకుంటున్నారు. దీని మీద మొదటిసారిగా గౌరవ ముఖ్యమంత్రి గారు స్పందించి ఫీజుల విషయంలో నియంత్రణ తీసుకువచ్చి, పేద వారికి, మధ్య తరగతి వారి గురించి ఆలోచన చేయడం జరిగింది అధ్యక్షా. కనుక మిమ్మల్ని అడిగేది, వీటి మీద ఒక హౌస్ కమిటీ వేయండి. ఎవరేం చేశారో తెలుస్తుంది. న్యాయం జరుగుతుంది.

మిస్టర్ స్పీకర్ : First you write to the Minister. మెంబర్సుకి ఎవరికైతే ఈ వయొలేషన్ మీద నాలెడ్జి వుందో వారు స్పెసిఫిక్‌గా ఫిర్యాదు చేయండి. He will reply to you. Now, please sit down.

Question No.9 (393) is postponed at the request of the Member.

## రాజంపేట నియోజకవర్గంలోని ఒంటిమిట్ట సరస్సుకు నీరు

ప్రశ్న నెం. 10 (203)

శ్రీ ఎ. అమరనాథరెడ్డి (పలమనేరు)– గౌరవనీయులైన చిన్న తరహా సాగునీరు, ఎత్తిపోతల సాగునీటి శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ;

అ. రూ.4.00 కోట్ల అంచనా వ్యయంతో కడప జిల్లాలోని రాజంపేట వద్ద గల ఒంటిమిట్ట చెరువుకు నీటిని ఎత్తిపోయడం కోసం పెన్నా నది వద్ద లిఫ్ట్‌ను ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం టెండర్లను పిలిచిన విషయం వాస్తవమేనా;

ఆ. ఇప్పటి వరకూ పనులు పూర్తి కాని మాట కూడా వాస్తవమేనా;

ఇ. అయితే, అందుకు గల కారణాలు ఏమిటి;

ఈ. సదరు పనికి తిరిగి టెండర్లను పిలిచే ప్రతిపాదనలు ఏవైనా వున్నాయా;

ఉ. ఎప్పటిలోగా ఈ పనిని పూర్తి చేయడమవుతుంది?

చిన్నతరహా సాగునీరు శాఖ మంత్రి ( శ్రీమతి వి. సునీతా లక్ష్మారెడ్డి ) :

అ. అవునండీ.

ఆ. అవునండీ.

ఇ. స్థల పరిస్థితులను బట్టి పథకం అవసరాలకు సరిపోవు విధంగా సాంకేతిక నిపుణులు సూచించిన ప్రకారం మిగిలిన పనులకు నమూనాలను మార్పు చేయడమయింది. మిగిలిన పనుల కోసం రెండు పర్యాయాలు టెండర్లను పిలవడమయింది. బిడ్డర్ల నుండి ఎటువంటి సమాధానం రాలేదు.

ఈ. పరిపాలక ఆమోదం నిమిత్తం సవరించిన అంచనా ప్రొపోసులో వుంది. ఆ తర్వాత టెండర్లను పిలవడమవుతుంది.

ఉ. 2010 ఖరీఫ్ పంటకు నీటి సరఫరా చేయడం కోసం పథకాన్ని పూర్తి చేయాలని కార్యక్రమాన్ని రూపొందించడమయింది.

శ్రీ ఎ. అమరనాథ రెడ్డి : అధ్యక్షా, రాజంపేట నియోజకవర్గంలో ఈ ఒంటిమిట్ట మండలం చాలా వెనుకబడిన ప్రాం తం. 2000 వ సంవత్సరం నుంచి ఒంటిమిట్ట చెరువుకు పెన్నా నది నుంచి నీరు అందించడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. ముఖ్యంగా రానురాను ఈ ప్రభుత్వానికి వ్యయం కూడా బాగా పెరుగుతోంది. రూ.3 కోట్ల నుంచి దాదాపు రూ.7 కోట్ల వరకూ ఈ అంచనాలు పెరగడం జరిగింది. ఆ చెరువుకు నీరు త్వరగా అందించి రైతులను ఆదుకోవాలని కోరుతున్నాను. అక్కడ సాగునీటికి వేరే ఆధారాలు లేవు. అన్నీ బోర్లతో వ్యవసాయం చేస్తున్నారు. భూగర్భ జలాలు అడుగంటిపోయి, బోర్లలో నీరు రావడం లేదు. ముఖ్యంగా ఈ చెరువుకు నీరు అందించి 1100 ఎకరాల సాగుకు అవకాశం కల్పించాలని మీ ద్వారా గౌ. మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీమతి వి. సునీతా లక్ష్మారెడ్డి : అధ్యక్షా, ఈ ఒంటిమిట్ట చెరువు సామర్థ్యం 1125 ఎకరాలు. అయితే దీని నుంచి కేవలం ప్రతి సంవత్సరం 600 నుంచి 625 ఎకరాలకు మాత్రమే నీరు అందుతోంది. అందువల్ల అక్కడ ఉన్న శాసన సభ్యుల విజ్ఞప్తి మేరకు పెన్నా నది నుంచి ఇన్‌ఫిల్‌ట్రేషన్ బావుల ద్వారా గుట్ట పైకి తీసుకువెళ్లి, అక్కడ నుంచి ప్రెషర్ డెవలప్ చేయడం, గ్రావిటీ ద్వారా, లేక లేకనాపురం గ్రామం నుంచి సప్లయి ద్వారా ఒంటి మిట్ట ట్యాంకుకు మరో 493 ఎకరాలకు నీరు అందించి, గ్యాప్ ఆయకట్టు లభించే విధంగా కార్యక్రమం రూపొందించడం జరిగింది. దీనిలో కొన్ని పనులు ప్రారంభించినప్పటికీ అనుకోని కారణాల వల్ల, సాంకేతిక నిపుణుల సూచనల మేరకు నమూనాలు ఛేంజ్ చేయడం జరిగింది. దీనికోసం 316 లక్షలరూపాయలకు 2000లో శాంక్షను అయిన ఎస్టిమేషను నుంచి 441 లక్షల వరకూ పెరిగిపోయింది. అయితే అప్పుడున్న కాంట్రాక్టరుకు ఎన్నిసార్లు నోటీసు ఇచ్చినప్పటికీ పని చేయకపోవడం వల్ల అతడిని టెర్మినేట్ చేసి, మళ్లీ టెండర్లు

పిలవడం జరిగింది. రెండు సార్లు టెండర్లు పిలిచినప్పటికీ రెస్పాన్సు రాలేదు. దీనిలో లిఫ్ట్ పథకం కాబట్టి ఎపిఎస్ఐడిసి వారి సూచనల మేరకు గ్రావిటీ మెయిన్, సప్లయ్ ఛానల్ సామర్ధ్యం పెంచడం జరిగింది. అప్పటికీ, ఇప్పటికీ ల్యాండ్ ఎక్విజిషన్, మెషినరీ ఛార్జీలు పెరగడం వల్ల దాదాపు దాని కాస్టు రూ.7 కోట్ల 64 లక్షలు అయింది. దాని శాంక్షను ప్రాసెస్‌లో వుంది. శాంక్షను కాగానే 2010 ఖరీఫ్ సీజనుకు నీరు అందించే కార్యక్రమం రూపొందించడం జరిగింది. ముఖ్యంగా జలయజ్ఞంలో భాగంగా ముఖ్యమంత్రి రాజశేఖర రెడ్డి గారి సహకారంతో చిన్న నీటి పారుదలను ఇవ్వడం జరిగింది. దానిలో భాగంగా వెనుకబడిన ప్రాంతాలకు మైనర్ ఇరిగేషన్ ట్యాంకుల ద్వారా ....

మిస్టర్ స్పీకర్ : టెండర్సు మళ్లీ పిలుస్తున్నారా లేదా?

శ్రీమతి వి. సునీతా లక్ష్మారెడ్డి : శాంక్షను ప్రాసెస్‌లో వుంది. శాంక్షను రాగానే 2010 ఖరీఫ్ నాటికి ఈ కార్యక్రమం కంప్లీట్ చేసే ప్రయత్నం జరుగుతుందని గౌరవ శాసన సభ్యులకు మనవి చేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ : 10 గంటలకు క్వశ్చనవర్ పూర్తి చేయాలనుకున్నాము. ఇప్పుడు 10.15 అయింది. It is good beginning. సభ్యులంతా ఇలా కోఆపరేట్ చేస్తే 10 గంటలకే పూర్తి చేసుకోవచ్చు.
Now let us take up Condolence Motions.

## సంతాప తీర్మానములు

### 1. ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ సభ్యులు శ్రీ ఇ.అయ్యపు రెడ్డి మృతి పట్ల

1. "This House places its deep sense of sorrow at the demise of Sri Erasu Ayyapu Reddy, former Member of Andhra Pradesh Legislative Assembly and conveys its sympathy to the Members of the bereaved family".

Sri Erasu Ayyapu Reddy born in 1923 in Gadigarevula Village, Nandyal Taluk, in Kurnool District. He represented four times to the Legislative Assembly from Nandikotkur during 1955-62, from Midthur during 1962-67, and from Panyam during 1972-78 and 1978-83. He served as a Minister in the Cabinet of Sri T.Anjaiah. He was elected to Lok Sabha in 1984 from Kurnool Constituency. He was a great Parliamentarian and worked hard for solving the problems of Srisailam flood victims. He strived hard for the development of his Constituency.

He was 86 years. He passed away on 27th June, 2009.

### 2. ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ సభ్యులు శ్రీ సయ్యద్ రహమత్ మృతి పట్ల

2. "This House places its deep sense of sorrow at the demise of Sri Syed Rahmat Ali, former Member of Andhra Pradesh Legislative Assembly and conveys its sympathy to the Members of the bereaved family".

Sri Syed Rahmat Ali was born on 23rd November 1930, in Hyderabad. He represented to the Legislative Assembly from Asifnagar Constituency during 1974-78,

and worked as a Deputy Speaker. He was elected to Rajya Sabha during 1980-85 and worked in several Committees. He has contributed a lot for the development of his Constituency.

He was 78 years. He passed away on June 29th, 2009.

## 3. ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ సభ్యులు శ్రీ గోడెం రామారావు మృతి పట్ల

3. “This House places its deep sense of sorrow at the demise of Sri Godem Rama Rao, former Member of Andhra Pradesh Legislative Assembly and conveys its sympathy to the Members of the bereaved family”.

Sri Godem Rama Rao born on 2nd July, 1932 in Boath Taluk of Adilabad District. He represented twice to the Legislative Assembly from Boath Constituency during 1985-89 and 1989-94. He served as a Minister for Tribal Welfare in the Cabinet of Sri N.T. Rama Rao. He contributed a lot for the development of his Constituency.

He was 77 years. He died on 11th July, 2009.

Let us observe two minutes silence as a mark of respect to the departed souls.

(Then the House observed two minutes silence.)

Tea break for 15 minutes.

(Then the House adjourned at 10.19 a.m. for a tea break.)

(The House re assembled at 10.43 a.m. after tea break with the Hon'ble Speaker in the Chair)

MR.SPEAKER: All the Papers are included in the agenda are deemed to have been laid on the Table of the House.

## సభా సకమక్షమునందు  ఉంచబడిన పత్రములు

1. "A copy of the Andhra Pradesh Land Reforms (Ceiling on Agricultural Holdings) (Amendment) Ordinance, 2009 (A.P.Ordinance No.2 of 2009), as required under Clause 2 (a) of article 213 of the Constitution of India.
2. "A copy of the Andhra Pradesh Educational Institutions (Regulation of Admissions and Prohibition of Capitation Fee) (Amendment) Ordinance, 2009 (A.P.Ordinance No.3 of 2009), as required under Clause 2(a) of article 213 of the Constitution of India.
3. A copy of the 35th Annual Report of the Andhra Pradesh Industrial Infrastructure Corporation Limited for the year 2007-08, as required under Section 619-A(3) of the Companies Act, 1956.
4. A copy of the Annual Report of the Andhra Pradesh Commission for Backward Classes for the year 2007-2008, as required under Section 15 of the Andhra Pradesh Commission for Backward Classes Act, 1993.
5. A copy of the 46th Annual Administration Report of the Andhra Pradesh State Road Transport Corporation for the year 2005-06, as required under Section 35(3) of the Road Transport Corporation Act, 1950.
6. A copy of the 31st Annual Report of the Andhra Pradesh Meat Development Corporation Limited for the year 2007-2008, as required under Section 619-A of the Companies Act, 1956.
7. A copy of the 33rd Annual Report of the Andhra Pradesh State Film Television and Theatre Development Corporation Limited for the year 2007-2008, as required under Section 619-A of the Companies Act, 1956.
8. A copy of the 37th Annual Report of the Andhra Pradesh State Police Housing Corporation Limited for the year 2007-2008, as required under Section 619-A (3) of the Companies Act, 1956, together with the comments of the Comptroller and Auditor General of India for the year ended 31st March, 2008.

## సభా సమక్షమునందు  పెట్టబడిన పత్రము

"A copy of the Report on the decisions of the Business Advisory Committee taken at its meeting held on 24th July, 2009."

Now, let us take up Zero Hour.

## జీరో అవర్

శ్రీ ఆర్. చంద్రశేఖర్‌రెడ్డి (వనపర్తి) : అధ్యక్షా, నాకు మాట్లాడ్డానికి అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదములు.

మిస్టర్ స్పీకర్ : జీరోఅవర్‌లో మంత్రులు సమాధానం ఇవ్వరు. జీరో అవర్‌లో సభ్యులు రెయిజ్ చేసిన అంశంపై పది రోజుల్లో సమాధానం సభ్యునికి వచ్చే విధంగా ఏర్పాట్లు చేయమని మేము ప్రభుత్వానికి చెప్పడం జరిగింది. సభలో అన్ని పార్టీలకు సంబంధించిన సీనియర్ సభ్యులు ఉన్నారు. కాబట్టి, జీరో అవర్‌కి సంబంధించిన అంశంపై 'సభలో మంత్రులు వెంటనే సమాధానం చెప్పాలని' సభ్యులు ఇన్‌సిస్ట్ చేయరాదని కోరుతున్నాను.

శ్రీ ఆర్. చంద్రశేఖర్‌రెడ్డి: సమాధానం మాకు ఇప్పిస్తే సంతోషిస్తాము. మంత్రులచే ఇక్కడ కూడా సమాధానం ఇప్పిస్తే మరీ సంతోషిస్తాము.

మిస్టర్ స్పీకర్ : సభ్యులకు సమాధానం పంపే విధంగా చూసేందుకు ఇక్కడ ఒక అధికారిని ప్రత్యేకంగా నియమించాము. వారు మానిటర్ చేసి మీకు సమాధానం పంపిస్తారు.

శ్రీ ఆర్. చంద్రశేఖర్‌రెడ్డి : అధ్యక్షా మన రాష్ట్రంలో వివిధ కారణాలతో అనేక ఎత్తిపోతల పథకాలు డిఫంక్ట్ అయి ఉన్నాయి. నా నియోజకవర్గమైన వనపర్తిలో, పెబ్బేరు మండలం నేషనల్ హైవే7 పై ఉంది. మహాభూపాలసముద్రం అనే ఒక చెరువుకి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ ఆనాటి ప్రభుత్వంలో పూర్తి కాబడి పనిచేస్తుండేది. గత రెండున్నర సంవత్సరాలుగా అది రిపేర్స్‌కి నోచుకోక నిరుపయోగంగా ఉంది. ఇది మల్టీ పర్పస్ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్. పెబ్బేరు మండల కేంద్రానికి త్రాగునీటి వసతి దీని నుండి కల్పించేందుకు ఇటీవల ప్రభుత్వం ఒక కోటి రూపాయలు ఇచ్చి ఫిల్టర్ బెడ్స్‌ని ఏర్పాటు చేసింది. ఈ మల్టీ పర్పస్ స్కీమ్ నేడు డీఫంక్ట్ అయింది. పది లక్షల రూపాయలతో రీపేర్స్ చేయిస్తే అది పని చేసే అవకాశం ఉంటుందని నేను మంత్రిగార్కి చెప్పడం జరిగింది. అది అనేక కారణాలవల్ల నేడు నిరుపయోగంగా ఉంది. త్రాగు నీటికి మా జిల్లాలోని ప్రజలు అనేక ఇబ్బందులకు గురౌతున్నారు. త్రాగునీటికి ఆధారంగా ఉన్న ఈ లిఫ్ట్ ఇరిగేషన్‌ని వెంటనే పూర్తి చేయాలని, రీపేర్స్ నిమిత్తం సొమ్మును విడుదల చేసి యుద్ధ ప్రాతిపదికపై రెస్టోర్ చేయాలని కోరుతున్నాను.

మా జిల్లలో 'కొండదొడ్డి లిఫ్ట్ ఇరిగేషన్' వంటి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్స్ చాలా పెండింగ్ ఉన్నాయి. వీటి విషయంలో వెంటనే చర్యలు తీసుకొనే విధంగా తమరు ఆదేశించాలని కోరుతున్నాను.

శ్రీమతి వి. సునితా లక్ష్మారెడ్డి : గౌరవ సభ్యులు చెప్పిన అంశాన్ని నోట్ చేసుకోవడం జరిగింది. చర్యలు చేపడతాం.

మిస్టర్ స్పీకర్ : జీరో అవర్‌లో ప్రస్తావించదలచిన సభ్యులు, వారు ప్రస్తావించదలచిన అంశాన్ని స్పష్టంగా వ్రాసి నాకు పంపించండి.

శ్రీ బండారు సత్యానందరావు (కొత్తపేట): అధ్యక్షా, రేషన్ కార్డుల మంజూరుకి సంబంధించిన అంశాన్ని నేను పౌర సరఫరాల శాఖ మంత్రి గారి దృష్టికి తీసుకు వస్తున్నాను. ఎన్నికల ముందు చాలా మంది పేద ప్రజలకు రేషన్ కార్డులు మంజూరు చేయు నిమిత్తం అప్లికేషన్స్‌ని తీసుకొన్నారు. 'ఐరిష్ ' క్యాప్చర్ చేసి, ప్రింటవుట్స్ ఇచ్చే సమయంలో ఎన్నికల నోటిఫికేషన్ వెలువడడం, ఎన్నికల కోడ్ దృష్ట్యా ఆ రేషన్ కార్డుల జారీ ప్రక్రియను ఆపివేయడం జరిగింది. ప్రతి మండలంలో వెయ్యి నుండి 1500 మంది వరకు వైట్ కార్డుల కోసం ఎదురు చూస్తున్నారు. ఈ కార్డులను వెంటనే మంజూరు చేయాలని మీ ద్వారా మంత్రి గార్ని కోరుతున్నాను. పింక్ కార్డు నుండి వైట్ కార్డ్ గా మార్చు నిమిత్తం, కొంతమంది నుండి ధరఖాస్తులను ఆనాడు అధికారులు తీసుకోవడం జరిగింది. వాటిని కూడా మంజూరు చేయాలని కోరుతున్నాను.

ప్రభుత్వం బోగస్ కార్డులను ఏరివేయాలని ఈనాడు నిర్ణయం తీసుకొంది. బోగస్ కార్డులను ఏరి వేసే ముందుగానే అర్హులైన పేదలకు ఎన్నికల ముందు కార్డులు ఇస్తామని, ఐరిష్ తీసి ప్రింట్ అవుట్ తీసి, కార్డులు మంజూరు చేసే ముందు ఇవ్వకుండా ఏవయితే ఆపేశారో అటువంటి వారికి ఈ కార్డులను పంపిణీ చేసిన తరువాతే బోగస్ కార్డుల ఏరివేతకు నిర్ణయం తీసుకొంటే బాగుంటుందని మీద్వారా గౌరవ మంత్రి గార్కి తెలియజేస్తున్నాను.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ : అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన అంశాన్నినోట్ చేసుకొన్నాను. సంబంధిత మంత్రి గార్కి పంపించి సమాధానం పంపిస్తాము.

శ్రీ జి. అరవిందరెడ్డి : అధ్యక్షా, అదిలాబాద్ జిల్లా మంచిర్యాల నియోజకవర్గం గోదావరి నది ఒడ్డు మీద ఉంది. ప్రతి గ్రామం లో వాటర్ ట్యాంకులు ఉన్నాయి. వీటికి బోర్ వెల్స్, ఓపెన్ వెల్స్ వాటర్ సోర్సుగా ఉన్నాయి. గోదావరి నది నుండి 10 కి.మీల లోపే గ్రామాలు ఉన్నాయని తెలియజేస్తున్నాను. ఎండా కాలంలో ఈ వాటర్ ట్యాంకులను నింపే సోర్సెస్ అన్నీ ఎండి పోతున్నాయి. త్రాగునీటికి చాలా ఇబ్బంది ఏర్పడుతోంది. ఈ గోదావరి జలాలను వందల కి.మీ.ల దూరంలో ఉన్న హైదరాబాద్‌కి తీసుకువెళుతున్నారు. గోదావరి ఒడ్డున ఉన్న మా నియోజకవర్గానికి మాత్రం నీరు దొరకడం లేదు. గోదావరి ఒడ్డున ఉన్న అన్ని గ్రామాల్లో వాటర్ ట్యాంకులు ఉన్నాయి. ఈ వాటర్ ట్యాంకులన్నింటినీ గోదావరి జలాలతో నింపితే, మా నియోజకవర్గ ప్రజలు గోదావరి నీటిని త్రాగుతారు. ఎల్లంపల్లి ప్రాజెక్టు క్రింద సబ్‌మెర్జబుల్ గ్రామాలు ఏవైతే ఉన్నాయో అక్కడ కూడా రిహాబిలిటేషన్ కార్యక్రమం క్రింద వాటర్ ట్యాంకులు కడుతున్నారు. సోర్సు మళ్లీ ఓపెన్ వెల్స్, బోర్ వెల్స్ మాత్రమే ఉన్నాయి.

ఉ. 10.50

ఏ నీళ్లతో వాళ్ల ఊర్లు మునుగుతున్నాయో అవే నీళ్లు వారు త్రాగేలా చేస్తే వారు అదృష్టవంతులు అవుతారు అధ్యక్షా. Please see to it that drinking water should be Godavari water. Thank you.

శ్రీ పి. విశ్వరూపు : నోట్ చేసుకున్నాము. తప్పకుండా చర్యలు తీసుకుంటాము.

جناب سید احمد پاشاہ قادری: جناب اسپیکر صاحب! ایک اہم مسئلہ کی طرف آپ کی توجہ دلانا چاہتا ہوں۔ راجو گاندھی انٹرنیشنل ایر پورٹ شمس آباد پر مسجد عمر فاروق کو دوبارہ اسی مقام پر تعمیر کرنے کیلئے ایوان میں وعدہ کیا گیا تھا اور آج تک اس کی تکمیل نہیں ہوئی۔ ہمارا مطالبہ ہیکہ اس کے متبادل جوز مین کی نشان دہی کی گئی ہے وہ نا قابل قبول ہے اس لئے مسجد کو اسی مقام پر تعمیر کرنا بہتر رہتا ہے اور ضروری ہوتا ہے۔ میں اس سلسلہ میں کہنا چاہتا ہوں کہ حکومت علماء، مشائقین کا اجلاس طلب کرے اور واضح طور پر اسی مقام پر مسجد کی تعمیر کا اعلان کرے تا کہ مسلمانوں میں پھیلی ہوئی بیچینی دور ہو سکے۔ ساتھ ساتھ آندھرا پردیش کے مختلف اضلاع میں خصوصاً آدل آباد، نظام آباد کے ضلعوں میں روڈ وائنڈ نگ کے عنوان پر مساجد کو ہٹانے اور مساجد کو شہید کرنے کی بہت کوشش کی جارہی ہے مسجدوں کو نوٹس دی جارہی ہے ضلع کلکٹرس کی طرف سے ایک بات واضح طور پر ہم کہنا چاہتے ہے کہ جہاں مسجد تعمیر ہوتی ہے وہ قیامت تک اس مقام کو مسجد ہی کہتے ہے اور اس مقام کو کبھی بھی ہٹایا نہیں جا سکتا۔ لہذا حکومت کا کام ہے کہ روڈ وائند نگ کے عنوان پر جو مساجد کو نوٹس دی گئی ہے اس سے دسطبرداری اختیار کرے اور سختی سے اضلاع کے کلکٹرس کو اور آر۔ ایل۔ وی۔ کے ہائی وے کے تمام اہدیداروں کو ہدایت دے کہ مسجدوں کو بغیر اس کو ہٹائے کہ متبادل راستہ نکالے اور مساجد کا تحفظ یقینی بنائے۔ میں آپ سے کہنا چاہتا ہونکہ جب حیدرآباد کارپوریشن میں مجلس اتحاد المسلمین کی میجارٹی تھی ہم نے عبادت گاہوں کے تحفظ کے لئے پالیسی کا اعلان کیا تھا کہ مسجد، مندر، گرجہ، اشورخانے اور درگاہیں ایسے چیزوں کو ہٹائے بغیر ہم روڈ وائنڈ نگ کا کام کرینگیں۔ اسی پالیسی کو حکومت کو چاہئے کہ اپنائے کسی بھی مذہبی مقامات کو ہٹانے کی کوشش نا کرے۔ میں آپ سے آخر میں کہنا چاہتا ہوں کہ مساجد کے تحفظ کے لئے حکومت واضح طور پر اور سختی سے ہدایت دے کہ کسی بھی مسجد کو ہٹائے بغیر وہ روڈ وائنڈ نگ کا کام انجام دے۔ شکریہ۔

శ్రీ కన్నా లక్ష్మీ నారాయణ : అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను. సంబంధిత మంత్రి గారికి పంపించి, వారి ద్వారా సమాధానం పంపిస్తాము.

శ్రీ కె. సాంబశివ రావు (కొత్తగూడెం): అధ్యక్షా, రాష్ట్రంలో పాత్రికేయులపైన జరుగుతున్నటువంటి దాడుల గురించి నేను ప్రస్తావన చేయదలచుకున్నాను. ముఖ్యంగా యిటీవల కాలంలో అంటే గత రెండు సంవత్సరాల కాలంలో దాదాపు 60 దాడులు పాత్రికేయులపై జరిగినట్లుగా అనేక పోలీసు స్టేషన్సులో ఫిర్యాదులు కూడా నమోదు అయ్యాయి. ప్రత్యేకించి మొన్న వారం రోజుల క్రితం కృష్ణా జిల్లా పెనుములూరు మండలం,

గంగూరు గ్రామంలో సాక్షాత్తూ మంత్రి గారే , ఆయన, ఆయన అనుచరుడూ పాత్రికేయునిపై దాడికి పాల్పడటం,అప్పుడు అక్కడున్న పాత్రికేయుడు డిఎస్‌పి గారి జీపులో పారిపోయి తలదాచుకోవడం జరిగిన సందర్భంలో ఆయనను వెంటపడి కొట్టడం వంటి ఘటనను గురించి తమ దృష్టికి తీసుకు వస్తున్నాను. అంతకు ముందే అనంతపురం జిల్లా, తాడిపత్రిలో ఒక ప్రముఖ నాయకునికి మంత్రి పదవి రాలేదనే కారణంతో సాక్షి కార్యాలయంపై దాడి జరగడం, ఆ దాడిలో పెట్రోలు కూడా పోసి తగలబెట్టడం, ఆ ఘటనలో రాజ శేఖరనే పాత్రికేయునిపై ఆ పెట్రోలు పడి అంటుకుని 10, 14 రోజుల తర్వాత అతను చనిపోవడం జరిగింది. గోదావరి జిల్లా అమలాపురంలో కూడా గతంలో వున్నటువంటి మంత్రి గారు యిదే పద్ధతిలో దాడి చేయడం జరిగింది. అదే విధంగా కడప జిల్లాలోనూ, తిరుపతి లోనూ ఘటనలు జరిగాయి. ఇంకా అనేక చోట్ల ఈ విధమైన ఘటనలు జరుగుతున్నాయి. పాత్రికేయులకు కనీస రక్షణ లేని పరిస్థితులను మనం చూస్తున్నాము.

ముఖ్యంగా గ్రామాలలో మఫిసిల్ రిపోర్టర్లు 25 వేల మంది పని చేస్తున్నారు. వారికి కనీస వేతనాలు లేవు. కనీస వేతనాలు లేకపోగా, యిటువంటి దౌర్జన్యాలు బాధ్యత గలిగిన వారి పరంగా, ప్రభుత్వంలో పని చేస్తున్న వారి పరంగా, రాజకీయ నాయకుల పరంగా జరుగుతున్నాయి. ఈ విధమైన దాడులే కాకుండా, వారిని అడ్డు పెట్టుకుని అసాంఘిక శక్తులు, అధికారులు, అన్ని వర్గాల వారు కూడా పాత్రికేయులపై దాడులు చేస్తున్నారు. నేను కూడా రిపోర్టరును. బేసికల్‌గా నా కెరియర్ రిపోర్టరుగా ప్రారంభం అయింది. కాబటి, నైతిక బాధ్యతను నేను స్వీకరిస్తున్నాను. మరి వీరి పైన ఏం యాక్షన్ తీసుకుంటున్నారు? లేకపోతే యిటువంటి చర్యలను అరికట్టడానికి ఒక కఠిన తరమైనటువంటి చట్టాన్నే లేక ఒక ఆర్డినెన్సునో ప్రపోజ్ చేసి దానిని చట్ట రూపంలో తీసుకు వస్తే బాగుంటుందని నేను సజెస్ట్ చేస్తున్నాను. ముఖ్యంగా మొన్న పెనుమునూరులో జరిగిన ఘటనపై ఏమి యాక్షన్ తీసుకున్నారో తెలియజేయవలసిందిగా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీమతి పి. సబిత : అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన విషయాలను నోట్ చేసుకోవడం జరిగింది. సంబంధిత రిపోర్టును తెప్పించుకుని తగు చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ జి. కిషన్ రెడ్డి (అంబర్‌పేట): అధ్యక్షా, గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ ఎన్నికలు జరగనున్నాయి. ఇందులో ఈ ఎన్నికలకు సంబంధించి అనేక అవకతవకలు జరుగుతున్నాయి. బి.సి. జనాభా సేకరణలోకూడా అనేక అవకతవకలు జరిగాయి. ఇందులో ఎక్కడా కూడా శాస్త్రీయత లేదు. తప్పుల తడకలు జరిగాయి. భర్తను బి.సి. గా, భార్యను ఓ.సీ.గా , కొడుకును బి.సి. గా, తండ్రిని ఓ.సి.గా చూపారు. ఈ విధంగా అనేక అవకతవకలు ఈ ఎన్నికలలో జరుగుతున్నాయి.

అలాగే డివిజన్ల సరిహద్దులను నిర్ణయించడంలో కూడా అనేక అవకతవకలు జరుగుతున్నాయి. ఒక డివిజనులో 12 వేల ఓట్లు, ఒక డివిజనులో 90 వేలు ఓట్లు వుంటున్నాయి. ఇది చాలా అశాస్త్రీయంగా వుంది. ఒక డివిజనులో 12 వేల ఓట్లు, ఒకడివిజనులో 90 వేల ఓట్లతో ఈ రోజు ఎన్నికలు నిర్వహిస్తున్నారు.

విద్య, ఉపాధుల కోసం ముస్లిమ్ రిజర్వేషన్లు కూడా ఈ రోజు స్థానిక సంస్థలు రావడం మూలంగా ఈ రోజు బిసి లకు కేటాయించిన 150 సీట్లలో 33 శాతం , 50 సీట్లు ఏవైతే వున్నాయో అందులో కూడా ఈ రోజు ముస్లిమ్స్ పోటీ చేసే విధంగా వున్నాయి. ఈ రోజు ఈ విషయమై బిసిలు అందరూ ఆందోళన

చెందుతున్నారు. వాళ్లకు చట్ట బద్ధమైన రిజర్వేషన్సు రాకుండా అన్యాయం జరుగుతున్నదనే విషయంలో బాధపడుతున్నారు. కాబట్టి ఈ విషయమై ప్రభుత్వం పునరాలోచన చేసి ఈ బిసి సీట్లు నిర్ణయించడంలో గాని, డివిజన్సు సరిహద్దుల నిర్ణయంలో గాని, మహిళల సీట్లు నిర్ణయించడంలోగాని పునరాలోచన చేసి తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. బిసిలకు రిజర్వేషన్సు యివ్వడంలో ముస్లిమ్స్ పోటీ చేయడంలో కూడా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంలో కూడా ప్రభుత్వం పునరాలోచన చేయవలసిందిగా నేను తమ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

SRI GADE VENKAT REDDY: Speaker Sir, the matter is pending before the Court now. The Hon'ble Member should not raise this issue at this stage. I have noted the contents. But, anyhow I can say that reservation policy is very good so far as the Government is concerned.

ఉ.11.00

శ్రీ జె. రంగారెడ్డి(మిర్యాలగూడ): ప్రైవేటు పాఠశాలలో చదువుకునే విద్యార్థులు, వారి తల్లిదండ్రులు రాష్ట్రవ్యాప్తంగా పెద్దయెత్తున ఆందోళన చేసిన ఫలితంగా ప్రభుత్వం ముగ్గురితో ఒక కమిటీని వేయటం జరిగింది. ఇంటర్మీడియెట్ కమీషనర్ లవ్ అగర్వాల్, హైదరాబాద్ కలెక్టర్ నవీన్ మిట్టల్, యాజమాన్యం తరపున నారాయణరెడ్డిగారిని కమిటీలో తీసుకోవటం జరిగింది. ప్రత్యేకంగా జూబ్లీహాల్‌లో హియరింగ్ జరిపారు. ఈ కమిటీలో విద్యార్థిసంఘాలనుండిగాని, ప్రజాప్రతినిధులనుగాని తీసుకోలేదు. ప్రైవేటు పాఠశాలలో 30,000 నుండి 60,000 వరకు ఫీజులు వసూలు చేయటం జరుగుతోంది. ప్రైవేటు పాఠశాలలవారు ప్రత్యేకంగా వారికి వారే నిర్ణయించుకుని చాలా పెద్దయెత్తున ఫీజులు వసూలుచేస్తున్నారు. వీటిని నియంత్రించటానికి ఒక ప్రత్యేక చట్టాన్ని తీసుకురావలసిన అవసరం ఉన్నది. ఇంజనీరింగ్, మెడికల్ కాలేజ్‌లేకాకుండా డిగ్రీ కాలేజ్‌లలో కూడా లక్షల రూపాయలు డొనేషన్ల రూపంలో వసూలుచేస్తున్నారు. ఫీజులువేరుగా, డొనేషన్లు వేరుగా వసూలుచేస్తున్నారు. ప్రైవేట్ పాఠశాలల్లోగాని, కాలేజ్‌లలోగాని వసూలుచేసే డొనేషన్స్‌ను నియంత్రించటానికి ప్రత్యేకమైన ఒక చట్టం ఉన్నట్లయితే కంట్రోల్ అయ్యే అవకాశం ఉన్నది. మీరు వేసిన కమిటి ప్రైవేటు పాఠశాలలకు, అన్ని కాలేజ్‌లకు వర్తించేవిధంగా చూడాలి. ప్రజాప్రతినిధులు, విద్యార్థిసంఘం ప్రతినిధులు కూడా ఈ కమిటీలో ఉంటే బాగుంటుంది. ఏ సంవత్సరం ఎంత ఫీజు, ఎంత డొనేషన్ వసూలుచేస్తున్నారనే విషయమై ఆయా పాఠశాలల్లో, కాలేజ్‌లలో ఒక లిస్ట్ పెట్టాలి. ఆ లిస్ట్ కమిటివారు పరిశీలించాలి. అప్పుడు మాత్రమే ఒళ్లు దగ్గరపెట్టుకుని జాగ్రత్తగా ఫీజలు వసూలుచేస్తారు. అప్పుడే విద్యార్థులకు కొంతైనా న్యాయం జరుగుతుంది. ఈ విషయమై ఇదే సెషన్‌లో ఒక చట్టం తీసుకురావటం అవసరమని భావిస్తున్నాను.

శ్రీ డి. మాణిక్యవర ప్రసాదరావు : అధ్యక్షా, గౌరవసభ్యులు తెలియచేసిన అంశాలు నోట్‌చేసుకున్నాను. వారికి తగిన సమాచారం అందచేస్తాను.

శ్రీమతి బి. ఉషారాణి(పాలకొల్లు): అధ్యక్షా, గల్ఫ్ బాధితులగురించి చర్చ జరిగింది. ఇదే సమస్య మా నియోజకవర్గంలో కూడా ఉంది. పొట్టకూటికోసం గల్ఫ్‌కు వెళ్లి అక్కడ యాక్సిడెంట్‌లో చనిపోయిన చాలామంది బాధితులు మా పాలకొల్లు నియోజకవర్గంలో ఉన్నారు. ఇద్దరు బాధితులు అక్కడ చనిపోతే నేను స్పెషల్ ఇంట్రెస్ట్ తీసుకుని కొంత ఖర్చుచేసి వారి డెడ్ బాడీస్ తెప్పించటం జరిగింది. ఇంకొక మహిళ కూడా పనికోసం మస్కట్

వెళ్లింది. అక్కడ ఎన్నో హింసలపాలైనది. బిల్డింగ్ పైనుండి ఆమెను క్రిందకు పడేశారు. బ్యాక్‌బోన్, సైడ్‌బోన్స్ విరిగిపోయాయి. ఆపరేషన్ చేయించుకోవటానికి వెళితే అక్కడి డాక్టర్స్ ఆ అమ్మాయి కిడ్నీ తీసేశారు. ఆ అమ్మాయి ఏ పనీ చేయలేకపోతోంది. అక్కడి డాక్టర్స్ కూడా వారిని హింసిస్తున్నారు. అక్కడ పనిచేసే డ్రైవర్ ఒకతను యాక్సిడెంట్‌లో చనిపోయాడు. అతని భార్యాపిల్లలు ఉపాధిలేక చాలా అవస్థలు పడుతున్నారు. ఇటువంటి వారందరికీ కాంపెన్‌సేషన్ ఇప్పించాలని కోరుతున్నాను. మన రాష్ట్రంనుండి గల్ఫ్ మరియు ఇతర దేశాలకు వెళ్లేవారి పాస్‌పోర్ట్ తాలూకూ వివరాలతోపాటు రిజిస్ట్రేషన్ కూడా ఏర్పాటుచేస్తే అసలు మన దేశం నుండి ఎవరెవరు, ఎంతమంది బయటకు వెళుతున్నారు, అక్కడ వారు ఏయే బాధలుపడుతున్నారు అనేది అర్ధమౌతుంది. వారు దురదృష్టకర పరిస్థితుల్లో చనిపోతే మనం తగిన సహాయం చేయటానికి అవకాశం ఉంటుంది. మానవతా దృక్పథంతో ఇవన్నీ ఆలోచించి మన దేశ ప్రజలను కాపాడుకోవలసిన అవసరం ఉన్నది. అటువంటివారికి ఏదైనా కాంపెన్‌సేషన్ ఇప్పించాలని కోరుతున్నాను. సంబంధిత మంత్రివర్యులు, మన ప్రభుత్వం ఈ విషయంలో శ్రద్ధ తీసుకోవాలని, కాంపెన్‌సేషన్ ఇప్పించాలని కోరుతున్నాను.

శ్రీ డి. శ్రీధర్‌బాబు: అధ్యక్షా, గౌరవసభ్యులు చెప్పిన విషయాలను నోట్‌చేసుకున్నాను. తగు చర్యలు తీసుకుని గౌరవసభ్యులకు తెలియచేయటం జరుగుతుంది.

శ్రీ కె. లక్ష్మారెడ్డి(మేడ్చల్): అధ్యక్షా, మా మేడ్చల్ కాన్‌స్టిట్యుయెన్సీలో చాలా సంవత్సరాలనుండి, సుమారు 20 సంవత్సరాలనుండి, వివిధ రాష్ట్రాల మరియు ప్రాంతాల ప్రజలు నివసిస్తున్నారు. పోయిన ప్రభుత్వం వారిగురించి అసలు పట్టించుకోలేదు. గౌరవ ముఖ్యమంత్రిగారు పెద్ద హృదయంతో మా కాన్‌స్టిట్యుయెన్సీలో ఇళ్లు, పట్టా ఉన్న వారందరికీ రెగ్యులరైజ్ చేయటానికి ఒప్పుకున్నారు. అందుకు వారికి కృతజ్ఞతలు తెలియచేస్తున్నాను. సుమారు 20 సంవత్సరాలనుండి వారు పడుతున్న కష్టానికి త్వరలో పరిష్కారం లభింపచేయాలని కోరుతున్నాను. అభద్రతాభావంలో ఉన్న వారిని భద్రతాభావంలోకి తీసుకురావాలని మీద్వారా మనవిచేస్తున్నాను. అది మీరు చూసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ: గౌరవసభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను.

## 2009-2010 సంవత్సరానికి ఆదాయ – వ్యయ పట్టిక (బడ్జెటు)

## 2009-2010 సంవత్సరానికి ఆదాయ – వ్యయ పట్టిక (బడ్జెటు) పై మొదటి రోజు సాధారణ చర్చ

MR. SPEAKER: Now General Discussion on Budget. Gali Muddukrishnama Naidugaru will initiate the discussion. Out of 10 hours, Telugu Desam's time is earmarked to 3 hours 15 minutes. ఎంతమంది మాట్లాడతారో అంతమంది ఆ టైమ్‌లోపలే మాట్లాడాలి.

శ్రీ గాలి ముద్దుకృష్ణమనాయుడు: అధ్యక్షా, క్రొత్తగా ఏర్పడిన ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై ప్రసంగించే అవకాశం మా పార్టీ తరపున ఈరోజు నాకు కల్పించినందుకు మా నాయకునికి, మా శాసనసభ్యులకు ధన్యవాదాలు తెలియచేసుకుంటున్నాను. అదేవిధంగా అవకాశం కల్పించినందుకు మీకు కూడా ధన్యవాదాలు తెలియచేసుకుంటున్నాను. రోశయ్యగారు ప్రవేశపెట్టిన ఈ బడ్జెట్‌గురించి మీకు అందరకు తెలుసు, పత్రికలన్నీ వ్రాశాయి. రోశయ్యగారు 15 పర్యాయాలు బడ్జెట్ ప్రవేశపెట్టారని, ఈ దేశంలో వీరభద్రసింగ్, రాష్ట్రంలో కాసు బ్రహ్మానందరెడ్డిగారితో సమానంగా బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన ఘనత వారికే దక్కిందని చెప్పారు. ఈ సందర్భంగా వారిని సభాముఖంగా అభినందిస్తున్నాను. వచ్చే నాలుగేళ్లు కూడా బడ్జెట్ వారే ప్రవేశపెట్టి ప్రథమస్థానంలోకి వచ్చి రికార్డ్ సృష్టించాలని భగవంతుని ప్రార్థిస్తున్నాను. ఆ అవకాశం కూడా వారికి ఇవ్వాలని భగవంతుని ప్రార్థిస్తున్నాను. ఏ ముఖ్యమంత్రి ఉన్నప్పటికీ, రెండవ స్థానంలో వారే ఉంటూ వచ్చారు. ఫైనాన్స్ మినిష్టర్ పోర్ట్‌ఫోలియో వారే దక్కించుకుంటున్నారు. ముఖ్యమంత్రులు మారినా వారు మారరు. వారి పోస్ట్ మాత్రం పర్మనెంట్‌గా ఉంటోంది. చెన్నారెడ్డిగారినుండి రాజశేఖరరెడ్డిగారిదాకా కాంగ్రెస్ ప్రభుత్వంలో వారే ఫైనాన్స్ మినిష్టర్‌గా కొనసాగుతున్నారు. చాలా సంతోషకరం. ఆ పార్టీవారు వారికి ఆ అవకాశం కల్పించినందుకు చాలా సంతోషం. వారు వయసులో నాకంటే పెద్దవారు. వారు ప్రవేశపెట్టిన బడ్జెట్ చాలా గొప్పగా ఉంటుంది, 15 పర్యాయాలు బడ్జెట్ ప్రవేశపెట్టిన వ్యక్తి ప్రవేశపెట్టే బడ్జెట్ చాలా ఎక్సలెంట్‌గా ఉంటుంది, వాస్తవాలకు అనుగుణంగా ఉంటుంది, ప్రజలకు బాగా ఉపయోగపడేవిధంగా ఉంటుందని నేను చాలా ఊహించాను.

శ్రీ ఆనం వివేకానందరెడ్డి: బాగా చెప్పారు.

శ్రీ గాలి ముద్దుకృష్ణమనాయుడు: చెబుతున్నాను, వినండి. ఈ బడ్జెట్ ప్రజలకు అనుకూలంగా లేకుండా, వాస్తవాలకు దగ్గరగా లేకుండా చాలా దూరంగా ఉంది. వారి తలంపు అంతా లక్ష కోట్ల రూపాయల బడ్జెట్ రూపొందించాలనే తప్ప మరొకటి కన్పించలేదు. లాస్ట్ ఇయర్ కూడా లక్ష కోట్ల రూపాయల బడ్జెట్‌పెట్టి దాన్ని 90 వేల కోట్లకు కుదించారు. ఈ సంవత్సరం కూడా బడ్జెట్‌ను లక్ష కోట్లు దాటించాలనే ఉద్దేశ్యంతో ప్రవేశపెట్టారు తప్ప ఈ బడ్జెట్‌ను పూర్తిగా అమలుచేయాలనే ఉద్దేశ్యం ఉన్నట్లు లేదు. 2008-09లో వారు లక్ష కోట్ల రూపాయల బడ్జెట్ ప్రవేశపెట్టారు. దానిని రివైజ్డ్ ఎస్టిమేట్ పేరుతో సుమారు 90 వేల కోట్లకు సవరించారు. అదేవిధంగా ఈ యేడు కూడా సమారు 1 లక్షా 3 వేల కోట్ల బడ్జెట్ ప్రవేశపెట్టారు. రెండు పర్యాయాలు లక్ష

కోట్లు దాటిన బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన ఘనత నాకే దక్కిందని వారు చెప్పుకున్నారు. కాని లాస్ట్ ఇయర్ వాస్తవానికి దానిని తగ్గించి 90 వేల కోట్లకే ఇంప్లిమెంట్ చేశారు. లాస్ట్ ఇయర్ చతికిలపడ్డారు. రెవెన్యూ కలెక్ట్ చేసుకోకుండా, కేంద్రప్రభుత్వంనుండి నిధులు తెచ్చుకోకుండా బడ్జెట్‌లో దాదాపు 10 వేల కోట్లు కోత విధించారు. ఇదంతా మీరిచ్చిన దాంట్లోనే ఉంది. ఈ రెండింటిలో వారు రికార్డ్ సృష్టించారు. 15 పర్యాయాలు బడ్జెట్ ప్రవేశపెట్టటంలో, లక్ష కోట్ల రూపాయల బడ్జెట్ ప్రవేశపెట్టటంలో వారు రికార్డ్ సృష్టించారు. వారికి ఇంకొక ఘనత కూడా ఉన్నది. రాష్ట్ర బడ్జెట్‌కంటే ఎక్కువ అప్పులు చేసిన ఘనత కూడా వారికే ఉన్నది.

శ్రీ వి. వసంత్‌కుమార్: అధ్యక్షా, .....................

(అంతరాయం)

శ్రీ గాలి ముద్దుకృష్ణమనాయుడు: 2008-09లో 90 వేల కోట్ల బడ్జెట్ ఉండగా అప్పులు 92 వేల కోట్లు చేశారు. బడ్జెట్‌కంటే 1.73% ఎక్కువగా అప్పులు చేశారు. అదేవిధంగా 2009-10 సంవత్సరానికిగాను సుమారు 1 లక్ష 3 వేల కోట్ల బడ్జెట్ ప్రవేశపెట్టి సుమారు 1 లక్ష 10 వేల కోట్లకు పైబడి అప్పులు చేశారు. బడ్జెట్‌పైన 6.35% అదనంగా అప్పులు చేస్తున్నారు.

**ఉ.11.10**

శ్రీ జి.కిషన్ రెడ్డిః సార్, మీ సమక్షంలో జరిగిన బిఎసి మీటింగ్‌లో ప్రధానంగా మంత్రులు మధ్యలో రన్నింగ్ కామెంటరీ చేయకూడదని, ఇంటరప్ట్ కాకూడదని అనుకున్నాం. కాని బాధ్యత కలిగిన మంత్రులే ఈ రకంగా ఇంటరప్ట్ చేయటం ఎంతవరకు సమంజసమో చెప్పాలని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ః మంత్రులూ, ఎమ్మెల్యేలూ అందరూ సమాన సభ్యులే ఇక్కడ. ఎవరేగాని రన్నింగ్ కామెంటరీ చేయకూడదు.

శ్రీ వట్టి వసంత కుమార్ః అధ్యక్షా, వారు సీనియర్ సభ్యులు. కాని హౌస్‌ను మిస్‌లీడ్ చేసి మాట్లాడుతున్నారు. క్యుములేటివ్ అప్పుల్ని కూడా ఈ బడ్జెట్‌లోనే చేర్చి మాట్లాడే ప్రయత్నం చేస్తూ వారి అప్పుల్ని కూడా మాపై వేసి వేలెత్తి చూపటం ఎంతవరకు సమంజసం?

శ్రీ జి.ముద్దుకృష్ణమ నాయుడుః ఈ ప్రభుత్వమే మొత్తం అప్పులు చేసిందని నేను చెప్పటం లేదు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంకోల్పోయినప్పుడు రు. 58,770 కోట్ల అప్పుంది. ఇప్పుడు రు. 52వేల కోట్లకు పైబడి అప్పుంది. స్వాతంత్ర్యం అనంతరం చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రిగా ఉన్న తొమ్మిదేళ్ల కాలంలో రు. 58,770 కోట్ల అప్పుంటే రాజశేఖర రెడ్డి గారు ముఖ్యమంత్రిగా వున్న ఐదేళ్ల కాలంలోనే రు. 52 వేల కోట్లకు పైబడి అప్పులు చేసి రాష్ట్రాన్ని అప్పుల ఆంధ్ర ప్రదేశ్‌గా చేసిన క్రెడిట్ కూడా రోశయ్య గారికి దక్కటం చాలా సంతోషం. ఆయన రెండు గొప్ప కార్యాలు చేశారు. ఒకటేమో 15 పర్యాయాలు బడ్జెట్ ప్రవేశపెట్టడం, రెండోదేమో రెండుసార్లు లక్ష కోట్లకు మించిన బడ్జెట్‌ను ప్రవేశపెట్టడం. ఈ రెండు ఘనకార్యాలు చేసి గొప్ప పని చేశారని మేం అభినందించాం కూడా. బైదిబై బడ్జెట్‌కన్నా ఎక్కువ అప్పులు చేయడం ఎక్కడా లేదు. ఏ రాష్ట్రంలోనూ లేదు. ఈ రాష్ట్రంలోనే బడ్జెట్‌కన్నా ఎక్కువ అప్పులు గత సంవత్సరం కాని, ఈ సంవత్సరం కాని వారు పెంచారని సభాముఖంగా మీ అందరికీ తెలియజేస్తున్నాను. దీనిని ఏవిధంగా

సమర్థించుకుంటారు? ఇదేదో పేదవాళ్లకు బాగా ఉపయోగపడుతుందని, పేదవాళ్లనుద్ధరిస్తుందని, ఎన్నికల తరువాత ప్రవేశపెట్టిన బడ్జెట్ కాబట్టి ఇది పేద ప్రజల ఆశల్ని, ఆకాంక్షల్ని ప్రతిబింబిస్తుందని మేం ఊహించాం. కాని దానికి విరుద్ధంగా ఈ బడ్జెట్‌ను ప్రవేశపెట్టడం జరిగింది. ఇంకొక విషయమేమంటే బడ్జెట్‌లో మీరు చూస్తే సంక్షిప్త బడ్జెట్ మూడో పేజీలో ప్లాన్ క్రింద 40,184కోట్లన్నారు. అదేవిధంగా వార్షిక ప్రణాళికలో చూసుకుంటే రెండో పేజీలో రు. 36,635 కోట్లన్నారు. మీరిచ్చిన బుక్కుల్లోనే చూస్తే ప్లాన్ బడ్జెట్‌ను ఒకవైపు సంక్షిప్త బడ్జెట్‌లో రు.40,184కోట్లు, వార్షిక ప్రణాళికలో రు. 36,635 కోట్లని మీరే ఇచ్చారు. ఇందులో ఏది కరెక్ట్?

డా.వై.ఎస్.రాజశేఖర రెడ్డిః సెంట్రల్లీ స్పాన్సర్డ్ స్కీమ్స్‌ను యాడ్ చేస్తే రు. 40 వేల కోట్లకు పైబడుతుంది.లేకపోతే రు. 36 వేల కోట్లకు పైబడుతుంది.

(ఈ సందర్భంగా ప్రధాన ప్రతిపక్ష మరియు అధికార పక్ష సభ్యులచే అంతరాయం )

శ్రీ జి.ముద్దుకృష్ణమనాయుడుః అవగాహన ఉండే మాట్లాడుతున్నాను. మీరిచ్చిన ఫిగర్స్‌ను బట్టే మాట్లాడుతున్నాను. అట్లాగే నాన్‌ప్లాన్ క్రింద ఎక్కువ కేటాయించారు. ప్లాన్ క్రింద తక్కువ కేటాయించారు. గ త సంవత్సరంకన్నా నాన్ ప్లాన్‌కి 22 శాతం ఎక్కువ కేటాయించారు ప్లాన్‌కి 15 శాతం తగ్గించారు.

మీకందరికీ తెలుసు. నాన్ ప్లాన్ అంటే ఆస్తులు క్రియేట్ చేసేది కాదు. ప్లాన్ అంటే అన్ని వర్క్స్ చేసి రాష్ట్ర ప్రభుత్వ అసెట్స్ క్రియేట్ చేసేది. ఇప్పుడు గత సంవత్సరంకన్నా తగ్గించడం జరిగింది. ఇంకొకవైపు మీరు లక్ష కోట్లకు 16 వేలకోట్లు లోటు చూపించారు. అంటే 16 వేల కోట్ల లోటు చూపించి మేం అప్పు చేస్తామన్నారు. ఎఫ్ ఆర్‌బిఎం యాక్ట్ నాలుగు శాతం దాకా పెంచింది కాబట్టి ఆ మేరకు మేం అప్పులు తెచ్చుకుని తీర్చగల కెపాసిటీ మాకుందన్నారు. గత సంవత్సరం చూస్తే మీరు రు. 48 వేల కోట్లకు వార్షిక ప్రణాళిక ప్రవేశపెట్టారు. దానిని మరల కుదించారు. మీ రెవిన్యూస్ చూసుకుంటే ట్యాక్సెస్ రెవిన్యూ రు. 37,866 కోట్లు పెట్టి రివైజ్డ్ బడ్జెట్‌లో రు. 35,739 కోట్లకు తగ్గించారు. అదేవిధంగా నాన్ ట్యాక్స్ రెవిన్యూలో రు. 8,398 కోట్లకు తగ్గించారు కాని ఈ ఏడు ఆర్థికమాంద్యం వచ్చినప్పుడు ఇంకా మీరు రు. 40,664 కోట్ల ట్యాక్సెస్ రెవిన్యూ కలెక్ట్ చేయాలని, నాన్ ట్యాక్సెస్ రెవిన్యూని రు.12,946 కోట్లు కలెక్ట్ చేయాలనుకుంటున్నారు. ఇక్కడేమో ఐదు వేల కోట్లు, అక్కడేమో రు. 4,500 కోట్లు అంటేమొత్తం రు. 9,500 కోట్లు అదనంగా మీరు ట్యాక్సెస్ కలెక్ట్ చేయాలంటున్నారు. ఒకవైపు మీరేమో ట్యాక్స్ ఫ్రీ అంటూ మరోవైపు ఈ రు. 9,500 కోట్లు ఏవిధంగా కలెక్ట్ చేస్తారు? ఈ సంవత్సరం మొదటి మూడు నెలలు పూర్తయ్యాయి. ఈ ఏడు పన్నుల ఆదాయంలో 27.3 శాతం వృద్ధి అనుకున్నారు. అయితే మొదటి మూడు నెలల్లో వృద్ధి మాట అటుంచి ట్యాక్సెస్ కలెక్షన్ మైనస్ 4.3 శాతానికి తగ్గిపోయింది. కాని మీరేమంటున్నారు? రు. ఐదు వేల కోట్లు పెంచుతామంటున్నారు. అదేవిధంగా నాన్ ప్లాన్‌లో కూడా మీరు రు. ఐదు వేల కోట్లు పెంచుతామంటున్నారు. ఏవిధంగా ఇది పాజిబుల్ అవుతుంది? ఇది ఆచరణసాధ్య మేనా? ఒకపక్క రు. 16 వేల కోట్ల అప్పులు, ఇంకొకపక్క రు. 9,500 కోట్లు మీరు ట్యాక్సెస్ ద్వారాఎక్కువ కలెక్ట్ చేయాలనుకుని, మొదటి మూడు నెలలలో మీరనుకున్న దానికన్నాతక్కువ కలెక్షన్ వచ్చింది. గత సంవత్సరం వచ్చిన దానిలో దాదాపు మైనస్ ఐదు శాతంవుంటే దానిని మీరు ఏ విధంగా వాస్తవాలకు దగ్గరగా తీసుకెళతారు? అదే విధంగా గత సంవత్సరం రు. 48 వేల కోట్లు వార్షిక ప్రణాళిక క్రింద పెట్టుకుని దానిని ఇంప్లిమెంట్ చేయలేకుండా చతికిలపడి ఏవిధంగా కుదించారో మళ్లీ

ఈ ఏడు కూడా డాంబికానికి పోయి రు. లక్షా మూడు వేల కోట్లకు పైబడిన మొత్తంతో బడ్జెట్ పెట్టి ఈ బడ్జెట్‌లో రు. 41 వేలతో వార్షిక ప్రణాళిక పెట్టామని చెప్పడానికి, ఏదో ఈ నెల రెండు నెలలో ఉపయోగపడుతుంది. ఆ తరువాత జనం మరిచిపోతారు. రివైజ్డ్ బడ్జెట్ గురించి జనం ఎవరైనా అనుకుంటారా? అది మన వరకే తెలుసు. మీరు రు. 90 వేల కోట్లకు దానిని తగ్గించారు. వార్షిక ప్రణాళిక తగ్గించడం అన్నది రహస్యంగా జరిగిపోయే విషయం. అది అసెంబ్లీకి కూడా తెలియని విషయం. గత శాసన సభ్యులు లేనుకూడా లేరు. ఇప్పుడు కొత్త శాసనసభ్యులు వచ్చారు. అప్పుడు పాస్ చేసిందొకరు. ఇప్పుడు రివైజ్డ్ బడ్జెట్ ఎస్టిమేట్స్ పాస్ చేయడానికి పెట్టింది ఒకరికి. ఈ విధంగా ఈ బడ్జెట్ అంతా ఉందని మీకు ఈ విషయాలు తెలియజేస్తున్నాను. అదేవిధంగా మీరు వృద్ధి రేటు గురించి మాట్లాడారు. జాతీయ స్థూల ఆదాయం ఇంతకుముందు 10.5 శాతముంటే ఇప్పడు 5.53 శాతానికి తగ్గిందని మీరే చెప్పుకున్నారు. వ్యవసాయ రంగమైతే ఇంకా దారుణంగా తగ్గిపోయింది.

ఉ 11.20

ఈ రెండు అంశాలలో దేశ వ్యాప్తంగా 9.1 శాతం వున్న వృద్ధి రేటు 6.7 శాతానికి తగ్గితే, మన విషయంలో 10.62 శాతం వున్నది 5.53 శాతానికి తగ్గింది. అదే విధంగా వ్యవసాయ రంగంలో వృద్ధి రేటు దారుణంగా పడిపోయింది. తలసరి ఆదాయం జాతీయ స్థాయిలో 0.09 శాతం తగ్గితే మన రాష్ట్రంలో 17.82 శాతం నుంచి 10.41 శాతానికి పడిపోయింది. అంటే దాదాపుగా 7.41 శాతం పడిపోయింది. ఈవిధంగా వున్న పరిస్థితుల్లో మీరు ఒక లక్షా మూడు వేల కోట్ల రూపాయల బడ్జెటు ప్రవేశపెట్టి ఏఏ రంగాలకు కేటాయింపులు కట్ చేస్తారు? ముందేమో అన్ని రంగాలకు కేటాయించాం, వ్యవసాయానికి, సంక్షేమానికి, విద్యకు కేటాయించామన్నారు. అయితే బ్యాక్ డోర్ మెథడ్‌లో మీరు ఏమి చేస్తారంటే, మీకు అనుకూలంగా వుండే, మీకు ఆదాయం వచ్చే, కావలసిన డిపార్టుమెంట్లకు మీరు ఎక్కువ నిధులు ఇచ్చుకుంటారు, మీకు ఇంపార్టెంటు కాని డిపార్టుమెంట్లకు మీరు తక్కువ నిధులు కేటాయిస్తున్నారు. ఇది వాస్తవం . అవునా కాదా? (ఈ దశలో అధికార పార్టీ సభ్యులు .. కాదు.. కాదు అని వ్యాఖ్యానించారు.) అదే విధంగా మేము కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు తెస్తామంటున్నారు. యన్ఆర్ఇజిపి క్రింద మేము నిధులు తెచ్చుకుంటాం, మాకు 144 శాతం అందులో వృద్ధి రేటు వుంది కాబట్టి తెచ్చుకుంటామంటున్నారు. అది వాస్తవం కాదు. గత సంవత్సరం బడ్జెటులో వాళ్లు మొదలు దేశంలో 200 జిల్లాలకు మాత్రమే ప్రొవిజను పెట్టారు. తర్వాత దాన్ని 590 జిల్లాలకు ఎక్స్‌టెండ్ చేశారు. గత సంవత్సరం యన్ఆర్ఇజిపి క్రింద కేంద్ర ప్రభుత్వం రూ. 37వేల కోట్లు ఖర్చు పెట్టింది. యుపిఏ ప్రభుత్వం ఈ పథకాన్ని అన్ని జిల్లాలకు విస్తరింపజేయాలనుకున్నపుడు, అంతకు ముందున్న రూ. 16వేల కోట్లు రూ. 37 వేల కోట్లు అయింది. దాన్ని రివైజ్డ్ బడ్జెటులో వాళ్లు చూపించారు. ఈరోజు రూ. 39 వేల కోట్లు మాత్రమే పెట్టారు. రూ. 2000 కోట్లలో 7 శాతం మాత్రమే పెరిగింది. కేంద్ర ప్రభుత్వం మాకు నిధులు ఇస్తుంది, మేము వాటిని రాష్ట్రంలో వాడుకుంటామని అంటున్నారు మీరు. దాన్ని యాక్సిలరేటెడ్ ఇరిగేషన్ డెవలప్‌మెంటు ప్రోగ్రాము క్రింద మేము వాడుకుంటామంటున్నారు. గత సంవత్సరమే రూ. 2వేల కోట్లు కేటాయిస్తామన్నారు.

(అంతరాయం)

శ్రీ బొత్స సత్యనారాయణ : అధ్యక్షా, యన్ఆర్ఇజిపి గురించి గౌరవ సభ్యులు మాట్లాడుతూ సబ్జెక్టు నుంచి డీవియేట్ అవుతున్నారు. నేనేమీ విమర్శ చేయడం లేదు. వారు మాట్లాడుతూ, ఈ ప్రోగ్రామును మొదట 200 జిల్లాలలో మాత్రమే ఇంప్లిమెంటు చేశారు, తర్వాత 590 జిల్లాలకు ఎక్స్‌టెండ్ చేశారని చెప్పారు.

అన్ని జిల్లాలకు, ఇన్ని జిల్లాలకు ఇవ్వాలనే రీస్ట్రిక్షనంటూ ఏమీ లేదు . మన రాష్ట్రంలో ప్రతి జిల్లాకు ఈ ప్రోగ్రామును ఎక్స్‌టెండ్ చేశారు. వారు మాట్లాడింది తప్పు .

మిస్టర్ స్పీకర్ : గౌరవ సభ్యులు ఏదైనా ఒక అంశంపై మాట్లాడుతున్నపుడు నోట్ చేసుకుని, సంబంధిత మంత్రిగారు రిప్లై ఇచ్చేటపుడు, ఫలానా అంశంపై సభ్యులు తప్పుగా మాట్లాడారని చెప్పవచ్చు. Let us leave it there, let him finish first.

శ్రీ గాలి ముద్దు కృష్ణమనాయుడు : అధ్యక్షా, ఈ ప్రోగ్రామును మొదట అన్ని జిల్లాలలో ఇంప్లిమెంట్ చేయలేదనే విషయం గౌరవ ముఖ్యమంత్రిగారికి బాగా తెలుసు . పైలట్ ప్రాజెక్టు క్రింద ముందు 120 జిల్లాలలో చేశారు, ఆ తర్వాత అన్ని జిల్లాలలో అమలు చేశారు. రాహుల్‌గాంధీ ప్రధానమంత్రిగారిని కలిసి, వినతిపత్రం సమర్పించి దీన్ని అన్ని జిల్లాలకు విస్తరింపజేయాలని కోరిన విషయం మనకందరికీ తెలుసు . రాహుల్‌గాంధీగారు మహబూబ్‌నగర్ జిల్లాకు వచ్చినపుడు బూత్‌పూర్‌లో ఈ ప్రోగ్రాము అమలు తీరును పరిశీలించిన సందర్భంలో, అక్కడ రూ. 5 లక్షల వరకు ఈ ప్రోగ్రాములో అవినీతి జరిగిందని చెప్పారు. అవన్నీ పరిశీలించిన తర్వాత , దీన్ని మొత్తం జిల్లాలకు ఇంప్లిమెంటు చేయమని కోరితే, ఆవిధంగా అన్ని జిల్లాలలో దీన్ని అమలు చేయడంతో రూ. 16వేల కోట్లు అయ్యేది రూ. 37 వేల కోట్లు ఖర్చయింది. ఇప్పుడు దాన్ని కేంద్ర ప్రభుత్వం రూ. 2వేల కోట్ల కు పెంచింది. దాని నుంచే మీరు నిధులు తెచ్చుకోవాలని ఆశిస్తున్నారు. తెచ్చుకుంటే మంచిదే, మీరు ఎక్కువ నిధులు తీసుకొస్తే సంతోషపడతాం . కానీ మీరు ఏవిధంగా కేంద్రం నుంచి నిధులు తెచ్చుకోలేరనే విషయం – మన రాష్ట్రానికి రైల్వే శాఖ చేసిన కేటాయింపులే చెబుతాయి. మన రాష్ట్రానికి సంబంధించి రైల్వే లైన్లు, కేటాయింపులు పెంచాలని ముఖ్యమంత్రిగారు రెప్రజెంట్ చేసినా, కడకు రాష్ట్ర ఎంపీలందరూ కలిసి వినతి పత్రం సమర్పించినా ఏమీ జరగలేదు. వై.యస్. జగన్మోహన్‌రెడ్డిగారి నాయకత్వంలో మన రాష్ట్ర ఎంపీలందరూ వెళ్లి రైల్వేశాఖా మంత్రికి రెప్రజెంట్ చేసినా ఏమి ఇచ్చారు? రాష్ట్రానికి ఒక్క సింగిల్ లైన్ ట్రాకైనా వచ్చిందా? ఏమీ రాలేదు. మీరు సాధించింది శూన్యం . కడకు రైల్వేలో ఉద్యోగాల విషయంలో కూడా మన రాష్ట్రానికి అన్యాయం జరుగుతోంది. లోకల్ కోటా క్రింద మన రాష్ట్రానికి రావలసిన రైల్వే ఉద్యోగాలలో వేరే రాష్ట్రాలకు చెందిన వాళ్లు పని చేస్తుంటే చూస్తూ నిద్రపోతోంది ఈ మొద్దు ప్రభుత్వమని ఈ సభాముఖంగా తెలియజేస్తున్నాను. రైళ్లలో బెడ్లు వేసే అటెండర్లు గానీ, గ్యాంగ్‌మెన్ గానీ, గార్డులు గానీ వీళ్లందరూ కూడా ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన వాళ్లే . వాళ్లకు తెలుగు రాదు. హిందీలోనే మాట్లాడతారు. మీరు కూడా రైలులో ప్రయాణించి వారితో మాట్లాడించండి, వాళ్లు ఎక్కడి నుంచి వచ్చారనే విషయం తెలుస్తుంది. ఈ రాష్ట్రంలో 50 శాతం రైల్వే ఉద్యోగాలను వేరే రాష్ట్రాలకు చెందిన వాళ్లతో భర్తీ చేస్తుంటే మీరు చోద్యం చూస్తున్నారు.

మీరు ఈ ఐదేళ్ల కాలంలో కేంద్ర ప్రభుత్వం దగ్గరికి వెళ్లి సాధించిందేమీ లేదు. మీరు తెచ్చిన నిధులు ఏమీ లేవు. మేము ఎక్కువగా కేంద్ర ప్రభుత్వం మీదే ఆధారపడుతున్నామని అంటున్నారు. కేంద్రప్రభుత్వం వాళ్లే మూడు లక్షల కోట్ల రూపాయల అప్పులు తీసుకొస్తున్నామంటున్నారు. అటువంటప్పుడు వాళ్లు మీకు ఏమి చేస్తారు, మీరేమి తెచ్చుకుంటారు? మా బడ్జెటంతా కూడా కేంద్ర ప్రభుత్వం మీదే ఆధారపడి వుంటుందనే విధంగా మీరు చెప్పారు కాబట్టి మేము అడుగుతున్నాం . ఆయా పథకాల క్రింద మేము కేంద్రం నుంచి నిధులు తెచ్చుకుంటామని చెప్పిన మాట వాస్తవం కాదా అని ఈ సభా ముఖంగా ప్రశ్నిస్తున్నాను. మీరు ఈ బడ్జెటును ఇంప్లిమెంటు చేయలేరని చెప్పడానికే ఈ వాస్తవాలన్నీ చెబుతున్నాను.

అధ్యక్షా, ఈ బడ్జెటు వల్ల పేదలకు ఏమాత్రం ఉపయోగం లేదు. ఇది పేదలకు వ్యతిరేకమైన బడ్జెటు . ఇది కోటీశ్వరులకు ఉపయోగపడే బడ్జెటు . ఇది కొంతమంది జేబులు నింపుకోవడానికి ఉపయోగపడుతుందే తప్ప ఇదేదో ప్రజలను ఉద్ధరించేందుకు ప్రవేశపెట్టిన బడ్జెటు మాత్రం కానేకాదు. రోశయ్యగారే చెప్పారు, ఆర్థికమాంద్యం వుంది కాబట్టి ఎక్కువ బడ్జెటు ప్రవేశపెట్టలేమని. కానీ ఏమి జరిగిందో ఏమో, ముఖ్యమంత్రిగారి ప్రోద్బలంతోనో లేక ఎవరి ప్రోద్బలంతోనో ఈ బడ్జెటును ఎకాఎకిన లక్షా మూడు వేలకోట్లకు పెంచారని ఈ సభాముఖంగా తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, రాష్ట్రంలో ఈరోజు ఫస్ట్ ప్రయారిటీ ఏమిటి? నిత్యావసర వస్తువుల ధరలు . రాష్ట్రంలో నిత్యావసర వస్తువుల ధరలు ఏవిధంగా వున్నాయి? ఏవిధంగా మండిపోతున్నాయ్? ప్రజలు ఏవిధంగా ఇబ్బందులు పడుతున్నారు?

(అంతరాయం)

సార్, రోశయ్యగారు, అదే విధంగా ముఖ్యమంత్రిగారు చెప్పారు, మేము రికార్డు స్థాయిలో ప్రొడక్షన్ చేశాం, మేమే దేశంలో ఫస్ట్ అని గొప్పగా చెప్పుకుంటున్నారు. 204 లక్షల మెట్రిక్ టన్నుల ఆహారధాన్యాలు, పప్పుదినుసులు మేము ఉత్పత్తి చేశాం, all time record అని అంటున్నారు. అయితే ఎక్కడికి పోయింది అదంతా? ఆంధ్రప్రదేశ్ చరిత్రలోనే ఈ రేట్లు ఎప్పుడూ లేవు. చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా వున్నపుడు 2004 మార్చిలో బియ్యం-సూపర్‌ఫైన్ కిలో రూ. 13ఉంటే ఇప్పుడు రూ. 35 అయింది, అంటే 192 శాతం పెరిగింది. బియ్యం-ఫైన్ రకం రూ. 12 ఉంటే ఇప్పుడు రూ. 30 అయింది, 191శాతం పెరిగింది. బియ్యం-స్టీమ్డ్ రూ. 12.50 అంటే రూ. 27 లు అయింది. ఇది మార్కెట్ ధర, మేము చెప్పేది కాదు. నిన్న సాక్షి దినపత్రికలో వచ్చిందే చెబుతున్నామండీ(దినపత్రిక ప్రతిని చూపిస్తూ). మీరే చూసుకోండి, మేము చెప్పిన దాంట్లో పొరపాటుంటే చెప్పండి. మీ అఫీషియల్ పేపర్ , ముఖ్యమంత్రిగారి సొంత పేపర్ సాక్షిలో వచ్చింది. బియ్యం-స్టీమ్డ్ రూ. 12.50 ఉంటే రూ. 27 లు అయింది, అంటే 116 శాతం పెరిగింది. బియ్యం కామన్ రకం రూ. 9.60 ఉంటే రూ. 26 అయింది, 160 శాతం పెరిగింది. కందిపప్పు రూ. 20 ఉంటే రూ. 92 అయింది, 330 శాతం పెరిగింది. మినప పప్పు రూ. 22 ఉంటే, రూ. 72 కు వచ్చి 240 శాతం పెరిగింది. అదే విధంగా శనగ పప్పు రూ. 22 ఉంటే రూ. 42లకు చేరి 90 శాతం పెరుగుదల చోటుచేసుకుంది. చింతపండు రూ. 20 వుండగా, రూ. 60 అయింది, అంటే 200 శాతం పెరిగింది.
ఉ.11.30

ఎండుమిర్చి కిలో రు.24లు ఉంటే రు.80లు పెరిగింది. అంటే 150 శాతం రేటు పెరిగింది. పంచదార కిలో రు.13లు ఉంటే రు.27లు పెరిగింది. అంటే 115 శాతం రేటు పెరిగింది. బెల్లం కిలో రు.13లు ఉంటే రు.36లు పెరిగింది. అంటే 227 శాతం రేటు పెరిగింది. పొద్దుతిరుగుడు పువ్వు నూనె కిలో రు.45లు ఉంటే రు.65లు పెరిగింది. వేరుశెనగ నూనె కిలో రు.40లు ఉంటే రు.65లు పెరిగింది. అంటే 38 శాతం రేటు పెరిగింది. పామోలిన్ నూనె కిలో రు.35లు ఉంటే రు. 44లు పెరిగింది. అంటే 25 శాతం రేటు పెరిగింది. అంతేకాదు, అధ్యక్షా, కూరగాయల ధరలు చూస్తే ...........

(అంతరాయం )

MR. SPEAKR : First, let him complete his speech. తరువాత మీరే మాట్లాడుతారు.

శ్రీ గాలి ముద్దుకృష్ణమ నాయుడుః టమాటా కిలో అప్పుడు రు.5లు ఉంటే ఇప్పుడు కిలో రు.22లు ఉంది. బెండకాయలు కిలో రు.7లు ఉంటే ఇప్పుడు రు.24లు ఉంది. దొండకాయలు కిలో అప్పుడు రు.5లు ఉంటే ఇప్పుడు కిలో రు.16లు ఉంది. వంకాయలు కిలో అప్పుడు రు.4లు ఉంటే ఇప్పుడు కిలో రు.24లు ఉంది. కాకరకాయలు కిలో అప్పుడు రు.6లు ఉంటే ఇప్పుడు కిలో రు.20లు ఉంది. క్యారెట్ కిలో అప్పుడు రు.7లు ఉంటే ఇప్పుడు కిలో రు.30లు ఉంది. చిక్కుడు కాయలు కిలో అప్పుడు రు.4లు ఉంటే ఇప్పుడు కిలో రు.30లు ఉంది. క్యాప్సికమ్ కిలో అప్పుడు రు.8లు ఉంటే ఇప్పుడు కిలో రు.30లు ఉంది. బీట్‌రూట్ కిలో అప్పుడు రు.7లు ఉంటే ఇప్పుడు కిలో రు.24లు ఉంది. క్యాబేజి కిలో అప్పుడు రు.4లు ఉంటే ఇప్పుడు కిలో రు.35లు ఉంది. అల్లం కిలో అప్పుడు రు.25లు ఉంటే ఇప్పుడు కిలో రు.65లు ఉంది. పచ్చిమిర్చి కిలో అప్పుడు రు.6లు ఉంటే ఇప్పుడు కిలో రు.23లు ఉంది. ఈ ధరలను చూస్తుంటే ప్రభుత్వం ఉందా అనిపిస్తుంది. 8.3కోట్ల మంది ప్రజలు ఎలా తింటారు? ప్రతి ఒక్కరికీ ఆహారం కావాలి. ప్రతి ఒక్కరూ గోదుమలో, బియ్యమో తింటారు. కాఫీ త్రాగాలంటే పంచదార కావాలి. ధరలు ఈ విధంగా ఆకాశాన్నంటుతుంటే, ముఖ్యమంత్రిగారు ధరల గురించి రెవ్యూ మీటింగ్సు పెడుతున్నారా? లేదు. ముఖ్యమంత్రిగారు పదవీ ప్రమాణం చేసి 68 రోజులు అయింది. ఆయన కొన్ని రోజులు జెరూసలెం వెళ్లారు. కొన్ని రోజులు గోవా వెళ్లారు. పది ట్రిప్పులు ఢిల్లీకి వెళ్లారు. అవుట్ ఆఫ్ హైదరాబాద్ 40 రోజులు ఉన్నారు. ముఖ్యమంత్రిగారు మాట్లాడుతూ కందిపప్పు కొనాలనుకున్నాము, ప్రపంచంలో ఎక్కడా దొరకలేదు, కాబట్టి మేము ఏమి చేయలేము, నాలుగు నెలలు ఆగండి కందిపప్పు వస్తుంది అని అన్నారు. కందిపంట ఆరు నెలలకు చేతికి వస్తుంది. కంది పంట గత సంవత్సరం 4.54 లక్షల హెక్టార్సులో పంటవేస్తే , ఈ సంవత్సరం వర్షాభావం వల్ల 1.39 లక్షల హెక్టార్లలో మాత్రమే వేయడం జరిగింది. ధరలను అప్పుడే కంట్రోల్ చేయలేనప్పుడు ఇప్పుడెలా కంట్రోల్ చేస్తారు? మీ దగ్గర ఆల్టర్నేటివ్ ప్లాన్ ఉందా? ప్రజల గురించి ఆలోచిస్తున్నారా? బియ్యం ధర పెరిగిందంటే మంత్రిగారు సన్న బియ్యం తినకండి, దొడ్డుబియ్యం తినండి అని అన్నారు. బయ్యింగ్ కెపాసిటీ పెరిగిందని అంటారు. పేదలకు మొత్తం వెళ్లిపోయింది కాబట్టి ఎంత పెట్టినా కొంటారని అంటారు. ఆ విధంగా మంత్రిగారు సమాధానం చెబితే ఎలా? ఒకరు తవుడు తినమంటున్నారు. కందిపప్పు తినవద్దు, శనగపప్పు తినండని అంటున్నారు. ఇటువంటి సమయంలో అధిక ధరలను తగ్గించడమే ప్రభుత్వ కర్తవ్యము . డీజిల్, పెట్రోల్ ధరలు పెంచారు. ఇంటర్నేషనల్ మార్కెట్‌లో బ్యారెల్ ధర 170$ నుండి 70 $ తగ్గినా యుపిఎ ప్రభుత్వం ధరలు తగ్గించడం లేదు. బ్యారెల్ ధర 170$ ఉన్నప్పుడు ఎంత రేటు ఉందో 70$ కు తగ్గినా అదే రేటు ఉంది. ఆ విధంగా పెట్రోల్ డీజిల్ ధరలు పెరగడం వల్ల రవాణా చార్జీలు అధికమవడం వల్ల సరుకులు, కూరగాయల రేట్లు పెరగడం జరిగింది. ఇటువంటి సమయంలో మార్కెట్ ఇంటర్‌వెన్షన్ ఫండ్ పెట్టలేదు. విత్తనాలను విత్తలేదు. వర్షాలు ఇప్పటి వరకు పడలేదు. అధిక ధరలను కంట్రోల్ చేయాలంటే మార్కెట్ ఇంటర్‌వెన్షన్ ఫండ్ పెట్టాలి. చంద్రబాబుగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఉల్లిధర పెరిగినప్పుడు వారు ఇతర రాష్ట్రాల నుండి ఉల్లిపాయలను కొని గోదాముల్లో పెట్టి ధరలను తగ్గించారు. 2002-03లో విపరీతమైన కరువు వచ్చినప్పుడు కూడా ఇంత రేట్లు అమ్మలేదు. వరుణ దేవుడు మా పార్టీ అన్నారు. అంటే వరుణ దేవుడికి కూడా పార్టీలు ఆపాదిస్తారా? ప్రపంచ వ్యాప్తంగా వర్షాలు పడ్డాయి. రాజశేఖర్ రెడ్డిగారి కోసం ఆంధ్రప్రదేశ్‌లోనే కురవలేదు. ప్రపంచ వ్యాప్తంగా కురిశాయి. ఒక్కో సైకిల్‌లో బాగా వర్షాలు పడతాయి. ఇప్పుడు మీరు వరుణ దేవుడిని ఎక్కడికి పంపించారు? ఇప్పుడు వర్షాలు కురిపించండి. మేఘమదనం మంత్రిగారు లేరు. వర్షాలు పడేటప్పుడు మేఘమదనం . ఏదో ప్రకృతి అనుకూలించి మంచి వర్షాలు పడి

ప్రజలు సుభిక్షంగా ఉంటే అందరం సంతోషపడతాము. ప్రజల సంక్షేమం కోసమే మనందరం అసెంబ్లీలో కూర్చున్నాము. మనం ఎవరు మాట్లాడినా ప్రజల కోసమే. వర్షాలు పడాలని మేము కోరుకుంటున్నాము.

SRI MALLU B AHATTI VIKRAMARKA (MADHIRA): Sir, with your permission, I would like to draw the attention of the House to page-705 of Kaul and Shakdhar. It says that " genereal discussion on the budget; general survey and administration is in order at the general discussion stage, the scope of discussion at the stage is confined to the examination of the general scheme and the structure of the budget."

ఇదంతా వదలివేసి కందిపప్పు, బియ్యం రేట్లు పెరిగాయి. నీళ్ల రాలేదు. హెరిటేజి వాటి గురించి వదలి వేసి నీళ్ల రాలేదు, వర్షం రాలేదు అంటే ఎలా? వాళ్లు కాలు పెట్టి నడిచిన రోజులలో వర్షాలు లేక ఈ రాష్ట్రం ఏమైందో తెలుసా అధ్యక్షా? మా ముఖ్యమంత్రిగారు వచ్చిన తరువాత వర్షాలు బాగా పడ్డాయి.

MR. SPEAKER : The scope of the Budget is wide ప్రైసెస్ అన్నీ కూడా వస్తాయి. ఎయిమ్స్ తీసుకోండి. Please confine to the subject. Avoid taking names.

శ్రీ గాలి ముద్దు కృష్ణమనాయుడుః 2001లో రాజశేఖర్ రెడ్డిగారు మాట్లాడిన బడ్జెట్ స్పీచ్ నా దగ్గర ఉంది. అప్పటి బడ్జెట్ డిస్కషన్‌పై ఆయన ఏ విధంగా మాట్లాడారో, ఏ విధంగా విమర్శించారో బుక్‌లో ఆయన స్పీచ్‌లో ఉంది, చూడండి. ఈ ధరల పెరుగుదల గురించి ప్రభుత్వానికి చీమ కుట్టినట్టు కూడా లేదు. ధరలు వాటి దారిన అవి పెరిగితే ఇక ప్రభుత్వం ఎందుకు? ఈ బడ్జెట్ అంతా ఎవరి కోసం ? లక్షా మూడు వేల కోట్ల రూపాయల బడ్జెట్ ఎవరికోసం పెడుతున్నాము? ప్రజలు ఇబ్బందుల్లో ఉన్నప్పుడు వారిని ఆదుకోవాలి. బియ్యం కిలో రెండు రూపాయలకు ఇస్తామన్నారు. ఆ విధంగా ఎందుకు ఇస్తామన్నారు? పేదవారు కొనలేరు కాబట్టి రెండు రూపాయలను ఇస్తామన్నారు. మీరు కందిపప్పు కేజి రు.92లు ఉంటే మీరు రు.30లకు ఇస్తామన్నారు. పామోలివ్ ఆయిల్ కేజి రు.40లకు ఇస్తామన్నారు, కాని మరల అరకేజి రు.45లకు ఇస్తామన్నారు. కం .
ఉ 11.40

ఇది ప్రభుత్వమే భరించాలండీ. లక్ష కోట్ల బడ్జెట్ వుంది. ముప్పయి రూపాయలకు ఇస్తామన్న కందిపప్పును 95 రూపాయలకు పెంచి, కేజీ ఇస్తామని చెప్పిన దానిని అరకేజీకి తగ్గిస్తే బీదవాడు, కూలీవాడు ఏ విధంగా కందిపప్పును కొని తినగలడు. అదే విధంగా తిరుమల తిరుపతి దేవస్థానానికి రెండు వేల కోట్ల బడ్జెట్ వుంటే నిత్యాన్నదానం క్రింద వందల కోట్లు బ్యాంకులలో డిపాజిట్‌లు వుంటే వీళ్లు కూడా కందిపప్పును కొనలేమని యాభై గ్రాముల ముద్ద పప్పును ఇరవై గ్రాములకు తగ్గించారు. పప్పుల ధరలు, కంది పప్పు ధరలు మండిపోతున్నాయి. ఈ రోజు 92 రూపాయలు వుంటే కొద్ది రోజులలో వంద రూపాయలు అవుతుంది. పెసర పప్పు, మినపప్పు ధరలు పెరిగిపోయాయి. ఈ పప్పులు పౌష్టికాహారం. బీదవాడికి పౌష్టికాహారం లేకుండా వుంటే పేదవాళ్లు ఏ విధంగా ఇబ్బందులు పడుతున్నారో మనం కూడా అర్థం చేసుకోవాలి. కనీసం ప్రభుత్వం ఇందులో మార్కెట్ ఇంటర్‌వెన్షన్ ఫండ్ క్రింద ఒక 500, 1000 కోట్ల బడ్జెట్ పెట్టి మీరు కందిపప్పును ఎక్కువ ధరకు కొని తక్కువ ధరకు అమ్మండి. ఇంకొక స్కాం. మనం వాడే కందిపప్పు అంతా కూడా మొత్తం తమిళనాడుకు పోయి, ఆ తమిళనాడు గోడౌన్‌లలో వాటిని లక్ష టన్నుల పైన మొత్తం ఆంధ్రా కంది పప్పు వినుకొండ, పొన్నూరు నుండి తరలిపోతుంది. ఒక మంత్రి గారి సలహాతో ఇక్కడి నుండి తరలిపోయిందని

పేపర్లో వచ్చింది. దాని మీద మీరేమైనా తమిళనాడుతో సంప్రదిస్తున్నార్లా అవన్నీ కూడా రిలీజ్ చేయడానికి ఏమైనా ప్రయత్నం చేస్తున్నారా? అది కూడా లేదు మీకు. ఏ పేపర్లో న్యూస్ వచ్చినా అది మీకు లెక్కలేదు. ఆ పేపర్లు మనకు వ్యతిరేకం. మంచి మాట రాస్తే దానిని పాటిద్దాం, దానిని గురించి తెలుసుకుందాము, దానిని ప్రజల కోసం ఉపయోగిద్దాం. ప్రభుత్వం దగ్గర ఏమీ ఇంటెలిజెన్స్ లేదు, ఏమి జరిగిందో తెలియదు. మీకు తెలుసు ఆగస్టు 2008లో మిర్యాలగూడెంలో గాని, కృష్ణా జిల్లాలోగానీ, 5 జిల్లాలలో గానీ దాడులు జరిపి ఫైన్ 180 అనే బియ్యాన్ని, దాదాపు 300 కోట్ల రూపాయల విలువ చేసే బియ్యాన్ని సీజ్ చేస్తే ఒక మంత్రి గారి ప్రమేయం మీద దానిని మొత్తం వదిలిపెట్టి, వాళ్ల దగ్గర కమీషన్‌లు తీసుకొని ఆ మంత్రి గారు దానిని వదిలిపెట్టి ఆ విజిలెన్స్ డిపార్టుమెంట్‌నే ......

( కాంగ్రెస్ శాసనసభ్యుల నుండి అంతరాయం )

మిస్టర్ స్పీకర్ : నో ఎలిగేషన్స్ ప్లీజ్

శ్రీ గాలి ముద్దుకృష్ణమ నాయుడు : పేపర్లో వచ్చింది. ఆ విజిలెన్స్ డిపార్టుమెంట్‌నే నిర్వీర్యం చేశారు. ఆ విజిలెన్స్ డిపార్టుమెంట్‌నే ఏమీ చేతకాని డిపార్టుమెంట్‌గా చేశారు. దాని పర్యవసానమే ఈ నిత్యావసరాల వస్తువుల ధరలు పెరిగిపోయి ఆకాశానికి అంటుతున్నాయని సభాముఖంగా విన్నవించుకుంటున్నాను. ఇప్పుడు వర్షాభావం వుంది. రైతులు పంటలు వేయకుండా పోతున్నారు. పండ్లు కొనలేకుండా, బియ్యం, కూరగాయలు కొనలేకుండా, పప్పులు కొనలేకుండా పోతున్నారు. ఈ రాష్ట్రంలో ప్రజల పరిస్థితి అధ్వాన్నంగా మారిపోయి ప్రజలు ఇవన్నీ తినడం మానేశారు. కడకు ఈ ప్రభుత్వమే అధికారంలో వుంటే గడ్డి తినే స్థితికి వస్తుందని చెప్పి మేము తెలియజేస్తున్నాము. ఇంత నిర్లక్ష్యమైన ప్రభుత్వాన్ని మేము ఎక్కడా చూడలేదని చెప్పి మేము ఈ సభాముఖంగా విన్నవించుకుంటున్నాము. పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ డిపార్టుమెంట్‌కు అంటే సివిల్ సప్లయిస్ డిపార్టుమెంట్‌కు నిధులు ఏమైనా పెంచారా అంటే నిధులు పెంచలేదు. ఏమైనా మార్క్‌ఫెడ్ ద్వారానో, లేకపోతే సివిల్ సప్లయిస్ కార్పోరేషన్ ద్వారానో మీరేమైనా పూరిస్తున్నారా అంటే కూడా లేదని చెప్పి నేను సభాముఖంగా తెలియజేస్తున్నాను. ఆ విధంగా నిత్యావసర వస్తువుల ధరలు ఈ ప్రభుత్వం యొక్క అసమర్థత వల్ల ......

( కాంగ్రెస్ శాసనసభ్యుల నుండి అంతరాయం )

ఈ ప్రభుత్వం వాళ్లు పదే పదే విజిలెన్స్ డిపార్టుమెంటు వాళ్లను నిర్వీర్యం చేశారు కాబట్టి, వాళ్లను అచేతనులను చేశారు కాబట్టి, వీళ్లు లంచాలు తీసుకున్నారు కాబట్టి .........

( కాంగ్రెస్ శాసనసభ్యుల నుండి అంతరాయం )

మిస్టర్ స్పీకర్ : నెక్స్ట్ కాంగ్రెస్ పార్టీ మాట్లాడుతుంది. Kindly resume your seats.

SRI GALI MUDDU KRISHNAMA NAIDU: Sir, I am only speaking the relevant subject. This is an important subject pertaining to 8.50 crore people of our State.

నిత్యావసర వస్తువుల ధరలు ఇంపార్టెంట్ కదా అని అంటారు. దీని గురించి చర్చ చేయవద్దు అని అంటారు. బడ్జెట్‌లో మార్పుకు అవకాశం లేదంటారు. తమరు చెప్పిండి, వాళ్లు చెప్పడం కాదు. ఇంకొక ప్రధానమైన రంగం అగ్రికల్చర్. అగ్రికల్చర్ బడ్జెట్‌లో కూడా వ్యవసాయానికి గత సంవత్సరం 4,093 కోట్ల రూపాయల బడ్జెట్ ఇస్తే,

ఈ ఏడు 2,612 కోట్ల రూపాయలు కేటాయించారు బడ్జెట్‌లో. దీనిని బట్టి చూస్తే మీకు అర్థమవుతుంది. ఒకప్రక్క వర్షాలు పడడం లేదు. ఇరిగేషన్ ఒకటే సరిపోదు. ఇరిగేషన్ అంతా మొత్తం మన రాష్ట్రానికి రాదు. మీరు కట్టే ఇరిగేషన్ ప్రాజెక్టులు కొన్ని ప్రాంతాలకు వస్తున్నాయి. ఈ వ్యవసాయం అనేది మెట్ట పొలాలకు, నీళ్ల అందని పొలాలకు గానీ అందరికీ సంబంధించింది వ్యవసాయం. ఈ రోజు వర్షాభావం వల్ల ఇప్పటికే నాట్లు పడవలసిన చోట నాట్లు పడలేదు. అదే విధంగా 12 లక్షల హెక్టార్లలో వేయవలసిన వేరుశెనగ వేయలేదు. కందిగానీ, పెసలు గానీ, మినుము గానీ, శెనగలు గానీ అవి కూడా డ్రాస్టిక్‌గా ... ఇం ... 1/3 ఆఫ్ ది నార్మల్ సోయింగ్ ఏరియా... కూడా పెరగలేదు. పంట వేయడమే తగ్గిపోయింది. జొన్న, మొక్కజొన్న, రాగి, సజ్జ ఇవన్నీ వేయడం తగ్గిపోయింది. ప్రభుత్వం ఏమైనా బడ్జెట్ పెంచుతుందేమో, వీరిని ఆదుకుంటుందేమో, విత్తనాలను ఫ్రీగా ఇస్తుందేమో, సప్లయ్ చేస్తుందేమోనని మేము ఊహించాము. సరే బడ్జెట్‌ను, వున్న బడ్జెట్‌ను కూడా, గత సంవత్సరం ఇచ్చిన బడ్జెట్‌ను కూడా సగానికి సగం కోత పెట్టింది అంటే ...........

( కాంగ్రెస్ శాసన సభ్యుల నుండి అంతరాయం )

మళ్లీ మేము హరితాంధ్ర ప్రదేశ్ చేస్తాము, వ్యవసాయదారులు మా ప్రాణం అని చెప్పి అంటే పంచెకట్టుకున్న వాళ్లు అంతా కూడా వ్యవసాయదారులు, ప్యాంట్ వేసుకుంటే వాడు వ్యవసాయదారుడు కాదు. పంచెకట్టుకుంటే వ్యవసాయదారులు, ప్యాంటు వేసుకుంటే వ్యవసాయదారులు కాదు అంటారు మీరు. మనమంతా కూడా వ్యవసాయదారులమే. వ్యవసాయంలో ఈరోజు ఏమైనా సరే గత రెండు సంవత్సరముల అనుభవం చూస్తే విత్తనాలు దొరక్కుండా ఏ విధంగా ఇబ్బందులు పడ్డారు, గోడౌన్స్ దగ్గర ఏ విధంగా లాఠీ ఛార్జ్ జరిగింది, అదే విధంగా ఫెర్టిలైజర్స్ దొరక్కుండా ఏ విధంగా ఇబ్బంది పడ్డారు.......

( అంతరాయం )

ఇవన్నీ కూడా దృష్టిలో పెట్టుకొని వ్యవసాయం కోసం ఏమైనా సరే ప్రభుత్వం ఇంటర్‌వీన్ అయ్యి, ప్రభుత్వమే కో-ఆపరేటివ్ సొసైటీల ద్వారా గానీ లేదా రైతులకు నేరుగా గానీ మీకు ఇచ్చే అలవాటు వుందా అంటే అది కూడా లేదు. ఇంతకు ముందు చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రిగా వున్నప్పుడు మండల్ ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్స్ ఎనిమిది వేల మందిని పెడితే వాళ్లను మీరు ఒక్క కలం పోటుతో తీసి వేశారు. ఇప్పుడు ఆదర్శ రైతు అని పెట్టారు. ఆదర్శ రైతు అంటే ఎవరంటే వ్యవసాయమంటే తెలియని వారు, రాజకీయంగా నియమించబడిన వాళ్లు. కాంగ్రెస్ కార్యకర్తలు తప్ప వీళ్లు ఎప్పుడైనా పొలానికి వెళ్లారా? ఒక్క ఆదర్శ రైతు పొలానికి పోయి వుంటే మీరు వెతకండి.

ఉ. 11.50

ఆ యాభై వేల మందిని పిలిపిద్దాము. నెలకు వెయ్యి రూపాయలు ఇస్తున్నారు. వాళ్ల సలహాతో వ్యవసాయం చేస్తున్నారో లేదో అడగండి. ఏ పైర్లు ఎప్పుడు వేయాలో, ఏ విధంగా వేయాలో చెప్పమనండి. కాంగ్రెస్ కార్యకర్తలకు ఉపాధి తప్ప వ్యవసాయదారులకు మాత్రం ఉపయోగమేమీ లేదు. టెంత్ క్లాస్ ఫెయిల్ అయిన వారికి ఏమి తెలుస్తుంది? ఏ విధంగా పొలాలకు వెళ్తారో, ఏ విధంగా వ్యవసాయాన్ని చేస్తారో మాకు అర్థం కావడం లేదు. ఈరోజు మేఘమథనం అన్నారు. మేఘమథనం ద్వారా వర్షాలు కురిపిస్తామని అన్నారు. వర్షాలు పడనప్పుడు కురిపించడం గొప్ప. వాతావరణ శాఖ వారు వర్షాలు వస్తాయని చెప్పినప్పుడు ఆ విమానాలు ఓపెన్ చేస్తారు. నేచురల్‌గా కూడా వర్షాలు పడతాయి. మీ వైపు నుండి, అయిదేళ్లలో మీరు దాని గురించి స్టడీ చేశారా? కెమికల్‌ని బట్టి వర్షం నేచురల్‌గా పడిందో, కెమికల్స్ ద్వారా పడిందో మనం

కనుక్కోవచ్చు. శాస్త్రీయమైన పరీక్ష లేకుండా, అగ్ని ఏవియేషన్ వారితో పర్మినెంట్‌గా టై అప్ పెట్టుకొని, వారితో లాలూచీ పడి, కమీషన్లు తీసుకొని వ్యవసాయదారులకు గాని ......

మిస్టర్ స్పీకర్: ముద్దు కృష్ణమ నాయుడు గారు, డోంట్ పుట్ ఎలిగేషన్స్.

శ్రీ గాలి ముద్దుకృష్ణమనాయుడు: రాజశేఖర రెడ్డి గారు మాట్లాడింది నేను చదవి వినిపిస్తాను.

మిస్టర్ స్పీకర్: మీరు ఎవరిపైన అయినా ఎలగేషన్ చేయాలనుకుంటే నాకు నోటీసిచ్చి చేయండి. ఆ విషయం రూల్స్‌లో కూడా పొందుపరచబడింది.

శ్రీ గాలి ముద్దుకృష్ణమ నాయుడు: రాజశేఖర రెడ్డి గారు చెప్పింది నేను చదివి వినిపిస్తాను. జివికె, స్పెక్ట్రమ్ పి.పి.ఏలను రివైవ్ చేయకుండా చంద్రబాబు నాయుడు గారు వారి దగ్గర డబ్బు తీసుకున్నారని బడ్జెట్ డిస్కషన్ పై మాట్లాడారు. చదివి వినిపించమంటే చదివి వినిపిస్తాను.

మిస్టర్ స్పీకర్: అప్పుడున్న పరిస్థితిలో ....... మీరు నోటీసు ఇచ్చి మాట్లాడండి.

శ్రీ గాలి ముద్దుకృష్ణమనాయుడు: అప్పుడాయన అపోజిషన్ లీడర్, ఇప్పుడు ఒక రెస్పాన్సబుల్ చీఫ్ మినిస్టర్. ఆయన చెబితే తప్పు లేదు, నేను చెబితే తప్పా. మీరు చెప్పండి.

మిస్టర్ స్పీకర్ : రికార్డ్సులో ఉన్నంత మాత్రాన సరిపోదు. అప్పుడు ఆయన నోటీసిచ్చి మాట్లాడారు. మీరు ఎవరిపైన అయినా ఎలిగేషన్స్ పెట్టదలచుకుంటే నాకు నోటీసు ఇవ్వండి. అప్పుడు దానిపైన మాట్లాడతాను. వైల్డ్ ఎలిగేషన్స్ రాకూడదు. సబ్జెక్ట్‌లోకి రండి.

శ్రీ గాలి ముద్దుకృష్ణమ నాయుడు: మేము అధికారంలోకి వచ్చిన తరువాత పి.పి.ఏలను రివైవ్ చేస్తామని అప్పుడు చెప్పారు. ఈరోజుకి కూడా రివైవ్ చేయలేదు. జి.వి.కె, స్పెక్ట్రమ్, కొండపల్లి పి.పి.ఏలను ఎందుకు రివైవ్ చేయలేదు? మీకు అధికారం ఇచ్చింది ఎందుకు? చంద్రబాడు నాయుడు గారి పైన చేసిన ఎలిగేషన్‌ను నమ్మి ప్రజలు మీకు ఓట్లు వేశారు. మీరు ఎందుకు చర్య తీసుకోలేదు? అటువంటప్పుడు మీరు చెప్పింది వాస్తవం కాదని ఒప్పుకోవాలి. ఈ మేఘమథనం వల్ల ఎంత వర్షం కురిసిందనే విషయాన్ని ప్రజలు తెలుసుకోవాలి. ఈ సంవత్సరం 35 కోట్ల రూపాయలు దానికి కేటాయించారు. ముందు 25 కోట్ల రూపాయలని అన్నారు. ఒక విమానం అదనంగా తీసుకుంటున్నాము కాబట్టి 35 కోట్ల రూపాయలని సవరించిన జీవో వచ్చింది. ఆ డబ్బు రైతులకిస్తే ఎంత బాగుంటుంది? మీరు వర్షం కురిపించేది లేదు. అయిదేళ్లలో మీరు ఒక్క బొట్టు కూడా కురిపించలేదు. ఆ ప్రక్రియను మహారాష్ట్రలో మొట్టమొదట ప్రవేశపెట్టారు. నేను ఫారెస్ట్ మినిస్టర్‌గా ఉన్నప్పుడు, ఈ మేఘమథనం మీద ఒక రెవ్యూ పెట్టి, పుస్తకాలు తయారుచేసి ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్‌కి ఇచ్చాను. పూనాలో మేఘమథనం సక్రమంగా జరగలేదని తేలింది. అందువల్ల ఆ ప్రయత్నాన్ని విరమించుకున్నాము. లేదంటే, మఘమథనాన్ని 1988వ సంవత్సరంలోనే చేసే వాళ్లము. దాని మీద అప్పుడు చర్చించి, రిపోర్ట్ తయారుచేసి ప్రభుత్వం నుండి అనుమతి తీసుకొని కూడా నిరుపయోగమంటే ఆ ప్రయత్నాన్ని

విరమించుకున్నాము. వ్యవసాయదారులకు మేలు కలగకపోయినా, ప్రజల త్రాగునీటి సమస్య పరిష్కరించకపోయినా దీనిని అడ్డుపెట్టుకొని ప్రజలను మోసం చేస్తున్నారు తప్ప మరొకటి కాదు.

అధ్యక్షా, ఫెర్టిలైజర్స్. కేంద్ర ప్రభుత్వం మీది, రాష్ట్ర ప్రభుత్వం మీది. కేంద్ర ప్రభుత్వం నుండి ఫెర్టిలైజర్స్ ఎక్కువగా తెచ్చుకున్నారా అంటే లేదు. రైతులు లాఠీ దెబ్బలు తిన్నారు, గోడన్స్ పై దాడి చేశారు. చివరికి వాళ్లు బ్లాక్‌మార్కెట్‌లో కొన్నారు. ఈ విధమైన పరిస్థితి ఈ ప్రభుత్వంలో ఉందని తెలియజేస్తున్నాను. ముఖ్యమంత్రి గారు మాట్లాడుతూ మినిమమ్ సపోర్ట్ ప్రైస్ అంటే తెలుగుదేశం వారికి తెలుసా అన్నారు. వీరికి తెలుసా అని నేను అడుగుతున్నాను. గోధుమలకి, బియ్యానికి మధ్యనున్న తేడాను పెంచారు. అంతకు ముందు తేడా పది రూపాయలు మాత్రమే ఉండేది. గుజ్రాల్ గారు ప్రైమ్ మినిస్టర్‌గా ఉన్నప్పుడు డెబ్బై రూపాయలు పెంచారు. తరువాత కూడా పెంచారు. ఈరోజు వ్యత్యాసం ఎక్కువ అయ్యిందని అంటున్నారు. వెయ్యి రూపాయల మద్దతు ధర కల్పిస్తామని అన్నారు. 930 రూపాయలుంటే దానిపై ఎందుకు ఫైట్ చేయలేదు? షుగర్‌కేన్, మొక్కజొన్నకు గిట్టుబాటు ధర లేదు. ఎఫ్.సి.ఐ వారు కొనుగోళ్లు నిలిపివేశారు. పంజాబ్, హర్యానాలో గోధుమ పంట ఎక్కువ పండిందని, ఎఫ్.సి.ఐ వారు ప్రొక్యూర్ చేశారు. చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రిగా ఉండగా, ఆంధ్రప్రదేశ్‌లో గోడౌన్స్ ఎక్కువ లేవని ముప్పై రెండు లక్షల మెట్రిక్ టన్నుల క్వాంటిటీకి సరిపడా గోడౌన్స్ కట్టిస్తే, అక్కడ నుండి ఏడు లక్షల టన్నుల గోధుమలను తీసుకొచ్చారు. బియ్యం పెట్టుకోడానికి కూడా ఎఫ్.సి.ఐ వారికి తావు లేకుండా చేశాము. కొనుక్కోడానికి దిక్కు లేదు. ఎఫ్.సి.ఐ కొనుగోలు కేంద్రాల్లో నిలిపివేస్తే, రైతులు ఆ ధాన్యాన్ని తీసుకొచ్చి మార్కెట్‌యార్డ్‌లో పెట్టారు. దాదాపు పది లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం వర్షం వచ్చినప్పుడు తడిచిపోయినప్పుడు ప్రభుత్వం ఏమైనా పట్టించుకుందా? గోదాములకు తరలించడానికి ప్రయత్నం చేసిందా? ధాన్యాన్ని కొనుగోలు చేయడానికి ప్రయత్నం చేసిందా? 204 కోట్ల టన్నుల ఉత్పత్తి జరిగితే బియ్యం ధర ఎట్లా ఉండాలి? ఈ రాష్ట్రంలో కేజీ బియ్యం ధర 20 రూపాయలకు పైన పలుకుతుంది. కడకు ముతక బియ్యం కూడా ఇరవై రూపాయల పైనే పలుకుతుంది. ఇదంతా రూలింగ్ పార్టీ అండదండలతో నడుస్తుంది. విజిలెన్స్ వారితో కుమ్మక్కై, కాకినాడ పోర్టు ద్వారా ఆఫ్రికా దేశాలకు అని చెప్పి ఇతర రాష్ట్రాలకు తరలిస్తున్నారు. అది పెద్ద స్కామ్. మీకు కావాలంటే వివరాలు పంపిస్తాను. చూడండి. అవుట్‌లుక్ పేపర్‌లో వచ్చింది. కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు మన బియ్యాన్ని ఆఫ్రికా దేశం అనే పేరుతో కాకినాడ పోర్టు ద్వారా పంపిస్తున్నారు. ఎక్సెప్ట్ బాస్మతి మిగతా ఏ బియ్యం కూడా పంపించకూడదనే నిబంధన ఉన్నప్పటికీ పంపిస్తున్నారు. చివరికి కిలో రెండు రూపాయలకిచ్చే బియ్యాన్ని కూడా పంపిస్తున్నారు. ఇది మేము చెప్పడం కాదు. ఈ పేపర్ చంద్రబాబు నాయుడి గారికి అనుకూలంగా రాసే పేపర్ కాదు, రాజశేఖర్ రెడ్డి గారికి వ్యతిరేకమైన పేపర్ కాదు. అవుట్‌లుక్‌లో వచ్చిన స్టోరీని చదవండి. రెండున్నర వేల కోట్ల రూపాయల స్కామ్ జరిగింది. రెండున్నర వేల కోట్ల రూపాయలు ఈ బియ్యంలో ప్రభుత్వంలో చేతులు మారాయని తెలిసింది.
మ.12.00

దీనివలననే ఈరోజు ధరలు పెరిగి ఆకాశాన్నంటుతున్నాయి. కానీ ప్రభుత్వం ధరల పెరుగుదలను పట్టించుకోవడంలేదు. పంటలు పండించిన రైతుల ఉత్పత్తులకు గిట్టుబాటు ధర లేదు. ఒక పక్క కొనుగోలుదారులు కొనలేక ఇబ్బందులు పడుతున్నారు, ఇంకొక పక్క వ్యాపారస్తులు మాత్రం కోట్లకు కోట్లు గడిస్తున్నారు. ధరల్లో ఇంత వ్యత్యాసం ఎందుకు ఉంది? ఇది వాస్తవం కాదా? గత ప్రభుత్వం ప్రజలకు తక్కువ ధరలకే కూరగాయలు అందించడానికి రైతుబజార్లను ప్రారంభిస్తే ఈ ప్రభుత్వం వాటిని నిర్వీర్యం చేసింది. ఇరవై రూపాయలకు తక్కువ ఏ కూరగాయా లేదు. గతంలో ఆరు రూపాయలు ఉండే

కూరగాయలు ఇప్పుడు విపరీతంగా పెరిగాయి. పండ్ల విషయానికి వస్తే పది రూపాయలకు తక్కువ ఏదీ దొరకడంలేదు. పేదవారు కనీసం కోడిగుడ్డు కొనే పరిస్థితులు కూడా లేవు. గతంలో ఒక్క రూపాయి ఉన్న గుడ్డు ప్రస్తుతం రెండున్నర నుంచి మూడు రూపాయలకు పెరగడంతో పేదవాడు ఒక కోడి గుడ్డు తినే.......

(కాంగ్రెస్ సభ్యులనుంచి అంతరాయం)

బియ్యం విషయానికొస్తే పూస 1024 పేరుతో ఫైన్ బియ్యాన్ని విదేశాలకు ఎగుమతి చేస్తున్నారు. మన రాష్ట్రంలో పూస రకం పండనే పండదు. పూస రకం పేరుతో ఫైన్ బియ్యాన్ని ఎగుమతి చేస్తున్నారు. ఇది ధర్మమా? ఆ వివరాలున్న పేపర్లను మీకు పంపిస్తాను. స్పీకర్‌గా మీరు కూడా చూడండి, నిర్ణయించండి. ప్రభుత్వానికి తెలియజేయండి. రైతులు ఇన్ని ఇబ్బందులలో ఉంటే.........

(కాంగ్రెస్ సభ్యులనుంచి అంతరాయం)

మేం ఉచిత విద్యుత్ ఇచ్చామని చెబుతున్నారు. అయిదేళ్లు ఇచ్చారు, చాలా సంతోషం. నేను దానిని కాదనడంలేదు. ఏడు గంటలు ఇస్తామని చెబుతున్నారు. ఉచిత కరెంటు పేరుతో మీరు కేవలం రెండు, మూడు గంటలు కూడా ఇవ్వడంలేదు. విద్యుత్‌లేక రైతుల పొలాలు ఎండిపోతున్నాయి. మీరు సబ్ స్టేషన్లకు వెళ్లి అక్కడ రికార్డులు, లెక్కలు చూడండి. సబ్ స్టేషన్లకు వెళ్లకుండా మాట్లాడితే లాభం లేదు. ముఖ్యమంత్రిగారిని ఈ విషయమై సమీక్ష చేయమని చెప్పండి. ఏదైనా ఒక సబ్ స్టేషన్‌కు వెళ్లమని చెప్పండి. విద్యుత్ శాఖ ముఖ్యమంత్రిగారి వద్దే ఉంది. వాస్తవంగా ఎంత కరెంటు ఇస్తున్నారో రికార్డులు చూడండి. హైదరాబాదులో కూర్చొని ట్రాన్స్‌కో డిస్కంల ఎండీలను, ఇతర అధికార్లను పిలిచి మాట్లాడితే ఇస్తున్నామని, ఇచ్చామని చెబుతారు. కాని వాస్తవంగా జరుగుతున్నది వేరు. ఎక్కడ కూడా కరెంటు ఇవ్వడంలేదు. ఇపుడు తొమ్మిది గంటలు ఉచిత విద్యుత్ ఇస్తామంటున్నారు. ఎలా ఇస్తారు, ఎపుడు ఇస్తారు? మీరు చెప్పిన తేదీలన్నీ ఎపుడో వెళ్లిపోయినాయి. 15వ తేదీ నుంచి ఇస్తామన్నారు, తరువాత 21వ తేదీ అన్నారు. అది కూడా దాటిపోయింది. ఉచిత కరెంటును ఏడు గంటలనుంచి తొమ్మిది గంటలు చేశారు కానీ అందుకు అనుగుణంగా బడ్జెట్‌లో కేటాయింపులు చేయలేదు. ఎన్నికలకు ముందు మాత్రం ప్రజలు ఓట్లు వేయరని, ఇబ్బంది ఎదురవుతుందని, ప్రజల ఆగ్రహానికి గురికావలసి వస్తుందని.........

(అంతరాయం)

బ్యాంకులనుంచి ఏడు వేల కోట్ల రూపాయలు ట్రాన్స్‌కో అప్పుగా తెచ్చి యూనిట్‌ను ఎనిమిది, తొమ్మిది, పది, పన్నెండు రూపాయలకు కొన్నారు. చివర్లో ఓపెన్ బిడ్డింగ్‌లో యూనిట్ పన్నెండు రూపాయలకు కొన్నారు. కానీ ఎన్నికలు పూర్తయిన తరువాత విద్యుత్ కొనడం పూర్తిగా మానివేశారు. ఎన్నికలకు ముందు కొన్నట్లుగా ఇపుడు ఎందుకు కొనరు? ఈరోజు కరెంటు లేకపోవడంతో ఖరీఫ్ కాలంలో రైతులు ఇబ్బందులు పడుతుంటే మీరు పట్టించుకుంటున్నారా? ఎన్నికలు అయిపోయాయి కాబట్టి, అయిదేళ్ల కాలంలో మాకు అడ్డు ఏమీ లేదని అనుకుంటున్నారు. ప్రజల జ్ఞాపకశక్తి తక్కువని మీరు అనుకుంటున్నారు. ఎన్నికలకు ముందు ఆశ చూపిస్తే ఓట్లు వేస్తారని, గెలుస్తామని మీరు అనుకుంటున్నారు. మీరు మెజారిటీ ప్రజల తీర్పుతో గెలవలేదు. మీరు టెక్నికల్‌గా గెలిచారు.

(తెలుగుదేశం పక్షంనుంచి చప్పట్లు)

మీరు కేవలం 36.7 శాతం ఓట్లతో గెలిగారు. మిమ్మల్ని వద్దని, మీరు పరిపాలనకు కానరారని, మీరు పరిపాలనాదక్షులు కారని, అనర్హులని, అవినీతిపరులని 63.3 శాతం ఓటర్లు మిమ్మల్ని వ్యతిరేకించారు. అది గుర్తుంచుకోండి. 63.3 శాతం ఓటర్లు మిమ్మల్ని తిరస్కరించారు. కాంగ్రెస్ పార్టీకి.......

(కాంగ్రెస్ సభ్యులనుంచి అంతరాయం)

MR.SPEAKER : Please sit down. Please take your seats. తరువాత కాంగ్రెస్ పార్టీవారే మాట్లాడతారు. Please take your seats. ముద్దుకృష్ణమ నాయుడుగారూ, మీరు ప్రారంభించి ఒక గంట అయింది. మీకు ఇంకా రెండు గంటల పదిహేను నిమిషాల సమయం మాత్రమే ఉంది I am just reminding you.

శ్రీ డి. నరేంద్ర కుమార్ : అధ్యక్షా, ముద్దుకృష్ణమ నాయుడుగారు 11.15 గంటలకు ప్రారంభించారు.

శ్రీ గాలి ముద్దుకృష్ణమ నాయుడు : అధ్యక్షా, కాంగ్రెస్ సభ్యుల ఇంటరప్షన్స్‌ను నా ఉపన్యాస సమయంలో కలపకండి. ఆ టైంను కాంగ్రెస్ పార్టీవారికి కలపండి. ముఖ్యమంత్రిగారు నిన్న కాంగ్రెస్ సభ్యులకు మంచి సలహా ఇచ్చారు. నోరు జారవద్దని, మిస్‌బిహేవ్ చేయవద్దని, శాసనసభలో మంచి పేరు తెచ్చుకోండని, ప్రజలు మనల్నందరినీ చూస్తున్నారనీ చెప్పారు. ఆ విషయాన్ని ఎవరైనా నేర్చుకున్నారా? ఎవరూ, ఏమీ నేర్చుకోవడంలేదు. ముఖ్యమంత్రిగారు పత్రికా విలేఖర్లు ఉన్నప్పుడు ఈ విషయం చెప్పారు. వారు వెళ్లిపోయిన తరువాత మీ పని మీరు కానివ్వండని వారికి ట్రైనింగ్ ఇచ్చారేమో! దాని తరువాత ఏమి ట్రైనింగ్ ఇచ్చారో ఈ రోజు చూడండి. నేనేమైనా అసభ్యంగా మాట్లాడుతున్నానా, అప్రజాస్వామికంగా మాట్లాడుతున్నానా? నేను ఉన్న విషయాలను మాత్రమే చెబుతున్నాను.

(కాంగ్రెస్ సభ్యులనుంచి అంతరాయం)

MR.SPEAKER: Next Congress Party will speak. Please sit down.

శ్రీ గాలి ముద్దుకృష్ణమనాయుడు : అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు కూడా తాను మారానని తన పాదయాత్ర చేసిన తరువాత చెప్పారు. తనకు పౌరుషం నరం తెగిపోయిందని చెప్పారు. ప్రజలు నమ్మారు. కానీ ఇపుడు చేసే పనులు చూస్తుంటే... మా పార్టీ తరపున కొవ్వూరు నియోజకవర్గంనుంచి మొదటిసారిగా ★★© ఎన్నికైతే వారిని నిందిస్తూ సాక్షి పేపర్‌లో ఏవిధంగా వచ్చిందో........

(కాంగ్రెస్ సభ్యులనుంచి అంతరాయం)

MR.SPEAKER: Please, that issue is not connected with Budget. Give different notice on that. I will not allow you now. That will not go into record.

(అంతరాయం)

శ్రీ గాలి ముద్దుకృష్ణమ నాయుడు : అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు శాసనసభ్యులకు మంచి నీతి వాక్యాలు చెప్పారని నేను కూడా సంతోషించాను.

మిస్టర్ స్పీకర్ : మీరు వేరే విషయాన్ని ప్రస్తావించేటపుడు Please give separate notice. I will allow it.

---

© Expunged as ordered by the Chair.

శ్రీ గాలి ముద్దుకృష్ణమనాయుడు : అధ్యక్షా, లా అండ్ ఆర్డర్ దీనిలో వస్తుందా, రాదా? లా అండ్ ఆర్డర్‌ను చర్చించవచ్చు. ముఖ్యమంత్రిగారు మాట్లాడిన మాటలు చెబుతున్నాను. నేను తప్పులు చేశానని, మారిపోయాయని చెప్పారు, కోపమనే నరం తెగిపోయిందని చెప్పారు. Chief Minister's statement is important for the public. ఆయన మాటలు కానీ, ప్రవర్తన గాని ప్రజలకు సంబంధించినది. It is a part and parcel of public life. He is not separate. ఆయన ఇష్టం వచ్చినట్లు ఆయనను తన ఇంట్లో మాట్లాడుకోమనండి. పత్రికల్లో రాకుంటే ఏమీ లేదు. పత్రికల్లో వచ్చినపుడు అది పబ్లిక్ అవుతుంది. దానిని చర్చించుకొనే అవకాశం మాకుంది. ఆ విషయాన్ని బడ్జెట్‌లో చర్చించుకోవచ్చు.

(కాంగ్రెస్ సభ్యులనుంచి అంతరాయం)

ఇపుడు మరలా తెగిపోయిన నరం ఏమైనా ఆపరేట్ చేసి కనెక్ట్ చేసుకున్నారేమో మాకు తెలియదు. నిన్న కడప జిల్లాలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అమలులో అక్రమాలు జరిగాయని ఎండీవోను అడిగిన శ్రీ పుత్తా నరసింహారెడ్డిగారిమీద కేసు పెట్టారు, అరెస్ట్ చేశారు. ఏమిటిది? కారంచేడులో ఒక మహిళా సర్పంచ్ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం చెల్లింపులలో అన్యాయం జరిగిందని ఆమె ప్రశ్నిస్తే ఆమెమీద ఎస్సీ, ఎస్టీల అత్యాచార చట్టం కింద కేసుపెట్టారు.

మ.12.10

% నరం ఉన్నట్టా? పోయినట్టా? ముఖ్యమంత్రి గారికి కోపం ఉన్నట్టా? లేనట్టా? అది ముఖ్యమంత్రి గారు చెప్పాలి.

(ట్రెజరీ బెంచెస్ నుంచి సభకు అంతరాయం)

రూలింగ్ పార్టీలో ★★ బ్యాంకు మేనేజరుని కొడితే చర్య లేదు. ★★ ఫొటోగ్రాఫర్ని కొడితే చర్య లేదు.

MR.SPEAKER: All names mentioned by the Member are removed from the records.

శ్రీ గాలి ముద్దుకృష్ణమ నాయుడు : ప్రతిపక్షం వాళ్లు ఏమి చేయకపోయినా కూడా తప్పుడు కేసులు పెడతారు. ఇదా పద్ధతి?

(డా.నాగం జనార్ధన్‌రెడ్డిచే అంతరాయం)

MR.SPEAKER : Please sit down. I am removing from the records.

శ్రీ గాలి ముద్దుకృష్ణమ నాయుడు : సార్, ఇదంతా బడ్జెట్‌లో ఉండేదే. మంత్రిగారు పత్రికా విలేఖరిని కొట్టిన విషయం రాదా? ★★ గారు పెనమలూరులో పత్రికా విలేఖరిని కొట్టడం కూడా చెప్పాద్దా? అది కూడా మేము చర్చించకూడదా? దాని మీద కూడా ఆంక్షలేనా?

మిస్టర్ స్పీకర్ : ఇది సబ్జెక్ట్ కాదు. మీరు ఎవరి గురించి మాట్లాడాలన్నా ముందుగా నోటీసు ఇచ్చి మాట్లాడండి. You are a senior Legislator. When you are mentioning names, please give notice and talk. Otherwise, I will not allow. It will not go into the records.

శ్రీ గాలి ముద్దుకృష్ణను నాయుడు : సార్ భగవంతుని దయ వల్ల, మా జిల్లాలో ఉన్న ప్రజల దయవల్ల, తెలుగుదేశం పార్టీ ఎన్‌టి రామారావు గారి దయవల్ల గానీ, చంద్రబాబునాయుడు గారి దయవల్ల గానీ ఆరు పర్యాయాలు నేను శాసన సభ్యుడిగా ఎన్నుకోబడ్డాను. అశోక గజపతిరాజు గారు ఏడు పర్యాయాలు శాసనసభకు ఎన్నికైతే నేను ఆరు పర్యాయాలు ఎన్నికైనాను. రాజశేఖర్‌రెడ్డి గారు, చంద్రబాబునాయుడు గారు, నేను, నరసింహులు గారు, జానారెడ్డి గారు, రవీందర్‌రెడ్డి గారు, దివాకరరెడ్డి గారు వీరందరికి ఒక గొప్ప అవకాశం ఈ ఆంధ్రప్రదేశ్ ప్రజలు ఇచ్చారు. ప్రజల కోసం మేము మాట్లాడవలసిన బాధ్యత ఉంది. నేను బాధ్యతాయుతంగానే మాట్లాడుతున్నాను గానీ బాధ్యతారాహిత్యంగా మాట్లాడలేదు. ఎందుకంటే నాకన్నా ఎక్కువ పదవులు చేపట్టిన ముఖ్యమంత్రి గారే ఆయన స్పీచ్‌లో అన్ని విషయాలూ మాట్లాడితే నన్ను మాత్రం మీరు రెస్ట్రిక్ట్ చేస్తున్నారు.

మిస్టర్ స్పీకర్ : నేను మిమ్మల్ని రెస్ట్రిక్ట్ చేయడం లేదు. మీరు ఎవరి గురించైనా పేరు ప్రస్తావించినప్పుడు ముందుగా నోటీస్ ఇచ్చి మాట్లాడండని కోరుతున్నాను. That is the Rule. It has to be followed.

శ్రీ గాలి ముద్దుకృష్ణను నాయుడు : మేము అవినీతి ఆరోపణలు చేస్తే అప్పుడు మీరు చెప్పేది వర్తిస్తుంది. "నేను మారిపోయాను" అని ముఖ్యమంత్రి గారు చెప్పిన విషయం మీద కూడా మాట్లాడకూడదంటారా?

(కాంగ్రెస్ పార్టీ సభ్యులచే సభకు అంతరాయం)

లా అండ్ ఆర్డర్‌కి కూడా బడ్జెట్‌లో డబ్బు ఇవ్వడం లేదు. బడ్జెట్‌లో డబ్బుందా? లేదా? కేటాయింపు ఉందా? లేదా? అది ఒక సబ్జెక్ట్ అవునా? కాదా? లా అండ్ ఆర్డర్ గురించి కూడా మేము మాట్లాడవలసిన అవసరం ఉంది.

మిస్టర్ స్పీకర్ : ఈ విషయం బడ్జెట్ గురించి మాట్లాడేటప్పుడు ప్రస్తావనకు రాదు. మీరు డిమాండ్ల గురించి చర్చించేటప్పుడు మాట్లాడండి. ఏదన్నా స్పష్టమైన సంఘటనల మీద మాట్లాడాల్సి ఉంటే you talk in demands. Otherwise, you give notice and come in a different form.

శ్రీ గాలి ముద్దుకృష్ణను నాయుడు : ముఖ్యమంత్రి గారు 2004 మే 14 వ తేదీన ప్రమాణ స్వీకారం చేసిన రోజు ఇక ఈ రాష్ట్రంలో రైతు ఆత్మహత్యలే ఉండవు అని ఖరాఖండిగా చెప్పారు. చాలా సంతోషం. మేము కూడా ఆ విధంగా ముఖ్యమంత్రి గారు రైతులను ఆదుకుంటారని అనుకున్నాం. కానీ చంద్రబాబునాయుడు గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు సోనియా గాంధీగారు అనంతపూర్, వరంగల్‌కి పోయి ఆత్మహత్యలు చేసుకున్న రైతుల కుటుంబాలకు వెళ్లి పరామర్శించి వచ్చారు. ఆమె యుపిఎ ఛైర్‌పర్సన్‌గా ఈరోజు కేంద్రప్రభుత్వాన్ని నడుపుతున్నది.

(అధికార పార్టీ సభ్యులచే అంతరాయం)

శ్రీ మల్లు భట్టి విక్రమార్క : అధ్యక్షా, బడ్జెట్‌కి ఏమాత్రం సంబంధం లేని అంశాల గురించి మాట్లాడుతున్నారు. I totally disagree with him. మంత్రి గారిని గురించి కూడా అలాగే మాట్లాడటం బడ్జెట్‌కు ఏమాత్రం సంబంధం లేని అంశం. మంత్రి గారు కొట్టారని చెప్పారు. అది కూడా కరెక్ట్ కాదు. సభను తప్పుదోవ పట్టించే విధంగా మాట్లాడారు. దాన్ని రికార్డుల నుంచి తొలగించ వలసిందిగా కోరుతున్నాను. సోనియాగాంధీ గారు ఇక్కడ లేరు కాబట్టి వారి గురించి మాట్లాడటం సమంజసం కాదు. నోటీస్ ఇచ్చిన తరువాత మాట్లాడాలి.

మిస్టర్ స్పీకర్ : ఆయన నెగెటివ్‌గా ఏమి మాట్లాడలేదు, సోనియాగాంధీ గారు అనంతపురంని విజిట్ చేసారని చెప్పారు.

శ్రీ గాలి ముద్దుకృష్ణమ నాయుడు : సోనియా గాంధీ గారి గురించి మాట్లాడే హక్కు మాకెందుకు వచ్చిందంటే బడ్జెట్ స్పీచ్‌లోని మొదటి పేరాలో సోనియా గాంధీ గారి నాయకత్వం, మన్‌మోహన్ సింగ్ గారి నాయకత్వం అని చెప్పారు. మీరు వాళ్ల పేర్లు చెప్పి ఉండకూడదు. మాకు రైట్ వచ్చింది. మీరు ఎప్పుడైతే సోనియా గాంధీ గారి గురించి చెప్పారో ఆ విషయం మేము చెప్పాలి. మీరు బడ్జెట్‌లో ఆ పేరు చెప్పి ఉండకూడదు.

మిస్టర్ స్పీకర్ : ముద్దు కృష్ణమ నాయుడు గారూ, don't get excited. మీరు పాజిటివ్‌గా మాట్లాడేటప్పుడు ఎటువంటి ఇబ్బంది లేదు. కానీ ఈ సభలో లేని వారి గురించి నెగటివ్‌గా మాట్లాడేటప్పుడు వారు డిఫెండ్ చేసుకోలేరు కాబట్టి వారి గురించి మాట్లాడకూడదు. పాజిటివ్‌గా మీరు మాట్లాడితే ఎలాంటి ఇబ్బంది లేదు. It is permissible.

శ్రీ గాలి ముద్దుకృష్ణమ నాయుడు : బడ్జెట్‌లో ప్రధానమంత్రి గారి గురించి చెబుతారు. ఇది ఒక official Document. This is not an unofficial Document. When you are presenting the Document to 294 Members, you have mentioned the name of Smt.Sonia Gandhi. You have mentioned the name of Sonia Gandhi in the Budget Speech itself. She is subject to criticism in the Assembly. We got that right. You have given that right to us. We can speak on her also. మాట్లాడే హక్కు మాకు వచ్చింది. కాదనడానికి మీకు వీలు పడదు.

MR.SPEAKER: Mr.Muddu Krishnama Naidu, I am directing you not to talk about it. I am directing that it should not be mentioned. If you are talking positively, you can do it, but negatively you should not.

SRI P.ASHOK GAJAPATHI RAJU (Vizianagaram): Speaker Sir, you were just pleased to remove Madam Sonia Gandhi's name.

MR.SPEAKER: I didn't remove it. I think you didn't hear me properly.

SRI P.ASHOK GAJAPATHI RAJU: You were just pleased to say that you will remove her name from the records of the House. Does that include the Finance Minister's Speech also being expunged from the records?

MR.SPEAKER: What I said is that what is positive can be mentioned here. When a person is not in the House, please do not take his/her name. I have not deleted the name of Smt.Sonia Gandhi from the records, because she has not spoken anything. She has come to the State అని చెప్పారు. అంతే. That is what he has said about it.

SRI P.ASHOK GAJAPATHI RAJU: Speaker Sir, Nobody is speaking derogatory. In a General Discussion, Members are free to speak what they feel like. Here I would like to draw your attention to Rule 151 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly. You can read the Rule Sir. But interruptions at every minute is incorrect.

శ్రీ గాలి ముద్దుకృష్ణమ నాయుడు : సార్, సోనియా గాంధీ గారు వచ్చి ఆత్మహత్యలు చేసుకున్న రైతు కుటుంబాలను పరామర్శించారని చెప్పాను. యుపిఎ ఛైర్ పర్సన్‌గా ఆమె చక్రం తిప్పుతున్నది ఆమె. ఈ ముఖ్యమంత్రి గారు ఏమి చేశారు? ఇది ఆత్మహత్యల ఆంధ్రప్రదేశ్ అయింది, ఒకవైపు అప్పుల ఆంధ్రప్రదేశ్ కాకుండా, ఆత్మహత్యల ఆంధ్రప్రదేశ్ చేశారు చేనేత కార్మికులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు, రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు అన్నారు.

5800 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. మీరు డబ్బు ఇచ్చారు. ఒక్కొక్కరికి లక్షన్నర రూపాయలు మీరు ఎక్స్‌గ్రేషియా ఇచ్చినప్పుడు ఆత్మహత్యలు లేవని ఎట్లా చెబుతారు? మీరు ఎంత మందికి ఇచ్చారో రికార్డులు చూసుకోండి. ఆత్మహత్యలు ఇంకా పెరిగాయి. దాదాపు 5800 మంది రైతులు చనిపోయారు.

(అంతరాయం)

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ : అధ్యక్షా, ఈ రైతుల ఆత్మహత్యల గురించి ఆయన చెప్పే లెక్కంతా 2007 జూలై నుంచి ....... ఎందుకంటే లక్ష రూపాయల కోసమే ఆత్మహత్యలు చేసుకుంటున్నారని చంద్రబాబునాయుడు గారు 1997 జూలై నుంచి ఎక్స్‌గ్రేషియా ఇవ్వడం ఆపి వేశారు. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత రాజశేఖర్‌రెడ్డి గారు 1997 జూలై నుంచి ఎవరైతో ఆత్మహత్యలు చేసుకున్నారో వారందరికీ ఎక్స్‌గ్రేషియా ఇచ్చారు. కాబట్టి ఆ లెక్కంతా వాళ్లు చేసిన పాపమంతా మామీద చెబుతుంటే దానికింకేమి చేస్తాం?

శ్రీ గాలి ముద్దుకృష్ణమ నాయుడు : సార్, మేము ఆ లెక్క చెప్పలేదు. అప్పుడు ఇచ్చింది అప్పుడే ఇచ్చేసారు. ఇప్పుడు మరలా లేటెస్ట్‌గా ఇస్తున్నారు. చూడండి.
మ.12.20

అధ్యక్షా, యుపీఏలో కూడా ప్రధాన మంత్రిగారు ప్రిస్క్రైబ్ చేస్తారు, సోనియా గాంధీ గారు డిసైడ్ చేస్తున్నారు మొత్తం విషయాలు. మీకు తెలిసిన విషయమే. యువరాజు గారు డిసైడ్ చేస్తారు. వాళ్ల దగ్గర నుండి డబ్బులు తెచ్చుకోవచ్చుకదా? రైతులను ఆదుకోవచ్చుకదా? మేము వద్దన్నామా? మీ ప్రభుత్వమే కదా? ఏమి చేస్తున్నారు మీరు?

(అంతరాయం)

రైతుల ఆత్మహత్యలను ఎందుకు ఆపలేదు? వాళ్లకు ప్రత్యేక ప్యాకేజ్ పెట్టండి. వాళ్లు ఎందుకు ఆత్మహత్యలు చేసుకుంటున్నారో చూడండి. ఇవేమి కూడా చేయలేదు. తరువాత గ్రామీణాభివృద్ధి .....

(అంతరాయం)

శ్రీ గాలి ముద్దు కృష్ణమ నాయుడు: అయ్యా అక్కడి యువరాజు, ఇక్కడి యువరాజు గురించి చెప్పాలంటే చాలా ఉంది.

MR. SPEAKER: Gali Muddu Krishnama Naidu garu, please get in to the subject.

SRI GALI MUDDUKRISHNAMA NAIDU: We are ready, మాకు రహస్యాలేమీ లేవు. We are ready for discussion. మీరు దేని గురించి డిస్కస్ చేద్దామనుకొంటున్నారో, దాని గురించి డిస్కస్ చేద్దాం. We are ready for anything. మీరు కూడా రెడీగా ఉండండి. మీ యువరాజును గురించి, ఆ యువరాజును గురించి, ముఖ్యమంత్రిగారి గురించి, శ్రీమతి సోనియా గాంధీ గారి గురించి, ప్రధాన మంత్రి గారి గురించి అందరి గురించి చర్చిద్దాం. మాకేమి ఇబ్బంది లేదు. మేమేమి ఇబ్బంది పడేది లేదు.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్: సబ్జెక్ట్‌కి రండి ప్లీజ్.

శ్రీ గాలి ముద్దు కృష్ణమ నాయుడు: అధ్యక్షా, గ్రామీణాభివృద్ధి గురించి చూస్తే, గత సంవత్సరం రూ.6 వేల 109 కోట్లు ఇస్తే, ప్రస్తుతం రూ.4,950 కోట్లకు తగ్గించారు. చాలా చోట్ల ఎస్సీ, ఎస్టీ గ్రామాలకు రోడ్లే లేవు. త్రాగేదానికి నీళ్లు లేవు. డ్రైనేజ్ లేదు. నానా ఇబ్బందులు పడుతున్నారు. ఎస్సీ, ఎస్టీల ఓట్లతో గెలిచిన పాపానికి వాళ్ల గురించి పూర్తిగా పట్టించుకోకుండా, వాళ్లకు రోడ్డు సౌకర్యం లేకుండా చేసి, ఈ గ్రామీణాభివృద్ధికి బడ్జెట్ ఇంత తగ్గిస్తే, రేపు ఏవిధంగా త్రాగే నీరును అందిస్తారు? ఏవిధంగా వాళ్లకి సిమెంట్ రోడ్లు వేస్తారు? ఏవిధంగా డ్రైనేజ్‌లను నిర్మిస్తారనేది కూడా ఈ ప్రభుత్వం ఆలోచించాలి.

అదేవిధంగా, నీటిపారుదల చూస్తే, నీటిపారుదల ముఖ్యమంత్రిగారి పెట్ సబ్జెక్ట్, పేరు కూడా పెట్టారు జలయజ్ఞమని. సరే మా వాళ్లంతా కూడా దాని పేరు ధన యజ్ఞం అని చెప్పి అన్నారు. దాని జోలికి నేను పోవడం లేదు. దేశమంతా కూడా ధన యజ్ఞం అనింది. మీరిచ్చిందెంతండీ? రూ.17 వేల 822 కోట్లు. మీరు పిలిచిన కాంట్రాక్టులు ఎన్ని కోట్లండీ? గత సంవత్సరమే ప్రాణహిత చేవెళ్ల గాని, దుమ్ముగూడెం, నాగార్జున సాగర్ టెయిలెండ్ ప్రాజెక్టుకు గాని, దాదాపు రూ.70 వేల కోట్లకు టెండర్లను పిలిచారు. మొత్తం కలుపుకుంటే, 81 ప్రాజెక్టులకు రూ.లక్షా డెబ్బై ఆరు వేల కోట్లకు మీరు టెండర్లు పిలిచారు. ఈవిధంగా, లెక్కలేసుకుంటూపోతే, ఎన్ని సంవత్సరాలు పడుతుంది. మీరేమో వారికి అగ్రిమెంట్‌కి ఇచ్చింది 5 ఏళ్లు, 5 ఏళ్లలో పూర్తిచేయమని చెప్పారు. మీరేమో రూ. 15 వేల కోట్లు పెట్టామన్నారు. ఇందులో ఖర్చుపెట్టేది రూ.12 వేల కోట్లు కూడా లేదు. గత సంవత్సరం కూడా రూ.15 వేల కోట్లన్నారు మళ్లా రూ. 14 వేల కోట్లన్నారు. ఖర్చుపెట్టింది కేవలం రూ.13 వేల కోట్లే. ఒక ప్రక్క కాంట్రాక్టర్లకు ఇవ్వాల్సిన బిల్లులు ఆరున్నర వేల కోట్లకు పైననే పెండింగ్‌లో ఉన్నాయి. అది కూడా ఏం చేస్తున్నారు? ఎక్కడైనా సరే ప్రభుత్వపరంగా ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్‌కో, ఆర్ అండ్ బి డిపార్ట్‌మెంట్‌కో, పంచాయితీ రాజ్ డిపార్ట్‌మెంట్‌కో ఎల్‌ఓసీ రిలీజ్ చేస్తూ, ఆ డిపార్ట్‌మెంట్‌కు ఇస్తారు. వాళ్లు ఎవరు ముందుగా పనిచేసారో వారికి డబ్బు చెల్లిస్తారు. ఇక్కడ సిఎం ఆఫీసు

నుంచే ఫలానా వ్యక్తికే ఇవ్వండని జీఓలిచ్చే విధానం చరిత్రలో ఈ దేశంలోగాని, రాష్ట్రంలో గాని ఎక్కడా లేదు. వాళ్లకు ఎవరైతే కమీషన్‌లు ఇస్తారో, ఎవరైతే వారికి ముడుపులప్పచెబుతారో, వాళ్లకు మాత్రం వ్యక్తిగతంగా, వాళ్ల పేర్లు పెట్టి, ఆ సంస్థ పేరుపెట్టి, ఎల్‌ఓసీలు ఇవ్వమని చెబుతున్నారు.

పనులు చేసిన వారిలో కొంతమందికి మే, జూన్ నెలల చివరిలో ఇస్తున్నారు. కొంతమందికి నవంబర్ వరకు కూడా బిల్లులు ఇవ్వడం లేదు. వాళ్లు ఏవిధంగా బ్రతకాలి? ఏవిధంగా వాళ్లు అప్పులు చేసారు? కొంతమందికి నవంబర్ వరకు బిల్లులు చెల్లించలేదు. వాళ్లకు కావాల్సిన వ్యక్తులకు, ముడుపులు చెల్లించిన వారికి మాత్రం జూన్ నెలకే బిల్లులు చెల్లించారు. మొత్తం ఎక్కడి పనులు అక్కడ ఆగిపోయినాయి.

సరే ఇంకొక వైపు చూస్తే, కృష్ణా, గోదావరి నదుల మీద ఇబ్బడిముబ్బడిగా కర్నాటక, మహారాష్ట్ర వాళ్లు. గోదావరి నది మీదనేమో బాబ్లితో సహా 14 ప్రాజెక్టులు కడుతూవుంటే, కృష్ణా నది మీద దాదాపు 55 బ్రిడ్జ్-కం-బ్యారేజీలు కడుతూ వుంటే, ఈ ముఖ్యమంత్రికేమీ పట్టలేదు. ఏమంటే, ఒక కౌంటర్ వేస్తారు. శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు ఉన్నప్పుడే వేసారని. చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రిగా 5 ఏళ్ల క్రితం ఉన్నారు. ఇంకా, ఇప్పుడు మీకు చంద్రబాబు నాయుడు భయం, భూతం పట్టుకొని, మిమ్మల్ని పట్టి పీడిస్తుంది. చంద్రబాబు నాయుడుగారి పేరు చెప్పందే మీరు బ్రతకలేకపోతున్నారు. మేము 5 ఏళ్లు పరిపాలన చేసాము, మేము జవాబు చెప్పాలి అనే కనీస జ్ఞానం కూడా మీకు లేకుండా, మీరు చంద్రబాబు నాయుడు గురించి చెప్పి బ్రతుకుదామనుకుంటున్నారు తప్ప, ఏమండీ.. బాబ్రీ మసీదుకి భూమి పూజ చేసింది..... సారీ బాబ్లి ప్రాజెక్ట్.....బాబ్లి ప్రాజెక్ట్‌కి ఆగస్టు, 2004న భూమి పూజ చేసారు. 2004లో ముఖ్యమంత్రిగా ఎవరున్నారు? అగస్టు, సెప్టెంబర్లో డా.వై.ఎస్.రాజశేఖర్ రెడ్డిగారు ఉన్నారు. 2005 మే లో పనులను ప్రారంభించారు. అప్పుడు, ఎవరు ముఖ్యమంత్రండీ? డా.వై.ఎస్.రాజశేఖర్ రెడ్డిగారు. మొన్న వాళ్ల అడ్వకేట్ సుప్రీంకోర్టులో చెబుతాడు... 4 గేట్లే బిగించారన్నారు. అప్పుడు మేము మా పార్టీ పరంగా శ్రీ ఎర్రబెల్లి దయాకర్ రావు, శ్రీ నాగం జనార్థన్ రెడ్డి, శ్రీ మండా వెంకటేశ్వరరావు పెట్టిన అడ్వకేట్, లేదండీ... 14 గేట్లు పెట్టేశారని చెబితే, అప్పుడు సుప్రీంకోర్టు మీరు కోర్టును ధిక్కరించారని, నోటీసులివ్వమని చెప్పింది. అంటే ప్రతిపక్షంలో ఉన్న మా పార్టీ పోరాడినట్లు కూడా మీరు ఆ ప్రాజెక్ట్ విషయంలో పోరాడటం లేదంటే, మీకెంత చిత్తశుద్ధి ఉందో చూసుకోవాలి.

తరువాత, కృష్ణా ప్రాజెక్ట్ గురించి చూద్దాం. దాని గురించి ముఖ్యమంత్రిగారు నోరే విప్పరు. ఎందుకంటే, వాళ్ల ★★ ఒక పవర్ ప్లాంట్, ★★ ఒక పవర్ ప్లాంట్, ★★ ఒక పవర్ ప్లాంట్ ఉంది. వాటిని గనుక ఆపితే ఆ కర్నాటక ప్రభుత్వం వాళ్లు ....

(అంతరాయం)

.. చూడండి, ★★ పవర్ ఫుల్ అక్కడ.

MR. SPEAKER: Please, take the level of discussion better than that.

శ్రీ ముద్దు కృష్ణమ నాయుడు: ప్రాజెక్టులున్నాయి కాబట్టి, అక్కడ కర్నాటక ప్రభుత్వం వుంది. ఇక్కడ కాంగ్రెస్ ప్రభుత్వం, మహారాష్ట్ర అనేసరికి కాంగ్రెస్ ప్రభుత్వం, ఇక్కడ కూడా కాంగ్రెస్ ప్రభుత్వం మీకేమైనా

మొహమాటముంటే ఉండవచ్చు. అక్కడ బీజేపీ ప్రభుత్వం ఉంది. మీకేమి మొహ మాటం? మీకేమి లాలూచీ, మీరెందుకు దానిని టార్గెట్ చేస్తున్నారు? ఎందుకు మీరు ఫైట్ చేయలేకపోతున్నారు? ఎందుకంటే, మీ కొడుకు ఆస్తులన్నీ కూడా బెంగుళూరులో ఉన్నాయి. మీ పవర్ ప్లాంట్లు ఉన్నాయి. మీరు మాట్లాడితే, మీకు నష్టం జరుగుతుందని, ఈ రాష్ట్ర ప్రజలను, రాష్ట్రాన్ని మీరు ఎడారిగా మారుస్తున్నారు.

MR. SPEAKER:I am removing it from the records. Muddu Krishnama Naidu garu, please confine to the subject. Don't get excited. Confine to the subject and talk about the subject only please.

శ్రీ గాలి ముద్దు కృష్ణమ నాయుడు: సబ్జెక్టే సార్, రాష్ట్రాన్ని ఒక ఎడారిగా మార్చబోతున్నారు. భావి తరాల ప్రజలు త్రాగడానికి కూడా నీళ్లు లేకుండా, నాగార్జున సాగర్, శ్రీశైలం, కృష్ణా బేసిన్, ఈ రోజు డా.వై.ఎస్.రాజశేఖర్ గారు తప్పే ★★ ప్రాజెక్టులు గాని, గాలేరు నగరిగాని, హంద్రీనీవా గాని, వెలుగొండ ప్రాజెక్ట్ గాని, ఇవన్నీ కూడా ఎండిపోయే పరిస్థితి తెస్తున్నారు. ఈరోజు వాళ్లు అలాటెడ్ వాటర్ కన్నా కూడా ఎక్కువ తీసుకుంటా ఉంటే, మన ప్రభుత్వం ఏమీ పట్టించుకోకుండా పోతుంటే, శ్రీ ★★ గారు చెబుతారు. ఆయన 5 ఏళ్లు ఇరిగేషన్ మంత్రిగా ఉన్నారు. దాని గురించి పట్టించుకోనే పట్టించుకోరు.

MR. SPEAKER: I said it will not go into the records. Please sit down.

శ్రీ గాలి ముద్దు కృష్ణమ నాయుడు: ★★ పిలవడం, తీసుకోవడం తప్ప, ఇంకేమి లేదు.

MR. SPEAKER: It will not go into the records.

(అంతరాయం)

MR. SPEAKER: Wild allegations will not go into the records.

శ్రీ గాలి ముద్దు కృష్ణమ నాయుడు: సార్ ఏమి తప్పు చెప్పామండి? ఇదే 1985 నుండి 89 దాకా డా.వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి గారు ప్రతిపక్షంలో ఉండి, మాకు అష్యూర్డ్ వాటర్ కావాలి రాయలసీమకు అని చెప్పిన వ్యక్తి, ఈ రోజు అష్యూర్డ్ వాటర్ ఒక్క టిఎంసీ అయినా ఇచ్చారా అని సభాముఖంగా నేను ప్రశ్నిస్తున్నాను. మీరు పోతిరెడ్డిపాడుకి పాదయాత్రలు చేసి, శ్రీ ఎన్.టి. రామారావుగారిని నిలేసారు. శ్రీ ఎన్.టి. రామారావుగారి ఇంటి దగ్గర పడుకున్నారు. వారు సెక్రటేరియట్‌కి వెళుతూ వుంటే దారికి అడ్డంగా పడుకున్నారు. ఈ రోజు మీరు ఒక టిఎంసి అయినా సరే అష్యూర్డ్ వాటర్ రాయలసీమకు ఇచ్చారా? మీరు అయిదేళ్లు ముఖ్యమంత్రిగా వున్నారు. దాని కోసం ఫైట్ చేసారు. రాయలసీమ ఉద్యమం నడిపారు. ఈ రోజు మీరు ఈ 811 టిఎంసిలలో నుంచి ఒక్క టిఎంసి అయినా సరే తీసి ఇవ్వగలిగారా అని ప్రశ్నిస్తున్నాను.

ఎన్.టి. రామారావుగారు పెట్టిన పథకాలే ఇవన్నీ కూడా. గాలేరు నగరి, హంద్రీనీవా, వెలుగొండ, తెలుగు గంగ, ఇవన్నీ కూడా ఆరోజు ఆయన పెట్టినవే. అప్పుడు డబ్బులు లేక వాటిని ప్రారంభించలేదు. ఇప్పుడు డబ్బు విపరీతంగా వచ్చింది కాబట్టి చేస్తున్నారు. శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు చేసిన హైదరాబాదు అభివృద్ధిని బట్టిగాని, మంచి పనులను బట్టి గాని, బడ్జెట్ బాగా పెరిగింది కాబట్టి, పనులను చేపట్టగలిగారు.

భూముల విషయంలో కూడా విపరీతమైన ధరలెస్తే, రూ.40 వేల కోట్లకి, ఈ ప్రభుత్వం, ప్రజలకు దక్కాల్సిన భూములను కోటీశ్వరులకు అమ్ముకుని, అదంతా కూడా కాంట్రాక్టర్లకు 5 శాతం మొబిలైజేషన్ అడ్వాన్సులను ఇచ్చి, ఆ డబ్బునంతా కూడా బ్లాక్‌గా వాళ్లు అండర్ గ్రౌండ్‌లోకి తీసుకున్న మాట వాస్తవం. ప్రజలంతా చూస్తున్నారనే మాట కూడా ఈ సభాముఖంగా తెలియజేస్తున్నాను.

మ.12.30

ఇక విద్య విషయానికి వస్తే హయ్యర్ ఎడ్యుకేషన్‌కు ఎక్కువ బడ్జెట్ కేటాయించారు. ప్రైమరీ ఎడ్యుకేషన్‌కు బడ్జెట్‌ను తగ్గించారు, అది న్యాయమా అని అడుగుతున్నాను.

వైద్య రంగానికి వస్తే ఆరోగ్యశ్రీ అన్నారు. ఆరోగ్యశ్రీ వల్ల ఎంత మంది లాభ పడ్డారు? ప్రైమరీ హెల్త్ సెంటర్లు వున్నాయి. కాని గిరిజనులంతా విష జ్వరాలు, టైఫాయిడ్, మలేరియా, అతిసార, మెదడు వాపు వంటి వ్యాధులు వచ్చి వారు చనిపోవడం జరుగుతున్నది. వందల మంది ప్రజలు ఈ రోగాల బారినపడి చనిపోతుంటే ఈ ప్రభుత్వం ఆ ప్రాంతాలలో డాక్టర్లను నియమించదు, అక్కడ మందులు కొనివ్వదు, ప్రభుత్వ ఆసుపత్రులలో కాని, జిల్లా ఆసుపత్రులలో కాని, ఏరియా ఆసుపత్రులలో కాని నిపుణులను నియమించడం లేదు. ఈ ఆసుపత్రులలో ఏ రకమైన వసతులు కల్పించకుండా డబ్బునంతా తీసుకు వెళ్లి ఆరోగ్యశ్రీకి, 108, 104 లకు కేటాయిస్తున్నారంటే, అది మీరు కార్పోరేట్ ఆసుపత్రులను బాగుపరచడమే తప్ప ఇంకేమైనా వుందా అని సభా ముఖంగా నేను మిమ్మల్ని ప్రశ్నిస్తున్నాను.

గృహ నిర్మాణం విషయానికొస్తే మీరు ఎనభై లక్షల ఇళ్లు కట్టిస్తామన్నారు. కాంగ్రెస్ వారు రెండు మూడు ఇండ్లు కలుపుకుని బంగ్లాలు కట్టుకున్నారు. దీని గురించి మీరు ఆడిట్ చేస్తే మీకు తెలుస్తుంది. ఇండ్లు కట్టకుండానే డబ్బులు తీసుకోవడం జరిగింది. పాత ఇళ్లకు రంగులు పూసి డబ్బులు తీసుకున్నారు. ముఖ్యమంత్రి గారి పేరు మీదనే ఒక ఇల్లు సాంక్షన్ అయింది. మీ యొక్క అవకతవకలు ఈ విధంగా వున్నాయి. అయినా, దీని గురించి మీరు పట్టించుకోవడం లేదు.

గత సంవత్సరం యస్.సి, యస్.టి మరియు బి.సిలు ఎవరూ ఒక్క ఇల్లు కూడా కట్టుకోలేదు. ఇళ్లు కట్టుకున్న ఇరవై అయిదు లక్షల మంది కూడా మధ్య తరగతి కుటుంబాల వారే కట్టుకున్నారు. రెండు, మూడు ఇండ్లు కలుపుకుని కట్టుకోగలిగిన వారే కట్టుకున్నారు, భూస్వాములే కట్టుకున్నారు తప్ప, పేదవారు ఒక ఇల్లు కట్టుకున్నవారు ఎవ్వరు కూడా భూమి పూజ చేసుకోలేదు. గత సంవత్సరం దీనికి గాను రూ.అయిదు వేల తొమ్మిది వందల కోట్లు బడ్జెట్ పెట్టారు. ఇప్పుడు దానిని పద్దెనిమిది వందల కోట్ల రూపాయలు తగ్గించారు. మరి మీరు ఏ విధంగా ఈ టార్గెట్‌ను పూర్తి చేస్తారు? ఇంకా అరవై లక్షల మంది ప్రజలకు మీరు శాంక్షన్లు ఇచ్చి, డబ్బు ఎక్కడ నుండి తెచ్చి వారిని పెట్టుకోమంటారు? ఇవి శాంక్షన్ అయిన వారిలో కొంత మంది బేస్‌మెంటు వేశారు. కొంత మంది లింటల్ లెవల్ వరకు కట్టుకున్నారు, కొంత మంది స్లాబ్‌లు వేశారు. వారందరికీ మీరు డబ్బులు ఇస్తారా ఇవ్వరా? ఇందిరమ్మ ఫేజ్-I, II, III వారి పరిస్థితి ఏమవుతుందని నేను ఈ సభా ముఖంగా మిమ్మల్ని అడుగుతున్నాను.

అదే విధంగా యస్.సి, యస్.టి, మైనారిటీ వెల్ఫేర్ చూస్తే గత సంవత్సరం రూ.4,536 కోట్లు కేటాయిస్తే ఇప్పుడు దానిని రూ.3,863 కోట్లకు తగ్గించారు. యాక్చువల్‌గా అయితే యస్.సిలకు 16.6%,

యస్.టిలకు 6.6%  వారికి ఇవ్వడం అనేది మన రాజ్యాంగం నిర్దేశించిన హక్కు.  మీరు 23% దాకా దాదాపు వారికి ఇవ్వవలసి వుంటే ఎక్కడైనా యస్.సి, యస్.టిలకు నోడల్ ఏజెన్సీలు ఏమైనా వున్నాయా లేదంటే ITDAలు ఏమైనా పని చేస్తున్నాయా? అవి లేనప్పుడు ఎలా పనులు జరుగుతాయి. పన్నెండు లక్షల ఎకరాలకు మేం హక్కు కల్పిస్తామని మీరన్నారు.  దాని గురించి మీరు ఏమైనా పట్టించుకుంటున్నారా?  వారికేమైనా ఉపాధి కల్పిస్తున్నారా, ఋణాలు ఇప్పిస్తున్నారా  అంటే ఎక్కడా ఏమీ చేయడం లేదు.  యస్.సి కార్పోరేషన్, బి.సి కార్పోరేషన్ మరియు కుల వృత్తి కార్పోరేషన్‌లు మొత్తం నిదురపోతున్నాయని నేను మీకు తెలియజేస్తున్నాను.

ఇక పవర్‌కు సంబంధించి ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఒక్క మెగావాట్ విద్యుచ్ఛక్తి కూడా ఉత్పత్తి చేయలేదు.  చంద్రబాబునాయుడు గారు ఉన్నప్పుడు ప్రారంభించిన యాభై శాతం విద్యుదుత్పత్తి  350 మెగావాట్లు పూర్తి అయింది  తప్ప మీరు ఒక్క మెగావాట్ విద్యుత్తును కూడా ఉత్పత్తి  చేయలేదు.  ఎత్తిపోతల పథకానికి దాదాపు పదివేల మెగావాట్ల విద్యుత్  కావాలని మీరు ఇబ్బడి ముబ్బడిగా ఎత్తిపోతల పథకాల్ని మీరు సాంక్షన్ చేశారు.  మరి  రేపు ఆ ఎత్తిపోతల పథకాలన్నీ ఇంప్లిమెంటు అయితే పవర్ ఎక్కడి నుంచి ఏ విధంగా తెస్తారని నేను ప్రశ్నిస్తున్నాను.

అదే విధంగా హిందుజాస్‌కి  చంద్రబాబునాయుడు గారు   పది తూర్లు(పది సార్లు) ఎక్స్‌టెన్షన్ ఇచ్చారు.  వారికి ఎక్స్‌టెన్షన్ ఎందుకు ఇవ్వాలి, ఇవ్వకూడదనీ, దాన్ని రద్దు చేయాలని ఇదే శాసన సభలో 2001 సంవత్సరంలో మాట్లాడిన రాజశేఖర్‌రెడ్డి గారు ఈ రోజు వారి దగ్గర ఏం లాలూచి పడ్డారు?  మరి  మీరు ఎవరు చెబితే  వారికి ఎందుకు ఇచ్చారు?

MR.SPEAKER:- Please do not get excited.  మీరు ఎందుకు ఇచ్చారని అడగండి.  Why do you want to  use harsh words and get it removed  from the records.

శ్రీ గాలి ముద్దు కృష్ణమ నాయుడు: అధ్యక్షా, ముందు ప్రాజెక్టులు కడతారు.  తర్వాత మళ్లీ మెయిన్ కాలువ త్రవ్వుతారు.  అక్కడ ఏమైనా అయిదు పది వేల ఎకరాల భూమికి నీటిని యిచ్చే విధంగా  అవకాశం కల్పిస్తారు. నాగార్జునసాగర్ కట్టినప్పుడు గాని యస్.ఆర్.యస్.పి కట్టినప్పుడు ఏ విధంగా కట్టారనేది ముఖ్యమంత్రి గారిని ఒకసారి  మీరు చూడమని చెప్పండి.  అది మా పూర్వీకులు కట్టారు అది పార్టీ యొక్క స్ఫూర్తి అని వారు చెబుతున్నారు.

ఈరోజు గాలేరు దగ్గర గాని హంద్రీ నీవా సుజల స్రవంతి  దగ్గర గాని  ప్రాజెక్టు మొదట్లో పనులు ఏమీ చేయడంలేదు కాని  కొసలకు త్రవ్వుతున్నారు. అసలు  అక్కడ కాలువ వస్తేనే నీళ్లు వస్తాయి.  చిత్తూరు జిల్లాలో తిరుపతి కొండ క్రింద రూ. 1500 కోట్లు పెట్టి  కొండలు కొట్టాల్సి వుంది. దానికి టెండర్లు పిలవలేదు.  కేవలం మట్టి పని మాత్రం చేస్తున్నారు.  అదే విధంగా  హంద్రీ నీవాకు కూడా చేస్తున్నారు.  ఈ ప్రాజెక్టులన్నింటి నుండి ఎప్పుడు నీళ్లు వస్తాయి, ఏ విధంగా వస్తాయి? ఆ పనులు జరగడమే లేదు.   ఈ ప్రాజెక్టులు పూర్తి అయ్యే లోపల ఈ  తవ్విన కాలువలన్నీ పూడిపోతాయి.  మళ్లీ వీటికి మీరు డబ్బులు కడతారు.  ప్రాణహిత చేవెళ్ల, దుమ్ము గూడెం,  స్టీల్‌ప్లాంటు ఇవన్నీ అలాగే వున్నాయి.  వీటన్నిటికీ కూడా మీరు తల తోక లేకుండా డబ్బులు పెడుతున్నారు.  కాంట్రాక్టరుకు ఇద్దాం అంటున్నారు.  మనం కాజేద్దాం అనే తత్వం లేకుండా మీరు చేయాలి.

(అధికార పక్ష సభ్యులు షేమ్ షేమ్ అని అన్నారు )

మాకు షేమ్ ఎందుకండీ. మీకు షేమ్. మీరు అవమానపడి తల వంచుకోవాలి. ఉన్న వాస్తవాలను మేం చెబుతున్నాం . ఈ రాష్ట్ర ప్రజలు అనుకునే విషయాలను మేం చెబుతున్నాం. జల యజ్ఞం ధన యజ్ఞం అయిందని ప్రతి వ్యక్తీ అనుకుంటున్నాడు. దాని గురించి చెబుతున్నాము.

మైనింగ్‌లో కూడా రాష్ట్ర సంపదను ఏ విధంగా దోచేస్తున్నారో మీకు తెలుసు. ఓబులాపురం మైన్స్ కాని, చీమకుర్తి గ్రానైట్ కాని, తుంగప్రాడ్ కాని ఏ విధంగా చేస్తున్నారు. అదేమిటంటే నా కొడుకు ఇండస్ట్రీ పెట్టడం తప్పా, మేం ఏమైనా చేస్తే తప్పా అని ముఖ్యమంత్రి గారు ఎదురు ప్రశ్న వేస్తారు. మీరు వ్యాపారం చేయడం లేదు.. ఈ రాష్ట్ర ప్రభుత్వంలో మీరు లాభపడి చేయకండని అంటున్నాం . మీరు ఎక్కడికో వెళ్లి చేసుకోండి. మీరు ముఖ్యమంత్రిగా వుండి వ్యాపారాలు చేసుకుంటే అది పొరపాటని చెబుతున్నాం . మీరు ముఖ్యమంత్రి కానప్పుడు మీరు అపోజీషన్ లీడర్‌గా ఉన్నప్పుడు మీరు చేసుకుంటే మేం ప్రశ్నించేవాళ్లం కాదు.

(అంతరాయం )

రెండవది ఏమిటంటే రాష్ట్ర ప్రభుత్వం వున్నప్పుడు పత్రికలలో ఎన్నో రకాలైన విషయాలు వస్తుంటాయి. వాటిని గురించి మనం పట్టించుకోవలసిన అవసరం లేదు. ఆ పేపర్ల అధిపతులపైన దాడి చేయడం, అంతే కాకుండా ఆ పత్రికలు వ్యతిరేకం, ఆ పేపర్లలో ఏం వ్రాసినా ఆ పేపర్లు మాకు వ్యతిరేకం అంటున్నారు. ఒకప్పుడు మీ ముఖ్య మంత్రిగారి పాదయాత్రల గురించి అదే పత్రికలలో మీరు చెప్పులు మార్చుకుంటే, బూట్లు మార్చుకుంటే మొదటి పేజీలో మీరు బూట్లు మార్చుకున్న ఫోటోలు వేయలేదా ? అదే పత్రికలలో మీరు డెబ్బై రోజులు రాత్రింబవళ్లు తిరిగితే ఆ పత్రిక మీకు విపరీతంగా ప్రచారం ఇచ్చిందే ఆ రోజు మీకు అగుపడలేదా ? ఈ రోజు మాత్రం మీరు చేసిన తప్పులు ఎత్తిచూపుతుంటే మీకు కంపరం పుట్టి ఆ పేపర్లు మాకు వ్యతిరేకంగా రాశాయని అంటున్నారు. ఏ పత్రిక న్యూసు వ్రాసినా కూడా ఆ పేపర్ మాకు వ్యతిరేకం అని దాని మీద ఎదురు దాడి చేయడం, దాని మీద కక్ష సాధింపు చేయడం వంటివి చేస్తున్నారు. వాటికి అడ్వర్టైజింగ్ తగ్గించడం చేస్తున్నారు. సాక్షి పేపరు నిన్న కాక మొన్న వచ్చింది. సాక్షి పేపర్‌కు నిన్న కూడా సహకార సేద్యం మీద రెండు పేజీల అడ్వర్టైజ్‌మెంటు ఇచ్చారు, మిగతా పేపర్లకు అర్ధ పేజీ మాత్రమే ఇచ్చారు.. ఇదేనా న్యాయం, ఇదేనా ధర్మం అని ముఖ్యమంత్రి గారిని ప్రశ్నిస్తున్నాను. ప్రభుత్వం వుండేది అందరి ఇంట్రెస్ట్‌నూ న్యాయ బద్ధంగా, చట్ట బద్ధంగా నడపాలనే దాని కోసం రాజ శేఖర రెడ్డి గారిని ముఖ్యమంత్రిగా ఎన్నుకున్నారే తప్ప, ఆయనేదో ఆయన పేపర్లకు, తన కుటుంబ సభ్యులకు, తన కొడుకుకు, కూతురుకు మేలు చేసుకోవాలని చెప్పి మాత్రం ప్రజలు ఎన్నుకోలేదని నేను సభా ముఖంగా తెలియజేస్తున్నాను.

ఈ ముఖ్య మంత్రి గారు సొంత ఇంట్రెస్టుకోసం ఈ బడ్జెటునంతా కూడా చేశారు తప్ప మరొకటి కాదు. హైకోర్టు, మెడికల్ కాలేజీ పెట్టే విషయంలో రోశయ్య గారిని అడిగితే వారు ఆ విషయం తనకు తెలియదన్నారు. మరి మీరు సంతకం ఎలా పెట్టారని హైకోర్టు వారు అడిగారు. వారు తమకు ఏమీ తెలియదన్నారు. అప్పుడు హైకోర్టు వారు వారిని సైనింగ్ మిషన్ అని అన్నారు.

మ. 12.40

ఈ ముఖ్యమంత్రి గారు సొంత ఇంట్రెస్ట్ కోసం చేశారు. రోశయ్య గారిది ఏమి వుంది. శ్రీ ఎన్. జనార్ధన్ రెడ్డి గారు ముఖ్యమంత్రిగా వున్న రోజుల్లో, ఆయన గురించి హై కోర్టు ధర్మాసనమే చెప్పింది. మెడికల్ కాలేజీ

విషయంలో రోశయ్య గారు నాకు తెలియదు అని అంటే, మీరు ఆర్థిక శాఖా మంత్రిగా ఫైల్‌పై సంతకం పెట్టా రనే విషయాన్ని ప్రశ్నిస్తూ, ''సైనింగ్ మిషన్'' అని రోశయ్య గారిని హై కోర్టు కామెంట్ చేసింది. అంటే ముఖ్య మంత్రి గారు ఏమి చెబితే దానికి, గుడ్డిగా సంతకం పెడతారు. ఆయనది ఏమి లేదు. ముఖ్యమంత్రి గారు చెప్పిన దానికి, రెండవ స్థానంలో వున్నటువంటి ఆర్థిక శాఖా మంత్రి గారు ఆయన్ను మెప్పించి, మంత్రి వర్గంలో స్థానం పొందారు కాబట్టి దాన్ని గురించి మేము ఆయన్ను ఏమి అనడం లేదు. ఆయన అంటారు ఈరోజు, చంద్రబాబు నాయుడు గారికి పవర్ ఫ్లూ వచ్చిందని, స్వైయిన్ ఫ్లూ వస్తే కంట్రోల్ చేయలేనటువంటి ప్రభుత్వం, ఏమండి రాజకీయ పార్టీలు వుండేది ఎందుకండి. మరల అధికారం లోకి రావాలని. మరల మరొకసారి ప్రజలకు సేవలు చేయాలని. ఆ విధంగా ప్రజలకు సేవ చేయాలని అందరం అనుకుంటాం. రాజశేఖరరెడ్డి గారి విష యంలో, 1994వ సంవత్సరం నుండి 2004వ సంవత్సరం వరకు ఆయనకేమైనా ఫ్లూ పట్టుకుందా? ప్రతిప క్షంలో కూర్చున్నటువంటి ప్రతిపక్ష నేతను రోశయ్య గారు ఫ్లూ పట్టుకున్నదని అంటున్నారు. అలా అనవచ్చా? రాజకీయ పార్టీలో ఆయన ప్రతిపక్షపార్టీ నాయకుడు. ప్రభుత్వం చేసినటువంటి తప్పులను గురించి చెబు తుంటారు. దానికి మీరు కరెక్టు అయితే కరెక్టు అని చెప్పండి. లేకుంటే విమర్శించండి. అంతేగాని, వ్యంగ్యంగా పవర్ ఫ్లూ అని చెప్పి, ఎనభై యేళ్ల వయస్సు వున్నటువంటి ముసలాయన నటించడం అనేది జరుగుతుంది.

(అంతరాయం)

శ్రీ యన్.టి.రామారావు గారు అరెస్టు అయితే, గుండె జబ్బు వస్తే వ్యంగ్యంగా వ్యాఖ్యానాలు చేస్తూ, నటిస్తాడు శ్రీ రోశయ్య గారు. ఏమండి సినీ నటుడైన శ్రీ బాబు మోహన్ గారిని మైమరిపించే విధంగా ఆర్థిక శాఖా మంత్రి గారైన శ్రీ కె. రోశయ్య గారు ఈ విధంగా మాటిమాటికి ఉబ్బి తబ్బిబ్బవుతూ, ప్రతిపక్షాలను విమ ర్శించడం రాజకీయంగా మంచిది కాదని, ఆ విధంగా నటించడం మంచిది కాదనే విషయాన్ని నేను సభకు తెలియజేస్తూ, అలాంటివి ఇకముందు చేయకుండా మానుకోవాలని కోరుకుంటూ, వారికి తెలియజేస్తూ, ఈ బడ్జెట్ ప్రజా వ్యతిరేక బడ్జెట్. ఇది అప్పుల ఆంధ్రప్రదేశ్‌గా చేసేటటువంటి బడ్జెట్. ఇది రైతుల ఆత్మహత్యలను చేసుకునేటటువంటి పరిస్థితిని కల్పించే అప్పుల ఆంధ్ర ప్రదేశ్ బడ్జెట్. ఇది హరిజన, గిరిజన, ఇతర వెనుకబడిన తరగతుల వారికి ఉపయోగపడనటువంటి బడ్జెట్. ఇది జల యజ్ఞం కోసం చేసినటువంటి బడ్జెట్ తప్ప, ఇది ప్రజలకు ఉపయోగపడేటటువంటి బడ్జెట్ ఏ మాత్రం కాదు. దీన్ని నేను పూర్తిగా వ్యతిరేకిస్తున్నాను. ఈ బడ్జెట్ అమలయ్యేది కూడా కాదు. మరల మనం తిరిగి అసెంబ్లీకి వచ్చినప్పుడు, ఈ లక్షా మూడు వేల కోట్ల రూపాయల బడ్జెట్‌ను ఎనభై ఐదు వేల కోట్ల రూపాయలకు మరల రివైజ్డ్ ఎస్టిమేట్స్ వేసి చూపిస్తే కూడా మనం ఆశ్చర్యపోవాల్సిన అవసరం లేదు. ఈ బడ్జెట్‌లో వాస్తవాలు లేవు. అవాస్తవాలను చిత్రీకరించారు. ఎక్కువగా కేంద్ర ప్రభుత్వమని అన్నారు. నిజానికి కేంద్ర ప్రభుత్వం నుండి నిధులు తెచ్చుకునేటటువంటి శక్తి కూడా ఈ రాష్ట్ర ప్రభుత్వానికి లేదని చెప్పి సభకు తెలియజేస్తూ, ఈ అవకాశాన్ని నాకు కల్పించినందుకు నేను మీకు ధన్యవాదాలు తెలియజేసుకుంటూ నా ఈ బడ్జెట్‌పై ప్రసంగాన్ని ముగిస్తున్నాను.

(ప్రతిపక్ష సభ్యుల వైపు నుండి సభలో చప్పట్లు వినిపించాయి.)

మిస్టర్ స్పీకర్: శైలజానాథ్ గారు, మాట్లాడండి.

డా. యస్. శైలజానాథ్: అధ్యక్షా, నాకు సమయం కావాలి. ఎందుకంటే రెండున్నర గంటల సమయం నేను మాట్లాడుతాను.

అధ్యక్షా, వాస్తవానికి బడ్జెట్ సమావేశాల్లో బడ్జెట్ చర్చపైన పాల్గొనాలనేటప్పుడు అనేక విషయాలను సేకరించాలని ప్రయత్నం చేశాం. అట్లాగే, మా నాయకుడు, రాష్ట్ర ముఖ్యమంత్రి గారు ఇచ్చిన సూచనల మేరకు ఒక నిర్మాణాత్మకమైనటువంటి చర్చలో కూడా పాల్గొనాలని మేము ఆశపడ్డాం. కానీ వాస్తవానికి, శ్రీ గాలి ముద్దు కృష్ణమ నాయుడు గారికి, నేను ధన్యవాదాలు చెప్పాలని అనుకుంటున్నాను. ఎందుకంటే, ఈ శాసన సభలో, ఒక శాసన సభ్యుడు ఏ విధంగా వుండకూడదో కూడా చెప్పే ప్రయత్నం చేసినందుకు నేను ఆయనకు ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. నాకైతే, ఒక విషయం ఇక్కడ కనబడుతుంది.

(అంతరాయం)

డా. యస్. శైలజానాథ్: శ్రీ గాలి ముద్దు కృష్ణమ నాయుడు గారికి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారిపైన నిజంగా ఎంత కోపం ఉందనేది కూడా నాకు అర్థమౌతోంది. అధ్యక్షా, బైబుల్‌లో ఒక మాట వుంటుంది. అనేక పురాణ గ్రంథాల్లో కూడా ఒక మాట వుంటుంది. ఏమిటంటే, దేవుడికి దయ్యానికి, మంచికి, చెడ్డకు నిరంతరం యుద్ధం జరుగుతూనే వుంటుందని. స్పష్టంగా చెప్పారు వారు, ఏమనంటే, మా నాయకుడు దయ్యం, మిమ్ముల్ని పట్టుకున్నాడని చెప్పి. సంతోషం. ఆయన నోటి ద్వారా తమ నాయకుడిని దయ్యంగా వర్ణించుకున్న ఆ పెద్దాయనకు నేను ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. అధ్యక్షా, వీళ్లంతా ఏమి మాట్లాడుతున్నారు? రాజ్యం, రాజ్య పరిపాలన గురించి మాట్లాడుతారా? దేనికైనా చర్చకు సిద్ధమంటారా? రాజ్యం పుట్టుక దగ్గర నుంచి ప్రజాస్వామ్య రాజ్యం గురించి మాట్లాడుకుందాం. దాని కొరకు ఒక డయాస్ (dias) ఏర్పాటు చేయమని చెప్పండి. లెక్కల గురించి మాట్లాడతారా, లెక్కల గురించి మాట్లాడుకునేందుకు ఏర్పాటు చేయండి. మాట్లాడుకుందాం సిద్ధంకండి. మేము సిద్ధంగా వున్నాం. కేవలం, తమ అధినాయకుడిని సంతృప్తిపరచేందుకు, గతంలో తాను మాట్లాడిన అనేక మాటల్ని కప్పిపుచ్చుకోవడానికి, ఉదాహరణకు చాలా ప్రెస్ స్టేట్‌మెంట్లల్లో, మీరు చూశారు. ఆరోజున ఎంత పెద్దయెత్తున వారు మాట్లాడారు అధ్యక్ష. ఆయన ఒక మాట అంటారు.

(అంతరాయం)

ఏమిటంటే బియ్యాన్ని తెలుగు దేశం పార్టీ వారు ఎలా పంచుకున్నారో అందరికి తెలిసిందేనని ఆయనే ఆరోజున మాట్లాడారు. అంతేకాకుండా, హిరిటేజ్‌కు వున్న డబ్బులు ఎక్కడివయ్యా, లక్షలాది అడుగుల విస్తీర్ణంలో, కోట్లాది రూపాయలు ఎట్లా వచ్చాయి నీకు అని  ఆరోజున వారు ప్రశ్నించారు.

మిస్టర్ స్పీకర్: సబ్జెక్టులోకి రండి. Please go into the subject.

డా. యస్. శైలజానాథ్: అధ్యక్షా, నేను అదే మాట్లాడుతున్నాను. వారు చాలా అవినీతి గురించే మాట్లాడారు. చివరికి ఈ బడ్జెట్‌ను మాకోసమే పెట్టుకున్నట్టుగా వారు మాట్లాడారు. Sir, I want to clarify one thing to all the Members of that side.

(అంతరాయం)

అధ్యక్షా, ఈరోజున రాజ్యాలు గానీ, ప్రభుత్వాలు గానీ జనేచ్ఛ ద్వారా మాత్రమే ఏర్పాటు కాబడతాయి. ఇందులో  ఎటువంటి మాట  లేదు. అందరూ ఒక త్రాటిపైన నిలబడి, అందరు కలిసి ఎన్నికల్లో  మీసం త్రిప్పి మాకు సవాలు విసిరారు. ప్రజలు మా తరుపున వారు విసిరిన సవాలును స్వీకరించి, వాటిని త్రిప్పికొట్టారు. మిమ్మల్ని విసిరి ఆ  ప్రక్కకు వేశారు. డీఫాల్ట్‌గా గెలిచారు మీరు. బాగా గుర్తుపెట్టుకోండి. డీఫాల్ట్‌గా గెలిచారు మీరు. ఈ అవకాశం భవిష్యత్తులో కూడా ఇంక  మీకు రాదు. నా దృష్టిలో లేక అనేక మంది దృష్టిలో కూడా, ఈమధ్యే జరిగిన ఎన్నికలు చాలా క్లిష్టమైనవి. మంచికి, చెడుకు జరిగిన పోరాటమది. ఆ పోరాటంలో మేము నెగ్గాం. మంచివాళ్లం మేం. దేవుడి పార్టీ మాది. దేవుడి లాంటి రాజశేఖరరెడ్డి గారు  మా నాయకుడు. మా నాయకుడు బంగారం. వారు దగ్గరుండి మమ్మల్ని ఎన్నికల్లో గెలిపించారు.  అధ్యక్షా, వాళ్లు ఎన్ని మాట్లాడుతారు. అనేక విషయాలను మాట్లాడేటప్పుడు పూర్వాపరాలు శోధించి మాట్లాడాలి సభలో. ఒక రాష్ట్రం, ఒక దేశం ఈరోజున ఐసోలేటెడ్‌గా మార్పుచెందిందనేటటువంటి విషయాన్ని గుర్తించుకోమని వారిని నేను మీద్వారా కోరుతున్నాను. అనేక ప్రాంతాలు ఈ ప్రపంచానికి ముడిపడి వున్నాయి. ఆ ముడిపడిన అంశాలు అనేక అంశాలను ప్రభావితం చేస్తుంటాయి. ఈరోజున ఈ ప్రపంచాన్ని, ఈ భూగోళాన్ని  ఆర్థిక మాంద్యం కమ్మివేసింది. ప్రపంచంలోని పెద్ద, పెద్ద దేశాలైనటువంటి అమెరికా లాంటి అగ్రరాజ్యాలు మరియు  జపాన్, జర్మనీ లాంటి దేశాలు ఈరోజున చేత పట్టుకుని మూడు బిలియన్ల అప్పుల  కోసం పరుగెత్తేటటువంటి పరిస్థితి.  వేలాది మందికి ఉద్యోగాలను తీసివేసేటటువంటి పరిస్థితి.  చివరికి బన్నుముక్క కోసం కోర్టుల్లో నిలబడి, క్యూలు కట్టుకుని తిరుగుతున్నటువంటి పరిస్థితిని గమనించమని నేను కోరుతున్నాను. అప్పుడు మాత్రమే రాజశేఖరరెడ్డి గారి పనితనం, పరిపాలన గొప్ప తనం  కనబడుతుందని, అర్థమౌతుందని నేను  చెప్పదలచుకున్నాను ఈరోజున.

అధ్యక్షా, బడ్జెట్ గురించి ఇంతవరకు ప్రతిపక్ష సభ్యులు మాట్లాడారు.  నానా అవాకులు, చవాకులు మాట్లాడారు మధ్యలో. ఆవు కథ లాగ. ఆవు పేరు  చెబుతూ, మొత్తం విషయాన్నంతా, పదే, పదే ఆయన చెప్పినటువంటి స్టేటుమెంట్లు అన్ని కలిపి చెబితే, ప్రత్యుపన్యాసంగా నేను భావిస్తున్నాను.  వారు ఏ విషయాన్ని మాట్లాడారో, స్పష్టంగా గుర్తు పెట్టుకోండి మీరు  ఈ రోజున. ఈ బడ్జెట్ ఆఖరుకి  రాజశేఖరరెడ్డి గారి నాయకత్వాన ప్రవేశపెట్టిన ఏ బడ్జెట్ అయిన గానీ that is pro pool. ఈ రోజున బీదవాళ్ల పట్ల, ప్రజానీకం పట్ల నిజమైన త్రికరణ శుద్ధితో కూడిన  ప్రేమ  వున్నది కేవలం రాజశేఖరరెడ్డి గారి నాయకత్వంలో పనిచేస్తున్నటువంటి రాష్ట్ర ప్రభుత్వానికి అని, ముఖ్యంగా ఈ దేశంలో కాంగ్రేస్ పార్టీకి అని నేను చెప్పదలచుకున్నాను.  అధ్యక్షా, అనేక మంది పరిపాలకులను చూశాం మనం. అనేక ప్రభుత్వాలను, వారి పరిపాలనను కూడా మనం చూశాం. లోపించింది ఒక్కటే. ఇదే ఆఫీసర్లు, ఇదే ఆర్థిక వనరులు, ఇదే రాష్ట్రం, ఇదే ప్రజలు, లోపించింది మాత్రం ఒక్కటే,

ఏమిటంటే, మానవుల పట్ల కనీస ప్రేమ, మానవత్వాన్ని మరచిపోయి, పరిపాలన సాగించి రైతుల గురించి ప్రతి పక్షం ఈరోజున మాట్లాడుతుంది. కరెంటు మోటర్లకు కరెంటు పీకిందే గాక, రైతులను జైళ్లల్లో పెట్టించిన రోజుల్ని అప్పుడే అంత తొందరగా మరచిపోతే ఎట్లా? పెద్దలు మీరే చెప్పాలి. జైళ్లలో పడిన రైతులకు తెలుస్తుంది ఆ బాదేమిటనేది.

(అంతరాయం)

మాట్లాడుకుందాం. ఇప్పటికైనా మించిపోయింది లేదు. సావధానంగా మాట్లాడుకుందాం. ఎక్కడెక్కడ ఏమి జరిగిందనే విషయాన్ని. అధ్యక్షా, ఒక విషయాన్ని మాత్రం బలంగా నేను నమ్ముతాను. బాగా వినండి. వావిలన్ మ్యాక్‌వెల్లి ఇటాలియన్ రాజనీతివేత్త ఒక మాట అన్నాడు. ఏమిటంటే, "వాగ్దానం చేసినా, చేయకపోయినా సరే, మంచి పనులు పాలకులు ఎప్పుడు చేస్తూనే వుండాలి". ఆ సిద్ధాంతాన్ని నమ్మినవాడిగా నేను మా నాయకుడైన రాజశేఖరరెడ్డి గారిని ఎప్పుడు గమనంలో పెట్టుకుంటుంటాను. చెప్పని మాటలు, ఒక అవకాశం వస్తే, బహిరంగసభల్లో చెబుతుంటాం. బహుశా, మీకు కూడా అనుభవం వచ్చి ఉంటుంది పేపర్లు తీసుకుని ఇక్కడికి వచ్చినప్పుడు. ఇచ్చే శక్తి మా దగ్గర వున్నప్పుడు, ఇవ్వగల్గిన ఆలోచన మా నాయకుడి దగ్గర వున్నప్పుడు కాదన్న మాట ఎప్పుడు రాని ఏకైక మహా నాయకుడు మా రాజశేఖరరెడ్డి అనేది బాగా గుర్తుపెట్టుకోండి. అదే విషయాన్ని నేను సభకు తెలియజేస్తున్నాను.

(అంతరాయం)

అధ్యక్షా, నాకు లోపల బాధేస్తుంది. ఆయన ఏమంటాడంటే, అంతా మామీద పడుతున్నారు. సభ్యులు అర్థం చేసుకోవాలి ఒక మాట. చాలా స్పష్టంగా అన్నారు ఆయన. ఏమిటంటే, బాబు నోట నైతిక విలువలు, ప్రజాస్వామ్యమా అని ఎద్దేవా చేశారు. బహుశా ఈరోజు ఏ నైతిక విలువలు ఎవరికి మారాయో అని నాకు తెలియదు కానీ, ఎవరు ప్రజాస్వామ్యంలో వున్నారో, ఒక విధంగా నాకు తెలియదు కానీ, ఒక ప్రక్క అక్కడ వారికి భజన చేస్తూ కూర్చున్నందుకు మాత్రం నేను చాలా బాధపడుతున్నాను. అంతేకాదు, ఈరోజున వాళ్లు మా నాయకుడిని గోవా వెళ్లారని మాట్లాడుతారా. అదే నోటితోనే మీరు మాట్లాడినారు. లెక్కలు చూసుకోమని చెప్పారు. మూడేళ్ల పాటు గాలిలో తప్ప, నేల మీద కాలుపెట్టనటువంటి నాయకుడు చంద్రబాబు నాయుడు గారని తిట్టిన రోజుల్ని మీరు మరచిపోతే ఎట్లా అని నేను చివరగా వాళ్లను అడుగుతున్నాను.

మ.12.50

అంతేకాదు ఈ రోజు మమ్ములను గాలిలో వున్నామని మాట్లాడుతారు. మా నాయకుడు గోవా పోవడంపై ఆ నోటితోనే మీరు మాట్లాడారు. లెక్కలు చూసుకోమని చెప్పారు. 3 సంవత్సరాలుపాటు గాలిలో తప్ప నేల మీద కాలు పెట్టలేదని చంద్రబాబునాయుడ్ని తిట్టిన మీరు మర్చి పోతే ఎట్లా? అంత అవకాశవాద రాజకీయం వద్దు, సత్యం గురించి మాట్లాడుకుందాము. ఈ భూమి మీద అంతిమంగా నిలబడేది సత్యం మాత్రమే, ఆ సత్యం గురించి మాట్లాడడానికి మేము సిద్దంగా వున్నాము. మర్చిపోతే ఎట్లా అప్పుడే జైల్లో పెట్టండి చంద్రబాబునాయడుగారిని, మానవ హక్కుల ఉల్లంఘున జరిగిందని చెప్పిన మీరు , అతన్ని పైకి ఎత్తెత్తి పెడితే ఎట్లా? అంతేకాదు స్వర్గీయ రామారావుగారి మృతికి అతనే కారకుడు అని చెప్పిన పరిస్థితి కూడా ఇక్కడ వుంటే ఎట్లా ?

(అంతరాయం)

ఏమి మాట్లాడుతారు కూర్చొండి చూశాము, ఇవి అన్నీ కూడా కూర్చొండి మాట్లాడుకుందాము. బడ్జెటు గురించి మాట్లాడుదాము.

మిష్టర్ స్పీకర్: కూర్చొండి ఇస్తాను.

శ్రీ డి.నరేంద్రకుమార్: అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు 2 రోజుల ట్రైనింగ్ క్లాసులో ఏమి నేర్పుతారో ఇప్పుడు కనపడతావుంది. ఎందుకంటే మాకు అనవసరమైనప్పుడు ముద్దు కృష్ణమనాయుడు మా పరంగా, మా పార్టీ పరంగా, మా అభిప్రాయాలు చెప్పినప్పుడు, ఇప్పుడు ముద్దు కృష్ణమనాయుడు ఏమి స్టేట్మెంటులు ఇచ్చారో అనేది ఇక్కడ చర్చ కాదు. వాళ్ల విధానాలు చెప్పాలి అంతేకాని ఎవరు మాట్లాడితే వాళ్ల మీద దాడి చేయించే విధంగా ట్రైనింగ్ ఇచ్చారు ముఖ్యమంత్రిగారు, ఆయన ఏమి మాట్లాడారు మా నాయకుడు చంద్రబాబునాయుడు గారి గురించి , ఎన్.టి. రామారావుగారిని ★★ విధంగా మాట్లాడుతారు ఏమిటి ఇది? 1995లో ప్రజలు ఎన్నుకున్నారు చంద్రబాబునాయడుగారిని.

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు: అధ్యక్షా, ఇప్పుడు నన్ను గురించి మాట్లాడుతున్నారు.

మిష్టర్ స్పీకర్: అందుకే మీకు అవకాశం ఇచ్చాను.

శ్రీ జి.ముద్దుకృష్ణమనాయుడు: అధ్యక్షా, ఇదే ముఖ్యమంత్రిగారు ప్రధాన మంత్రిగారి మీద ★★ వేయించారు.

MR. SPEAKER: It will not go into the records.

డా.ఎస్.శైలజానాథ్: అధ్యక్షా, శాంతి భద్రతల సమస్య మీద ఇక్కడ మాట్లాడకపోతే ఎట్లా? మా ట్రైనింగ్ క్యాంపు గురించి మాట్లాడుతున్నారు, వాళ్లకి ప్రొద్దున, సాయంత్రం రోజు ట్రైనింగ్ వున్నది కదా! ఎన్.టి. రామారావుగారి మీద ★★ వేయించిన వాళ్లా, వీళ్లు ఏమిటి చెప్పేది? అనేక అంశాల మీద మాట్లాడడానికి సిద్దంగా వున్నాము. కాకపోతే లాక్కున్నది వాళ్లే మాకు అయితే అంత ఉద్దేశ్యం లేదు ఇక్కడ, అధ్యక్షా, 1,03,485 కోట్ల రూపాయలు బడ్జెటు మా ప్రభుత్వం అసెంబ్లీలో పెట్టింది. ఈ బడ్జెటులో కేవలం పేపర్లు ముందు వేసుకొని పరిశీలిస్తే మాత్రం సరిగా అర్ధం కాదు. ఈ రోజు ఆర్థిక మాద్యం దృష్టిలో పెట్టుకుని,ఈ ప్రపంచంలో వున్న ద్రవ్య వినిమయం లక్షణాన్ని దృష్టిలోపెట్టుకుంటే తప్ప ఈ బడ్జెటు అర్ధం కాదు. వాస్తవానికి సంచి నిండా డబ్బులు పెట్టుకొని తీసుకొని వెళితే సౌత్ ఆఫ్రికన్ దేశాల్లో కాని ఏషియన్ దేశాల్లో కాని చిన్న సామాను కూడా రాని పరిస్థితి వుంది. మనీ వ్యాల్యూ లేక కరెన్సీ నోట్లు లక్షల రూపాయల్లో ముద్రించిన సంగతి కూడా మీకు గుర్తు చేస్తున్నాను. ఈ నేపద్యంలో భూగోళం మీద వున్న మానవ జాతి ఆర్థిక మాంద్యంలో ఎక్కడ నాశనం అయిపోతుందో అని భయపడిన ఈ రోజుల్లో ఈ బడ్జెటు మనం పరిశీలించాల్సిన అవసవరాన్ని నేను గుర్తు చేస్తున్నాను. ఈ డబ్బు యొక్క నడక మందగించినప్పుడు ధనం అన్నది సరిగా ప్రయాణం చేయలేనప్పుడు, ఖర్చు కానప్పుడు ఆయా ప్రభుత్వాలు, ఈ రోజు నడుస్తున ఎకనమిక్ థియరీస్‌లో అధిక వ్యయం దానిని బయట పడేస్తుందని చాలామంది చెప్పారు. It is in practice in the world. ఆ క్రమంలో మాత్రమే దీనిని పరిశీలిస్తే బడ్జెటు యొక్క గొప్పతనం దాని అవసరం అర్ధం అవుతుందని పెద్ద ఎకనమిష్టులకు నేను ప్రత్యేకంగా

చెప్పవలసిన అవసరం లేదు. బడ్జెటులో ఎక్కడ మాట తప్పలేదు. బడ్జెటులో ఒక మాట చూపించమని చెప్పండి, ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలు రెండు, ఒకటి 9 గంటలు కరెంటు, 6 కె.జి.ల బియ్యం, బడ్జెటులో ఇచ్చామని చెప్పలేదు, ఇచ్చే క్రమంలో ఉన్నామని చెప్పాము. చదువుకోకపోతే ఎట్లా? మీ అందరికి నా సలహా. ఒక సందర్భంలో ఒక టీమ్ ఇండియాకు వస్తే హైద్రాబాదు నుంచి బిచ్చగాళ్లను వ్యాన్‌లో వేసుకొని బయట పడేసిన సంగతి కూడా గుర్తుకు తెచ్చుకుందాము మనం . కుక్కల్ని తీసుకొని వెళ్లి బయట పడేసినట్లు బిచ్చగాళ్లను తీసుకొని వెళ్లి బయట పడేశారు అట్లా మానవత్వం లోపించిన ప్రభుత్వాల స్థానంలో మానవత్వం మూర్తిభవించిన ప్రభుత్వం మా నాయకుడి నాయకత్వంలో తిరిగి వచ్చింది. ఏ రంగాన్ని విడిచి పెట్టారు? ధైర్యంగా మాట్లాడమని చెప్పండి. ప్రతి ఒక్కరికి ఏదో ఒక బెనిఫిట్ ఇచ్చిన ప్రభుత్వం మాది వాళ్ల నాయకులతో సహా, ముసలి వాళ్లకి డబ్బులు ఇస్తే డబ్బులు ఇవ్వలేదన్నారు, ఒకసారి గ్రామల్లోకి వెళదాము రండి, ముసలి వాళ్లు ఏమి చెబుతారో మీకు, రాజశేఖరరెడ్డిగారి ప్రభుత్వం మా ప్రభుత్వం అని చెబుతారు. వితంతువుల దగ్గరకు వెళ్లండి వాళ్లను అడగండి, చివరికి ఎవ్వరు పట్టించుకోని వికలాంగ సోదరుల దగ్గరకు వెళ్లండి, వాళ్ల దగ్గరకు వెళ్లితే వాళ్లు చెబుతారు. ఈ బడ్జెటు గొప్పతనం, రాజశేఖరరెడ్డిగారి గొప్పతనం, కాంగ్రేస్ ప్రభుత్వం గొప్పతనం ఏదో ఊరికే మాట్లాడితే ఎట్లా? ఎప్పుడైనా ఈ రాష్ట్రంలో నీరు పారించాలన్న ఆలోచన ఎవరికైనా వచ్చిందా అని నేను అడుగుతున్నాను. మా హయాంలోనే కె.సి. కెనాల్ కూడా రిపేరు చేయించిన విషయం కూడా గుర్తు పెట్టుకోవాలి. ఎప్పుడు ఆలోచన లేని మనుష్యులు, ఆలోచనరాని మనుష్యులు, ఆలోచన ఏమాత్రం లేకుండా రాజ్యాన్ని పరిపాలించిన వాళ్లు, ఈ రోజు మా జలయజ్ఞాన్ని అర్థం చేసుకోడానికి జీవితకాలం సరిపోదు. అనంతపురం జిల్లాలో నేటివరకు నీరు పూర్తిగా రాకపోయినా మా నాయకుడు చెప్పిన మాట మేరకు వచ్చే రోజుల్లో 5 లక్షల ఎకరాలకు పైగా నీరు రాబోతుందని ప్రజలు నమ్ముతున్నారు. అది మా జలయజ్ఞం, మా నాయకుడు, మా ప్రభుత్వం ఇస్తుందని గుర్తు పెట్టుకోవాలి డబ్బులు కేటాయింపులకు ఎంత ప్రేమ, అసలు నాకు అయితే ఆశ్చర్యం వేసింది, డబ్బులు రావని కాంట్రాక్టర్లు బాదపడుతున్నారు. కాంట్రాక్టర్లకు డబ్బులు తక్కువ వస్తున్నాయి ఏమి చేస్తున్నారు? మార్చిలో ఇస్తే ఎట్లా? జూన్‌లో ఇస్తే ఎట్లా? నవంబరులో ఇస్తే ఎట్లా? అని బాదపడుతున్నారు. అధ్యక్షా, నాకు అయితే అర్థం కావడం లేదు. బహుశ అసెంబ్లీని డబ్బు ఇచ్చే వేదికగా వాడుకుంటే సాధ్యం కాదు. ఇది పేద ప్రజల కోసం, వాళ్ల భవిష్యత్తుకోసం, వాళ్ల బాగోగుల కోసం అసెంబ్లీ కాని, మా ప్రభుత్వం, మా నాయకుడు కనిపిస్తారు తప్ప మీరు చెప్పే విధంగా మీ వెనుకాల వున్న పేపరు ఇచ్చిన ఎజండా మేరకు నడుచుకోడానికి ఇక్కడ ఎవ్వరు లేరు. కేవలం ప్రజల సంక్షేమం, వాళ్ల కోరిక మాత్రమే మా బడ్జెటు పునాదిగా వుంటుందని స్పష్టంగా చెబుతున్నాను. రైతుల గురించి మాట్లాడుతున్నారు, వ్యవసాయంగురించి మాట్లాడుతున్నారు. ఈ ప్రభుత్వం తగ్గించిందని బాధపడుతున్నారు కదా! ఈ రోజు రాష్ట్రంలో ఇన్ ఆల్ టర్మ్స్ నేను అనుకుంటాను. ఈ రోజు ఎన్ఆర్ఇజిపి క్రింద డబ్బులు పంపిస్తున్నాము. ప్రాజెక్టుల క్రింద డబ్బులు పంపిస్తున్నాము. దాదాపు 600 కోట్లరూపాయలు ఇన్సూరెన్సు క్రింద డబ్బులు పంపిస్తున్నాము. మీరు అంతా క్యూలో నిలబడి సీడ్ గురించి గొడవ చేయించారు. ఆ సీడ్ కూడా మేమే ఇచ్చాము. ఆదర్శ రైతుల గురించి మీరు మాట్లాడుతారు అంత తొందరగా మర్చి పోతే ఎట్లా? మొన్నటికి మొన్న ఎన్నికల ముందు ఇక జరగబోయే అన్ని కార్యక్రమాలో. మా పార్టీ కార్యకర్తలు నడిపిస్తారని చెప్పి పేపర్లో వేయించుకొన్న సంగతి అప్పుడే మీరు మర్చిపోతే ఎట్లా? అంత నిస్సిగ్గుగా మేము లేము.

మ.1.00

అధ్యక్షా, ఆదర్శ రైతులకు కూడా కొన్ని రూల్స్ పెట్టాం, కొన్ని అర్హతలు పెట్టాం. 10వ తరగతి చదివి వుండాలి. పట్టాదారు పాసు పుస్తకం కలిగి వుండాలి. స్థానికుడై వుండాలి. ప్రత్యేకంగా రైతు అయి వుండాలని

కొన్ని షరతులు పెట్టాం. అంతేగాని ఉరికే పప్పులు బెల్లాలలాగా వారు బియ్యం పంచారే కందికొండ నుంచి పెనుగొండకు ఒక కాలువ త్రవ్వి. పెనుగొండ నుంచి కందికుంటకు తిరిగి అదే కాలువ త్రవ్వి డబ్బులకు అమ్ముకున్నారే కర్ణాటక రాష్ట్రంలో అటువంటిది కాదు ఇది. జనాలు ఇక్కడ పని చేస్తున్నారు. పప్పులు బెల్లాలు కాదు. మా దగ్గర పని చేసే వాళ్లు. ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్ల గురించి వీరు ఎంత కన్నీరు కార్చారు? ఈ రాష్ట్రంలో ఆవుట్ సోర్సింగ్ అనే ఒక విధానానికి శ్రీకారం చుట్టిన వారు, పర్మినెంట్ ఉద్యోగం వస్తే పని చేయరని చెప్పి ఆవుట్ సోర్సింగ్‌ను పెట్టిన వారు కూడా ఆ పార్టీ వారే. బహుశా ఇంతకు ముందు మాట్లాడిన నాయకుడికి మాట్లాడడానికి ఏమి లేక తిట్టి వుండవచ్చు. ఈ ఆర్థిక మాంద్యం నేపథ్యంలో ఇంత కంటే చక్కటి భవిష్యత్తు వస్తుందని నాకు వున్న ఆలోచన మేరకు గాని, మా సహచరుల ఆలోచన మేరకు గాని, బయట వున్న నిష్ణాతులతో మాట్లాడినా ఇంతకంటే మంచి బడ్జెట్ రావడానికి సాధ్యం కాదని చెప్పిన విషయాన్ని గుర్తు చేస్తున్నాను. సంక్షేమ రంగం గురించి తగ్గింది ఒక శాతమే. లెక్కలోకి పోలేదు. పాత లెక్కలేనా, పాత లెక్కలేనా అని వాళ్ల నాయకుడిని దెయ్యంతో పోల్చుకున్నారు. మేము దెయ్యాలతో పోల్చుకోలేదు. ఆ లెక్కలు పోతే కేవలం ఒక శాతం సంక్షేమ రంగానికి బడ్జెట్‌కు తగ్గిన పరిస్థితిని సభ ముందు పెడుతున్నాను. సంక్షేమ రంగానికి మీ కాలంలో 37 శాతం నుంచి 32 శాతానికి ఎకాఎకిన తగ్గింది. ఒక హాస్టల్ బిల్డింగ్ కట్టలేదు. ఒక పైస డబ్బు పెట్టలేదు. ఎవరికి ఏమి చేయలేదు.

(అంతరాయం )

అప్పుడే మరిచిపోతే ఎట్లా? చెప్పిన మాట ప్రకారం మీరు శాచురేషన్ పాయింట్‌లో ఇవ్వలేదని మీరు మాట్లాడుతున్నారంటే శాచురేషన్ పాయింట్ అనే కాన్‌సెప్ట్ వల్ల మేము, మా నాయకుడు, మా కాంగ్రెస్ పార్టీ. స్కాలర్‌షిప్‌ల కుంభకోణం, వంద కోట్ల రూపాయల స్కాలర్‌షిప్‌లు చెక్కేసిన లేక దోచిన విషయాన్ని కూడా ఇక్కడ గుర్తు చేస్తున్నాను. ఈ ఆర్థిక మాంద్యంలో కేవలం ఒక శాతం మాత్రమే తగ్గించినా కూడా ఆరోగ్య శ్రీ కాని, ఉన్నత విద్యకు గాని నిధులు పెద్దఎత్తున పెంచిన సంగతి దాదాపు రు. 9 వందల కోట్ల పై చిలుకు ఆరోగ్య శ్రీ కి, రు. 350 కోట్లకు పైగా ఉన్నత విద్యకు కేటాయించిన విషయం గుర్తుచేస్తున్నాను. అధ్యక్షా, బడ్జెట్ అంటే వెనుక, ముందు చూసుకోవాలి. శాంతి భద్రతల గురించి, బడ్జెట్ గురించి మాట్లాడుతారు. ఏమి మాట్లాడుతారు? అంటే ఇప్పుడు తప్పు చేసిన వారందరిని వదలి పెడితే ఈ రాష్ట్రంలో శాంతి భద్రతలు బాగా వున్నట్లు. వాళ్లు చెప్పిన వారి మీద కేసులు పెడితే అంత బాగా వున్నట్లు. వాళ్లు మాట్లాడినారు. నేను ఏమి మాట్లాడలేదు.

(అంతరాయం )

ద్రవ్య వినిమయం గురించి, డబ్బులు ఎట్లా మేనేజ్ చేయాలనే విషయం గురించి మీతో క్లాస్ చెప్పించుకునేంత అధమ పరిస్థితిలో ఇక్కడ ఎవ్వరూ లేరు. ఈ రాష్ట్రాన్ని దాదాపు 128 కోట్ల రూపాయల మిగులు రెవిన్యూతో చేతులలో పెడితే, తిరిగి చేతులలో పెట్టడానికి 22 వేల కోట్ల రూపాయల లోటు కావాల్సి వచ్చింది. ఆఖరికి వీళ్లు మాట్లాడితే ఎట్లా? అప్పుల గురించి కూడా మాట్లాడుతాం ఏమి ఇబ్బంది లేదు. మీరు చేసిన అప్పులు మీ కోసం. సైకిళ్లు పంచుకోవడానికి, తినడానికి. మేము చేసిన అప్పులు కాపాడుకోవడానికి, కట్టుకోవడానికి. ఇబ్బంది ఏమి లేదు. ఈ ద్రవ్యలోటు మీరు అధికారం కోల్పోయిన నాటికి, ప్రజలు మిమ్మల్ని నెట్టివేసిన నాటికి ఈ రాష్ట్రానికి మీరు ఇచ్చిన రెవిన్యూ లోటు దాదాపు 22 వేల కోట్ల రూపాయలు. పాపం పెద్దాయన గురించి మీరు చెప్పారే చాలా చాలా కళంకమైన మాటలు మాట్లాడినారే, ఆ పెద్దాయన

దయదాక్షిణ్యాల వల్ల, మా నాయకుడి సూచనల మేరకు ఈ రోజున అదే రెవిన్యూ లోటు లేకుండాపోయింది. పోయిన సంవత్సరం 2,066 వేల కోట్లు మనం రెవిన్యూ మిగులులో వున్నాం.

(తెలుగు దేశం పార్టీ సభ్యుల నుండి అప్పుల గురించి మాట్లాడండి అంటూ కామెంట్స్)

అప్పులతో పాటు ఆస్తుల గురించి కూడా మాట్లాడుకోవాలి. మీరు ఎంత అప్పు తెచ్చారు? ఎంత ఆస్తులు పెట్టారు? మేము ఎంత అప్పు తెచ్చాం? ఎంత ఆస్తులు పెట్టాం? మీ దగ్గర 50 రూపాయలు వుంటే 100 రూపాయలు అప్పులు చేసిన వారే మీరు. మీ అప్పులు అన్ని మేము కట్టేశాము. మీ అప్పులు, ఆస్తుల గురించి చెబితే మీరు మా దగ్గరికి కూడా రారని స్పష్టంగా చెబుతున్నాను.

(తెలుగు దేశం పార్టీ సభ్యుల నుండి అప్పుల గురించి మాట్లాడండి అంటూ కామెంట్స్)

అందరూ అడుగుతున్నారు కాబట్టి చెబుతున్నాను. చంద్రబాబు నాయుడి గారి ప్రభుత్వం హయాంలో 34,865 కోట్ల రూపాయలు అప్పులు తెచ్చారు. వాళ్లు సంపాదించిన ఆస్తులు 15,853. ఇది ఎవరి డబ్బు అధ్యక్షా? అదే హెరిటేజ్ సంస్థకు అప్పు తేస్తే ఆ విధంగానే చేస్తారా? 100 కోట్ల రూపాయలు హెరిటేజ్‌కు అప్పు తెచ్చుకుంటే 50 కోట్ల రూపాయలు బయట ఖర్చు పెట్టేసి ఈ 50 కోట్ల రూపాయలు మాత్రమే ఆ వ్యాపారంలో పెడుతారా? ప్రజల డబ్బు అయితే ఒకటి, స్వంత డబ్బు అయితే ఇంకొకటా? మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 2004వ సంవత్సరంలో 33, 713 కోట్లు అప్పు తెచ్చాం. పెట్టిన ఆస్తులు 49,451 కోట్లు. తెచ్చిన అప్పుల కంటే ఆస్తులు ఎక్కువ పెట్టామని ఇక్కడ గుర్తు పెట్టుకోవాలి. మీరు ఇప్పుడు చెప్పారు. మీరు 16 వేల కోట్ల పైన అప్పులు తేబోతున్నారు. ఏమి చేస్తారు? ఎట్లా చేస్తారని దాని ప్రక్కనే వున్న అంకె కూడా చూస్తే బాగుంటుంది. దాదాపు 18 వేల కోట్ల రూపాయలతో ఆస్తులకు ప్లాన్ చేశాం. అందుకే ఆలోచన లేని ప్రభుత్వాలు మీవి అని ముందే చెప్పాను. అధికారం వచ్చింది కాబట్టి అనుభవించారు. ప్రజలు కూడా మీకు ఏమి చేయాలో ఆ పని చేశారని నేను స్పష్టంగా చెబుతున్నాను. ఇంకా ఏ రంగం గురించి మాట్లాడుదాం, విద్యుత్తు రంగంలో దేని గురించి మాట్లాడుదాం మీరు ప్రైవేట్‌గా ఇచ్చిన ప్రాజెక్టు గురించి మాట్లాడుదాం. ఒక యూనిట్ కూడా ఇవ్వకుండా కోట్లాది రూపాయలు చెల్లించాల్సిన ఆ దుస్థితి గురించి, మీ స్వార్థం గురించి మాట్లాడుదాం. ఏది మాట్లాడుదాం? ఏదైనా మాట్లాడుదాం. ఇబ్బంది ఏమి లేదు.
మ.1.10

మేము దూరదృష్టి ఉన్నవారం కాబట్టే ఈ రోజున మరొక పదివేల యూనిట్ల విద్యుచ్ఛక్తి ఉత్పత్తికి ప్లాన్ చేసుకుంటున్నాం. ప్రతిపక్ష సభ్యులలో ఒకరు బడ్జెట్ ఎక్కడ కేటాయించారని ప్రశ్నించారు. వారికి ఆ మాత్రం తెలియదా? జెన్‌కో అనే ఒక సంస్థ ఉంది. ఆ సంస్థ పెట్టుబడులు పెడుతూ, వ్యాపారం చేస్తూ ఉంటుంది. ప్రభుత్వం సర్వే చేస్తూ ఉంటుంది. జెన్‌కోకు పెట్టుబడులు ఎలా వస్తాయో కూడా వారిని తెలుసుకోమని కోరుతున్నాను. విద్యుత్ రంగ సంస్కరణలకు వారే మూలం, వారు వేసిన స్విచ్ ఈ రోజున వెలుగుతోందని గట్టిగా చెప్పుకుంటున్నారు. వారు ఈ రాష్ట్రాన్ని చీకట్లో పెట్టినటువంటి వారు. అది వారు గుర్తు పెట్టుకుంటే బాగుంటుంది.

(అంతరాయం)

అంతే, పక్కన తబలా కొడుతుంటే ముచ్చటగానే ఉంటుంది. అటువంటి వారు ఆరోగ్యశ్రీ గురించి మాట్లాడటమా? వారికి దమ్మ్ముంటే, ధైర్యంగా ఆరోగ్యశ్రీ అవసరం లేదని, 108 సర్వీసులు అవసరం లేదని, 104

సర్వీసులు అవసరం లేదని చెప్పమనండి. ప్రచారం చేయడానికి ఇద్దరు వ్యక్తులు సిద్ధంగా ఉన్నారు. ఇబ్బంది ఏమీ లేదు. మరి సన్నాయి నొక్కులు ఎందుకు? అంటే వారి ఉద్దేశ్యం ప్రకారం ఇది రివొల్యూషనరీ అంశం. ఇది ఒక విప్లవం. సామాన్య మానవుడికి ఆరోగ్య సర్వీసులను, వైద్యాన్ని అందించడంలో ఇది ఒక విప్లవం. నిజంగా ఒక యాక్సిడెంట్ అయినవాడో, ఒక పచ్చి బాలింతరాలో, లేక ఒక గర్భవతో, లేక చావుబతుకులలో ఉన్నవాడో ఈ రోజున తండ్రి గురించో లేక కొడుకు కోసమో ఎదురు చూడటం లేదు. 108 నెంబరు కోసం, రాజశేఖర రెడ్డిగారి బొమ్మ కోసం ఎదురు చూస్తున్నారని నేను ఖచ్చితంగా తెలియచేస్తున్నాను. వారు ఉచితానుచితాలు తెలిసి మాట్లాడాలి. అనుచితంగా మాట్లాడడం గొప్ప అనిపించుకోదు.

సాంఘిక సంక్షేమం గురించి వారు ఎంత మొసలి కన్నీరు కారుస్తున్నారు? ఇప్పుడు ఉన్న సోషల్ సిస్టమ్‌లో తల్లి, తండ్రులను చంపడం కూడా చూస్తున్నాం. అటువంటి పరిస్థితులలో రు.200 ఒకటవ తారీఖు కల్లా వారి చేతుల్లోకి పంపిస్తున్నాం. ఇది సంక్షేమం కాదా? బహుశా, వారు క్షామం, క్షామం అనే మాట వినీ, వినీ సంక్షేమం కూడా వారికి క్షామంగానే వినిపిస్తోంది. 25పై. వడ్డీ చొప్పున వేలాది కోట్ల రూపాయలు అప్పులు ఇవ్వడం అనేది వూహించడానికైనా సాధ్యం అవుతుందా? వారికి ఇది సాధ్యం కాదు. ఏవైతే ఆచరణ సాధ్యం కాని పథకం తెస్తామని చెప్పారో,దాన్ని ప్రజలు నమ్మలేదు. నగదు బదిలీ పథకం క్రింద రెండు వేలు ఇస్తాం, మూడు వేలు ఇస్తాం, అక్కడ బ్యాంకులో ఉంది తెచ్చుకోమని చెప్పి కార్డులు ప్రింట్ చేసిన వారికి సంక్షేమం గురించి అర్థం కాదు.

అధ్యక్షా, ఈ మధ్య ఒక ట్రెండ్ వచ్చింది. రాత్రికి రాత్రే చెమట చిందించకుండా కోటీశ్వరులు కావాలని. రాత్రికి రాత్రే ఒక పెద్ద బంగ్లా, ఒక పెద్ద కారు కావాలని. వారు అటువంటి ఆలోచనలతో ఉన్నారు కాబట్టే, వారు గతంలో ఆ విధంగానే కోట్లాది రూపాయలు సంపాదించి వెనకేసుకున్నారు కాబట్టే ఒక్కొక్కరికి రెండు వేలు, మూడు వేలు ఇచ్చేయచ్చు కదా అనుకున్న వారి ఆలోచనే దౌర్భాగ్యం. వారి హయాంలో వారి నియోజకవర్గంలో ఎంతమంది గుండె ఆపరేషన్లు చేయించుకున్నారో వారిని లెక్క చెప్పమనండి. ముఖ్యమంత్రి సహాయనిధి నుండి సహాయం పొందినటువంటి డబ్బులు వారి హయాంలో ఎప్పుడైనా పొందారా? మేము చేస్తున్నది సంక్షేమం కాదా? రైతాంగానికి 90 శాతం సబ్సిడీ ఇస్తే, రైతాంగానికి అన్ని సౌకర్యాలు కలుగచేసి, రైతాంగానికి 20,000 కోట్ల రూపాయలు అప్పులు ఇచ్చి 90శాతం అఛీవ్‌మెంట్ మేము సాధించాం. ఇది సంక్షేమం కాదా? వారిని చెప్పమనండి. ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్‌ను చట్టబద్దం చేశాం. ఆ సబ్ ప్లాన్ క్రింద అడుగు ముందుకు వేసిన వాళ్లం. మేము కాంగ్రెస్ పార్టీ తరపున, రాజశేఖర రెడ్డి గారి నాయకత్వంలో ఆ సబ్ ప్లాన్ క్రింద నడుస్తున్న వాళ్లం. అదే చంద్రబాబునాయుడి గారి పరిపాలనలో రు.5,000 కోట్లను ఎస్సీ సబ్ ప్లాన్ నుంచి దారి మళ్లించిన సంగతి ప్రతి రోజూ పేపర్లు తిరగేసి, రాత్రింబగళ్లు శోధించే మహానాయకులకు తెలియదా? వారెవరో జనానికి తెలుసు. మాకు ఎస్సీ, ఎస్టీలు ఓట్లు వేశారని శ్రీ ముద్దుక్రిష్ణమ నాయుడు కూడా చెప్పారు. అది నిజమే. ఈ రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీలు కాంగ్రెస్ పార్టీకే ఓట్లు వేశారు. రాజశేఖరరెడ్డి గారి నాయకత్వాన్ని బలపరిచారు. ఈ రాష్ట్రంలో ఉన్న పేద ప్రజలు హరిజన, గిరిజన, బడుగు, బలహీన వర్గాలు, మహిళలు, వికలాంగులు ఎవరైనా సరే మా వైపే ఉన్నారు. మేము కూడా 63 శాతం గురించే మాట్లాడుతున్నాం. తప్పించుకుని పోవడం, మొహం చాటు వేయడం మా నాయకుడు మాకు నేర్పలేదు. మాకు మా నాయకుడు, ఎదుర్కోవడం, నిజం చెప్పడం నేర్పించారు. పార్లమెంటరీ ప్రజాస్వామ్యం పద్దతుల గురించి వారిని చదువుకోమని చెపుతున్నాను. పార్లమెంటరీ ప్రజాస్వామ్య పద్దతిని నేర్చుకుంటే ఈ రోజున రాజశేఖరరెడ్డి గారి యొక్క గొప్పతనం వారి బుర్రలకు ఎక్కుతుంది. వారి కండ్లకు అడ్డంగా ఉన్న పొర

తొలగిపోతుంది. మాకు, వాళ్లకు (తెలుగుదేశం పార్టీ ) ముఖాముఖీ పోటీ జరిగిన పక్షంలో వారికి డిపాజిట్ కూడా రాదు. వారు మాట్లాడేవన్నీ చేతకాని మాటలు.

( తెలుగుదేశం పార్టీకి చెందిన గౌ.సభ్యుల నుండి అంతరాయం)

మిస్టర్ స్పీకర్: ఇప్పుడు మీ ఇద్దరికోసం మనం రాజ్యాంగాలు మార్చలేము. కూర్చోండి. మనం పార్లమెంటరీ ఆఫ్ డెమోక్రసీ ని మార్చలేము.

(అంతరాయం)

డా. వై.యస్. రాజశేఖర రెడ్డి : అధ్యక్షా, మా శైలజానాథ్ ఏమన్నాడంటే, చంద్రబాబు నాయుడు గారికి, నాకు రాష్ట్రంలో నేరుగా పోటీ పెడితే, మేము ఇద్దరమే అభ్యర్థులమయితే ఆయనకు డిపాజిట్ కూడా రాదన్నాడు.

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి తీవ్ర అంతరాయం)

శ్రీ జి.ముద్దు క్రిష్ణమ నాయుడు: ముఖ్యమంత్రి గారూ, శైలజానాథ్ రాష్ట్రమంతా ముఖాముఖీ పెట్టమన్నారు. అయితే మీరు దాన్ని మారుస్తున్నారు. అయితే మీరు చెప్పినట్లుగా, మీరు ముఖ్యమంత్రిగా ఉండండి. ఎలక్షన్స్ పెట్టండి. మేము వద్దనలేదు. మీరు స్టేట్ వైడ్‌గా 294 నియోజకవర్గాల్లో ముఖాముఖీ పోటీ పెట్టండి. We are ready.

మ. 1.20

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి : ఓకె. ఓకె. మీ నాయకుడు పక్కనే వున్నాడు. ఆయనను ఒప్పుకోమనండి. చంద్రబాబు నాయుడు గారి విశ్వసనీయతపైన, రాజశేఖర రెడ్డి గారి విశ్వసనీయత పైన రాష్ట్రంలో రిఫరెండం పెట్టడానికి నేను సిద్ధంగా వున్నాను. మీ నాయకుడిని సిద్ధంగా వుంటే ఒప్పుకోమని చెప్పండి. సరే. ఎవరైతే దీనిలో ఓడిపోతారో వారు రాజకీయాలకు శాశ్వతంగా దూరం కావాలి. దానికి సిద్ధం అయితే రమ్మనండి ఇప్పుడే. వెంటనే పెట్టిద్దాం . కమాన్.

మిస్టర్ స్పీకర్ : Please. I think, మనం డీవియేట్ అవుతున్నాం .

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు : అధ్యక్షా, విశ్వసనీయత అన్నపుడు ఈ రాష్ట్రంలో అవినీతి మీద ముఖ్యమంత్రి రాజశేఖర రెడ్డి ఎంత చేశాడో ...

( ట్రెజరీ బెంచీల నుంచి అభ్యంతరాలు)

వినండి సార్, వినండి. ఆయన ఛాలెంజ్ చేసినపుడు నేను కూడా సమాధానం చెప్పాలి. ఒకటి, అధ్యక్షా, వారి విశ్వసనీయత పైన, నా విశ్వసనీయత పైన; వారి పరిపాలన పైన, నేను చేసిన పరిపాలన పైన; వారి అవినీతి పైన, నా మీద ఉన్న అవినీతి పైన; వారి హత్యా రాజకీయాల పైన, నేనున్నపుడు జరిగిన వాటి పైన నేను రిఫరెండంకు సిద్ధంగా వున్నాను. ధైర్యం వుంటే, ముఖ్యమంత్రికి మళ్లీ, మళ్లీ చెబుతున్నాను. ధైర్యం వుంటే, ప్రజాస్వామ్యం మీద నమ్మకం వుంటే మీరేంటో, నేనేంటో రిఫరెండంకు సిద్ధంగా వున్నాను. అది కూడా ఎలక్షన్ కమిషన్ పెట్టాలి. ఒకవేళ దీనికి సమయం పడుతుందని అంటే – రేపు హైదరాబాదు ఎలక్షన్సు ఉన్నాయి.

ప్రతిపక్ష నేతగా తెలుగుదేశం అధ్యక్షుడిగా నేనున్నాను. ముఖ్యమంత్రిగా మీరున్నారు. రేగ్రేటర్ హైదరాబాదులో 55 లక్షల_ఓటర్లున్నారు. నేరుగా ప్రత్యక్ష ఎన్నికలు పెట్టండి. మీ కథేంటో, నా కథేంటో తెలుస్తుంది. It is a challenge. మళ్లీ చెబుతున్నాను ఛాలెంజ్.

మిస్టర్ స్పీకర్ : డీవియేట్ అవుతున్నాము

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి : స్పీకర్ గారూ, నాకు అర్థమైనంత మేరకు, subject to clarification, నాకు అర్ధమైనంత మేరకు, చంద్రబాబు నాయుడు గారు నాకు రెస్పాండ్ అవుతూ ఏమడిగాడంటే రాజశేఖర రెడ్డి, చంద్రబాబు నాయుడుల విశ్వసనీయత ఒకటి; పరిపాలనను గురించి ఒకటి...

( తెలుగుదేశం పక్షం నుంచి అంతరాయం )

అవునయ్యా, మీరు సరిగ్గా వినకపోతే ఎలా, నేను బాగానే విన్నట్టు నాకు గుర్తు. మూడవది – ఆయనకు సంబంధించిన, నాకు సంబంధించిన అవినీతిపైన; నాల్గవది – సరిగ్గా వినపడలేదు నాకు.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు : హత్యా రాజకీయాలపైన. ఎవరు ఏ హత్యా రాజకీయాలు చేశారో వాటిపైన.

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి: ఓకె. హత్యా రాజకీయాల పైన. ఈ నాలుగు అంశాల పైన....

( 'వెన్నుపోటు పైన' అంటూ ట్రెజరీ బెంచీల నుంచి కొందరు సభ్యులు గట్టిగా అన్నారు. )

వెన్నుపోటు సంగతి వద్దులే పాపం. వద్దు వద్దు. వెన్నుపోటు సంగతి వద్దయ్యా. ఈ నాలుగు అంశాల పైన మటుకే రాష్ట్రంలో రెఫరెండం కండక్టు చేయించడానికి నేను సిద్ధమే. చేపిస్తాను. నువ్వు రెడీనా? ఇందులో ఓడిపోతే నువ్వో నేనో రాజకీయాల నుంచి బయటకు పోవడానికి సిద్ధమా? నేను డేట్లు యిస్తాను. రా.

MR. SPEAKER : Please, please . You are deviating the subject , please.

డా.ఎన్. జయ ప్రకాశ్ నారాయణ్ : అధ్యక్షా, ముఖ్యమంత్రి గారు, ప్రతిపక్ష నాయకులు రాజ్యాంగంలో ఏ ప్రకరణం ప్రకారం రెఫరెండం గురించి మాట్లాడుతున్నారు? అంటే ఈ సభకు రాజ్యాంగాన్ని ఉల్లంఘించే హక్కు వున్నదా? రెండవది, ఏ రెఫరెండం పెట్టినప్పటికీ యిది రాజశేఖర రెడ్డి గారు, చంద్రబాబు నాయుడి గారి స్వంత వ్యవహారమా? ఈ రాష్ట్రం అంతా వారి స్వంత జాగీరా? మూడవది, గ్రేటర్ హైదరాబాదు కావచ్చు. మరో ఎన్నిక కావచ్చు. ఇది రెండు పార్టీల గుత్తాధిపత్యం కాదు. రాజ్యాంగం ప్రకారం పార్టీలున్నాయి. ఏ పార్టీకైనా పోటీ చేసే హక్కు వుంది కాబట్టి, ఆ రాజ్యాంగం పరిధి లోపలే ప్రస్తావించి చర్చను హుందాగా చేసినట్లైతే ఈ రాష్ట్ర ప్రజలకూ మనకూ గౌరవంగా వుంటుంది.

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి : అధ్యక్షా, గ్రేటర్ హైదరాబాదు పరిధి ఒకటే అనలేదు. గ్రేటర్ హైదరాబాదుకు మొన్న జరిగిన ఎన్నికలలో I think మేము ఏ తొమ్మిదో పదో సీట్లు గెలిచినట్టున్నాము. మజ్లిస్ 7 సీట్లు గెలిచింది. వాళ్లు ఒక సీటు గెలిచినట్టున్నారు. కాబట్టి ఒట్టి గ్రేటర్ హైదరాబాదు పరిధిలో ఎలక్షన్ పెట్టి

వారిని ఇబ్బంది పెట్టదలచుకోలేదు. రాష్ట్రం మొత్తం మీద పెడదాం. నాకేమీ అభ్యంతరం లేదు. రాష్ట్రం మొత్తం రెఫరెండం పెడదాం. నేనైతే సిద్ధమే.

శ్రీ జి. కిషన్ రెడ్డి : అధ్యక్షా, గత 5 సంవత్సరాలుగా కూడా సభలో యిదే జరుగుతోంది అధ్యక్షా. ప్రజా సమస్యలను కాకుండా ముఖ్యమంత్రి గారు, ప్రతిపక్ష నాయకులు పరస్పరం వ్యక్తిగత ఆరోపణలకు, పట్టింపులకు, ఛాలెంజ్‌లకు ఈ సభను, ఆంధ్ర ప్రదేశ్ ప్రజలను బలి చేయకూడదు. ప్రజా సమస్యలకే ప్రాధాన్యత యివ్వాలని కోరుతున్నాను.

శ్రీ కె. చిరంజీవి (తిరుపతి): అధ్యక్షా, నాకిప్పుడు అర్థం అవుతోంది. ఇన్ని సంవత్సరాలు, ఇన్ని తరాలూ ప్రజా సమస్యలు ఎందుకు పరిష్కారం కావడంలేదో యిప్పుడు నాకు సుస్పష్టంగా అర్థం అవుతోంది. నేను అనుకునేవాణ్ణి, రాజకీయ నాయకులు వాళ్ల ప్రయత్నాలు వాళ్లు బాగానే చేస్తున్నారు, ఏదో లోటు ఎక్కడో వుందనుకునేవాణ్ణి. ఇది ఎక్కడో లేదు. మనలోనే వుంది. మన ఆలోచనలలోనే వుంది. మన ఛాలెంజ్‌లలోనే వుంది. ఇది మనకోసం కాదు. అధ్యక్షా, ఏదైనా సరే, ప్రజాసమస్యలు ఏవైతే వున్నాయో వాటిని ఛాలెంజ్‌గా తీసుకుందాము. వాటికోసం యిదే స్పోర్టివ్‌నెస్, స్పిరిట్ కావాలని కోరుకుంటున్నాను తప్ప, వ్యక్తిగతంగా వెళ్లవద్దని, ప్రజలకు లోకువ అవుతామని నేను అందరినీ సభాపూర్వకంగా కోరుకుంటున్నాను. ఈ ఛాలెంజ్‌లు మన మధ్య వద్దు. సమస్యల మీద మనం ఛాలెంజ్‌లు తీసుకుందాము. వాటి పరిష్కారం కోసం యిదే స్ఫూర్తితో మనం అందరం వుండగలిగితే, ప్రజా సమస్యలనేవి వుండవని కోరుకుంటున్నాను. దయచేసి విలువైన సభాసమయాన్ని వృధా చేయవద్దు. ప్రజలు యిచ్చిన తీర్పును మన అవసరాలకో, మన పౌరుషాలకో వాడుకోవద్దని, దయచేసి దానిని గౌరవిద్దాము. ఈ సభను గౌరవిద్దాము. సమస్యల పట్ల దృష్టిని సారించాలని కోరుతూ, ఒక మధ్యవర్తిగా మీ ఇద్దరి ఛాలెంజీలను క్యాన్సిల్ చేస్తున్నాను.

శ్రీ టి. హరీష్‌రావు : అధ్యక్షా, రాజ్యాంగంలో అవకాశం లేని విషయాలలో వ్యక్తిగతంగా ఒకరి మీద ఒకరు ఆరోపణలు చేసుకుంటూ ఇటు సభా నాయకుడు, అటు ప్రతిపక్ష నాయకుడూ ఇద్దరూ కూడా రిఫరెండం గురించి ఈ రోజు మాట్లాడుతున్నారు. నేను ఇద్దరితో కూడా మనవి చేస్తున్నాను. ఈ రెఫరెండం ఏదో తెలంగాణా మీద పెట్టండి. తెలంగాణా ప్రజలు తేల్చేస్తారు. మా తెలంగాణా ప్రజలు 50 సంవత్సరాల నుంచీ తెలంగాణా కావాలని కోరుతున్నారు. ఈ రాజకీయాల మధ్య మా తెలంగాణా ప్రజలు నలిగిపోతున్నారు. నిజంగా తెలంగాణా కావాలా వద్దా అని అడిగితే యావత్తు తెలంగాణా ప్రజలూ తీర్పు యిస్తారు. మా తెలంగాణా సమస్యకు విముక్తి కలుగుతుంది. దయచేసి ముఖ్యమంత్రి గారు, ప్రతిపక్ష నాయకులూ ముందుకు వచ్చి తెలంగాణా మీద రెఫరెండం పెట్టండి. ఈ ప్రజల మనోభావాలను గౌరవించండని మీ ఇద్దరికీ విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ జి. మల్లేష్ (బెల్లంపల్లి): అధ్యక్షా, మన శాసన సభలో బడ్జెట్ పైన మొదటి రోజు సమావేశం జరుపుతున్నాము. వాస్తవానికి బడ్జెట్ మీద మంచి డిస్కషను రావలసిన అవసరం వుంది. ఎలాంటి గందరగోళం జరుగుతున్నదో గమనించాలి.

మ.1.30

ఈ సందర్భంగా నేను చెప్పదలచుకొన్నదేమంటే, భావోద్రేకాలకు లోనై, కక్షలకులోనై జబ్బు ఒకటైతే మందొకటిలాగా ప్రవర్తించి, ఈ శాసనసభ తమ సొంతమనుకొనే పద్ధతిలో మాట్లాడుకోవడం వాంఛనీయం కాదు. ఈ సభలో పేద ప్రజల, సామాజిక వర్గాల, కష్ట జీవుల సమస్యలు, వర్గ సమస్యలు పరిష్కరించుకోవాల్సిన సమయంలో, ఇటువంటివి రావడం దురదృష్టకరం. ఇటువంటి రెఫరెండానికి ఇది సమయం కాదు. ఎలక్షన్ అనేది పరిష్కారం కాదని నేను చెపుతున్నాను.

శ్రీ జె. రంగారెడ్డి : అధ్యక్షా, తమరు శాసనసభ సమయాన్ని వృధా చేసుకోరాదని మొన్న జరిగిన బి.ఏ.సి. సమావేశంలో కూడా స్పష్టంగా చెప్పారు. సమయాన్ని వృధా చేసుకొనే పరిస్థితుల్లో మనం లేము. రాష్ట్ర ప్రజలు నేడు సంతృప్తి కరంగా లేరు. కరువు కాటకాలతో తల్లడిల్లుతున్నారు. నేడున్న పరిస్థితుల్లో ఇటువంటి చర్చలు కాకుండా, సమయం వృధా కాకుండా, సమస్యలపై చర్చించాల్సిన అవసరం ఉంది. ప్రభుత్వం నుండి ప్రతిపక్షాల నుండి .....

(అంతరాయం)

MR. SPEAKER : That is enough. Now the House is adjourned to meet again at 08.30 AM tomorrow ie., on Tuesday, the 28th July, 2009.

(The House then adjourned at 01.32 PM to meet again at 08.30 AM on Tuesday, the 28th July, 2009)